సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం, 28 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 149
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM




## ఘనంగా పద్మ పురస్కారాలు

అవార్డులు అందుకున్న శోభన, మందకృష్ణ
దిల్లీలో పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం

న్యూఢిల్లీ,మే27(సాక్ష్యం): దిల్లీలో పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పలు రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రదానం చేశారు.

మిగతా 2 లో..



## జూన్ 2న కవిత కొత్త పార్టీ

షర్మిల లాగే పాదయాత్రకు సన్నాహాలు
కేసీఆర్ డైరెక్షన్‌లోనే కవిత కొత్త పార్టీ
ఎంపి రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు

మెదక్,మే27(సాక్ష్యం): తెలంగాణలో ఎమ్మెల్సీ కవిత పాదయాత్ర చేస్తారని, అలాగే జూన్ 2న కొత్త పార్టీ ప్రకటన చేస్తారని మెదక్ ఎంపి రఘునందన్ రావు తెలిపారు. జూన్ 2న కవిత కొత్త పార్టీ

మిగతా 2 లో..



# భూ భారతి రైతు చుట్టం

ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి

- జూన్ 3నుంచి మూడోదశ రెవెన్యూ సదస్సులు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ధాన్యం కొనుగోళ్లలో దుష్ప్రచారాలను ఎండగట్టాలి
- మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్

హైదరాబాద్,మే27(సాక్ష్యం): భూభారతి పేద రైతులకు చుట్టమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో సిఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు హాజరయ్యారు.

మిగతా 2 లో..

## భట్టితో త్రిమెన్ కమిటీ భేటీ

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు
29వ తేదీన సబ్ కమిటీ సమావేశం

హైదరాబాద్,మే27(సాక్ష్యం): తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముగ్గురు సీనియర్ ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది.) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో త్రిమెన్ కమిటీ- అధికారులు మంగళవారం సమావేశం అయ్యారు.

మిగతా 2 లో..

## ఉభయ తెలుగు రాష్ట్రాలకు కొత్త జడ్జిలు

- తెలంగాణ హైకోర్టు జడ్జీగా అన్నీరెడ్డి అభిషేక్ రెడ్డి
- పాట్నా హైకోర్టు నుంచి తెలంగాణ హైకోర్టుకు బదిలీ
- జస్టిస్ సుమలత, జస్టిస్ లలిత కన్నెగంటిలు కూడా
- కోల్‌కతా హైకోర్టుకు జస్టిస్ సుజల్ పాల్ బదిలీ
- 21 మంది హైకోర్టు న్యాయమూర్తులకు స్థానచలనం
- ప్రతిపాదించిన సుప్రీంకోర్టు కొలీజియం



న్యూఢిల్లీ,మే27(సాక్ష్యం): దేశంలో 11 హైకోర్టులకు చెందిన 21 మంది న్యాయమూర్తుల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం ప్రతిపాదించింది. సోమవారం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్. గవాయ్ అధ్యక్షత జరిగిన సుప్రీంకోర్టు కొలీజియం సమావేశంలో ఈ ప్రతిపాదనలు చేశారు. కొలీజియం ఈ ప్రతిపాదలను కేంద్రానికి పంపింది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత ఈ బదిలీలు అమల్లోకి వస్తాయి. కొలీజియం చేసిన ప్రతిపాదనల్లో ఏపీ, తెలంగాణకు చెందిన న్యాయమూర్తులు కూడా ఉన్నారు. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్‌ను మరోసారి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ చేయాలని కేంద్రానికి ప్రతిపాదన చేసింది. కర్ణాటక హైకోర్టు నుంచి ఇద్దరు, పట్నా హైకోర్టు నుంచి ఒకరిని తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమలత, జస్టిస్ లలితను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రతిపాదించింది. పట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిషేక్ రెడ్డిని కూడా

మిగతా 3 లో..

## కాళేశ్వరం కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరు?

- ఫామ్ హౌస్‌లో కెసిఆర్ చాలాసార్లు చర్చ!
- పార్టీతో పాటు న్యాయ నిపుణులతో చర్చలు
- హాజరు కాకపోవడంతో వ్యతిరేకత వస్తుందనే భావన

కాళేశ్వరం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జూన్ 5వ తేదీన పీసీ ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరు కావాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. గులాబీ బాస్ కి కాళేశ్వరం మిషన్ నోటీసులు ఇచ్చినప్పటికీ నుంచి పార్టీలో కమిషన్ ముందు హాజరు కావాలా లేదా అని అంశంపై తర్జనభర్జన జరిగింది.. కానీ, చివరకు వచ్చే నెల 5న విచారణకు వెళ్లడానికి నిర్ణయం తీసుకున్నారు కేసీఆర్. మరోవైపు, జూన్ 6న ఈ-టె-ల రాజేందర్, చివరగా జూన్ 9వ తేదీన హరీష్ రావు హాజరవ్వాలని నోటీసుల్లో పీసీ ఘోష్ కమిషన్ పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ ఆ ప్రాజెక్టుపై విచారణకు కమిషన్ వేసింది తెలంగాణ ప్రభుత్వం. జస్టిస్ %ూజ% ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా పూర్తయ్యే దశకు చేరుకుంది. ఈ చివరి దశలో అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులు జారీ చేసింది.



హైదరాబాద్,మే27(సాక్ష్యం): జూన్ 5న కేసీఆర్, జూన్ 6న ఈటెల రాజేందర్, చివరగా జూన్ 9న హరీష్ రావు హాజరవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. నోటీసు అందుకున్న అప్పటి నుంచి పార్టీలో కాళేశ్వరం కమిషన్ ముందుకు హాజరు కావాలా లేదా అని అంశంపై తర్జనభర్జన జరిగింది. ఇప్పటికీ కెసిఆర్ ఫామ్ హౌస్ లో చాలాసార్లు దీనిపై చర్చించారు. పార్టీతో పాటు న్యాయ నిపుణులతో చర్చలు జరిపి సలహాలు తీసుకున్నారు. గతంలో విద్యుత్ కొనుగోళ్లపై వేసిన కమిషన్ పై నోటీసు అందుకున్న కేసీఆర్ చాలా తీవ్రంగా ప్రతిస్పందించారు. కమిషన్‌కు లేఖ రాస్తూ కమిషన్ ఏర్పాటు, కమిషన్ గా ఉన్న జస్టిస్ నరసింహారెడ్డి అక్కడ కొనసాగడం తప్పంటూ తీవ్రంగా విమర్శించారు. ఇప్పుడు మాత్రం ఆ పంథాలో వెళ్లకూడదని భావిస్తున్నట్లు తెలిసింది. అయితే నిజానికి పోయిన ఏడాది అసెంబ్లీలో కాళేశ్వరంపై కావాలంటే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించుకోండి అంటూ సవాల్ విసిరిందే బీఆర్ఎస్. తీరా ప్రభుత్వం విచారణకు ఆదేశించిన తర్వాత హాజరు కాకపోతే ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని, కమిషన్‌ను గౌరవించకపోతే అది బీఆర్ఎస్ పై దెబ్బ పడుతుందని భావిస్తున్నారు. హాజరైతే ప్రజల్లో సింపతీ పెరుగుతుందని, ప్రభుత్వం కావాలనే కక్ష గట్టి విచారణలకు తిప్పుతుందని సంకేతాలు వెళ్తాయని భావిస్తున్నారు. మొత్తానికి మొదటిసారిగా ఓ విచారణకు గులాబీ దళపతి హాజరవుతారని తెలుస్తోంది. మరోవైపు పార్టీలో గంభీర వాతావరణం కనిపిస్తుంది. జూన్ 5 బిగ్ డే అంటూ చర్చిస్తున్నారు కార్యకర్తలు.ఇక కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ ఇప్పటికే 400 పేజీల నివేదికను సిద్ధం చేసింది. గత ప్రభుత్వ హయాంలో కీలక పోస్టులను డీల్ చేసిన అధికారులు సోమేష్‌కుమార్, స్మిత సబర్వాల్, రజత్‌కుమార్ వంటి వారిని బహిరంగ విచారణకు

మిగతా 2 లో..

## వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కన్నుమూత

ఖమ్మం,మే27(సాక్ష్యం): వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ గుండెపోటుతో మంగళవారం ఉదయం కన్నుమూశారు. నాలుగు రోజుల క్రితం అస్వస్థతకు గురైన ఆయన.. హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గతవారం ఖమ్మంలోని ఆయన నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మెరుగైన వైద్యం కోసం ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మదన్ లాల్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మదన్ లాల్ మరణంతో వైరా నియోజకవర్గంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలువురు నేతలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నుంచి వైసీపీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ-చేసి పరాజయం పొందారు. ప్రస్తుతం ఆయన బీఆర్ఎస్ వైరా నియోజకవర్గం ఇంచార్జిగా ఉన్నారు.





## జూన్ 2నుంచి రాజీవ్ యువ వికాసం మంజూరు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్,మే27(సాక్ష్యం): రాజీవ్ యువవికాసంపై తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క సమావేశం నిర్వహించారు. జూన్ 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు- భట్టి విక్రమార్క వెల్లడించారు. జూన్ 15 తర్వాత రాజీవ్ యువ వికాసం యూనిట్ల గ్రౌండింగ్ ఉంటుందని, అక్టోబర్ 2 నాటికి 5లక్షల మందికి దశలవారీగా లబ్ధి చేకూరేలా ప్రణాళిక వేసినట్లు- తెలిపారు. తొలి విడతలో రూ.లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించినట్లు- మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా

మిగతా 3 లో..

## తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతి

నైరుతికి తోడు బంగాళాఖాతంలో ఆవర్తనం
పలు జిల్లాల్లో జోరు వానలు
వేములవాడ జలమయం, హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన



హైదరాబాద్,మే27(సాక్ష్యం): నైరుతి రుతుపవనాలు దక్షిణ తెలంగాణలోకి విస్తరించాయి. ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈ కారణంగా రేపు, ఎల్లుండి తెలంగాణలో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం తెలంగాణలోని 4 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో

మిగతా 3 లో..

## ఉగ్రవాద ముల్లును ఏరిపడేస్తాం

దేశాన్ని ముక్కలు చేసిన దగ్గరనుంచి పాక్‌ది ఉగ్రబాటే



- పివోకే స్వాధీనంలో పటేల్ మాటలను లెక్కచేయని పాలకులు
- అదే ఇప్పటికీ మనలను వేధిస్తోంది
- గుజరాత్ పర్యటనలో ఎల్లెడలా దేశభక్తి కనిపించింది
- ఇది భారత్ ప్రజల హృదయాలను ఆవిష్కరించింది


రెండోరోజు గుజరాత్ పర్యటనలో మోడీ

గాంధీనగర్,మే27(సాక్ష్యం): భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని

మిగతా 2 లో..

## మోడీ హయాంలో దేశం ఆర్థికంగా బలోపేతం

- ఎకానమిలో నాలుగో స్థానంలో భారత్
- అంజయ్యకు జరిగిన అవమానమే.. రేవంత్‌కు జరిగింది
- సిఎం రేవంత్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వని రాహుల్
- ఆపరేషన్ సిందూర్, ఆర్మీని అవమానిస్తే ప్రజలు సహించరు
- మోడీ 11 ఏళ్ల పాలనను చూసి తట్టుకోలేక పోతున్న ఖర్గే
- బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్



హైదరాబాద్,మే27(సాక్ష్యం): మోదీ పాలనలో న్యాయవ్యవస్థ బలోపేతం అయిందని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎకానమిలో పదోస్థానంలో ఉండేదని.. మోదీ పాలనలో 4వ అతి పెద్ద ఎకానమీ దేశంగా ఎదిగిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయిందని.. అయినా ప్రధానిగా మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారని మండిపడ్డారు. తెలంగాణ

మిగతా 3 లో..

# సంపాదకీయం

## కోట ఆత్మహత్యల రహస్యం ఛేదించేదెవరు?

విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాజస్థాన్ కోటలో నీట్ పరీక్షల కోచింగ్ వెళుతున్న విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నారు. తాజాగా కాశ్మీర్‌కు చెందిన ఓ అమ్మాయి బలవన్మరణం చెందింది. ఇటీవలే కోట ఆత్మహత్యలపై సుప్రీం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. కోటలోనే ఎందుకు ఎక్కువగా ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నది భేతాళ కథల్లా మారింది. ఇప్పటి వరకు అక్కడ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో గుర్తించడం లేదు. గతంలో ఐఐటిల్ల వరుసగా ఆత్మహత్యలు కలవర పెట్టేవి. తరవాత మన తెలుగు రాష్ట్రాల్లో నారాయణ, చైతన్య కాలేజీల్లో చదువుకునే వారిలో ఆత్మహత్యలు కనిపించేవి. ఇప్పటికీ ఈ రెండు కాలేజీల్లో ఐఐట కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు అడపాదడపా ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఉన్నత విద్యావంతులు కావమెలా ఉన్నా అసలు ప్రాణాలు తీసుకుంటున్న విద్యార్థులతో తల్లిదండ్రులు గుండెశోకంతో తల్లడిల్లుతున్నారు.దేశంలో రాజస్థాన్ కోటా నీట్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చేందుకు ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ప్రచారంలో ఉంది. ఇక్కడ కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు మంచి మార్కులు వస్తాయని అనేక మంది భావిస్తుంటారు. ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో కోచింగ్ కోసం వచ్చిన విద్యార్థుల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగించేదిగా ఉంది. గతంలో ఇదే విషయంలో సుప్రీంకోర్టు సైతం అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించింది. ఈ సంవత్సరం కోటాలో జరిగిన 14 ఆత్మహత్యలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదని, తీవ్రంగా పరిగణించాలని కూడా చెప్పింది. ఈ విషయంలో కోటా ఎస్పీకి కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా మరో 18 ఏళ్ల విదార్థిని సూసైడ్ చేసుకుంది. జమ్మూ కశ్మీర్ నివాసి అయిన విద్యార్థిని జీషాన్ నీట్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు నెల రోజుల క్రితం కోటాకు వచ్చారని మహావీర్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారి ఒకరు తెలిపారు. ఆ విద్యార్థిని మహావీర్ నగర్ ప్రతాప్ కూడలి వెనుక అద్దె ఇంట్లో ఉండేది. ఈ క్రమంలోనే అద్దె ఇంట్లోని ఒక గదిలో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో పోలీసులు ఆ విద్యార్థిని గురించి, ఆమె పరిచయస్తులు, స్నేహితుల గురించి సమాచారాన్ని సేకరిస్తున్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆ విద్యార్థిని చివరగా జమ్మూ కశ్మీర్‌లో బుర్హాన్ అనే వ్యక్తితో మాట్లాడుతున్నట్లు చెప్పారు. మాట్లాడుతూనే ఆ విద్యార్థిని తన గదికి వెళ్లిందన్నారు.ఆ క్రమంలో బుర్హాన్ తన ఫోన్ డిస్‌కనెక్ట్ చేసి, కోటాలో తనకు తెలిసిన ఒక అమ్మాయికి సమాచారం ఇచ్చి, జీషాన్ దగ్గరకు వెళ్ళమని అడిగినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ పరిచయస్థురాలైన అమ్మాయి ఆమె ఇంటికి చేరుకునేసరికి, గది గేటు లోపలి నుంచి మూసి ఉంది. ఆ తరువాత, సమీప ప్రాంతాల వారికి విషయం తెలిపి గది డోర్ కట్టర్‌తో కత్తిరించగా, విద్యార్థిని లోపల ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఆ సమయంలో ఆత్మహత్య చేసుకున్న గదిలో ఉరిని నిరోధించే ఫ్యాన్స్ లేవని పోలీసులు చెబుతున్నారు. ఘటనా స్థలంలో పోలీసులకు ఎలాంటి సూసైడ్ నోట్ దొరకలేదు. ఈ ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే కోటాలో ఫ్యాన్ సూసైడ్ మరణాలను నిరోధించేందుకు ఆ ప్రాంతాల్లోని హాస్టళ్లు సహా విద్యార్థులకు అద్దెకు ఇచ్చే గదుల్లో స్ప్రింగ్‌తో వేలాడే ఫ్యాన్లను అమర్చాలని గతంలో ప్రభుత్వం ఆదేశించింది. వాటిని ఉపయోగించడం వల్ల ఫ్యాన్ సూసైడ్ మారణాలను అరికట్టవచ్చని తెలిపింది. కానీ ఈ విధానాన్ని అక్కడి వారు పాటించకపోవడం కూడా వారి మరణాలకు మరింత అవకాశాలు పెరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. దీంతోపాటు గతంలో నీట్ కోచింగ్ సమయంలో తక్కువ మార్కులు వచ్చిన వారిపై కూడా ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు చేసుకున్న కేసులు వెలుగులోకి వచ్చాయి. అయితే ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారా లేక మరేదైన కారణం ఉందా అన్నది అంతు చిక్కడం లేదు. ఈ దిశగా పోలీసులు కూడా పెద్దగా దర్యాప్తు చేపట్టడం లేదు. సుప్రీం ఆదేశాలతో కదులుతారా లేదా అన్నది కూడా అనుమానమే. ఇప్పటి విద్యార్థులకు పరీక్షలు వాటి ఫలితాలు జీవన్మరణ సమస్యలుగా మారాయి. నూటికి నూరు శాతం మార్కులు, అత్యుత్తమ ర్యాంకులు కొలబద్దలుగా నిలిచాయి. పోటీ ప్రపంచపు తూకపు రాళ్లలో ఒక్క గ్రాము అటు ఇటూ అయినా విద్యార్థులు బలవన్మరణా లకు పాల్పడుతున్నారు. కోటలోనే కాదు ఇంటర్, టెన్త్ ఫలితాలు తమకు అనుకూలంగా రాకున్నా విద్యార్థులు ఆత్మహత్యలకు తెగిస్తున్నారు. పరీక్షలో ఫెయిల్ కావడాన్ని తట్టుకోలేక పోతున్నారు. ఇకపోతే ఎపిలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల తరువాత నలుగురు, ఇంటర్మీడియట్ ఫలితాల తరువాత ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు వచ్చిన వార్తలే నిదర్శనం. వెలుగు చూడనివి ఇంకొన్ని ఉండవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక విద్యార్థి బలవన్మరణం పాలవుతున్నాడు. వీరిలో అత్యధికులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు చెందిన వారేనన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పోటీ ప్రపంచంలో విద్య, వైద్యం, గౌరవప్రదమైన జీవితం వంటి కనీస అవసరాలు సామాన్యులకు ఎండమావులుగా మారుతున్నాయి. వాటి కోసమే తల్లిదండ్రులు తమ చిన్నారులను పరీక్షల, ర్యాంకుల ఎడారుల్లో పరుగులు పెట్టిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పని చేసే టీచర్లు , అధ్యాపకులదీ ఇదే స్థితి. ఎప్పటికప్పుడు కొత్త ర్యాంకర్లను ఉత్పత్తి చేయకుంటే వేలాడుతున్న కత్తి వారి మెడమీద పడటం ఖాయం! ఈ భయోత్పాత స్థితే అభం, శుభం తెలియని పసిపిల్లలకు మరణశాసన మౌతోంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం పూనుకోవాలి. వాటిని ప్రాథమిక హక్కులుగా మార్చాలి. తమకు నచ్చిన అంశంపై విద్యార్థులు దృష్టి సారించాలి. పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలి. అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్య! ఆ బాధ్యతను అవి నెరవేర్చకుంటే నిలదీయాలి. పోటీలు పడే విద్యను దూరం చేయాలి. మంచి వాతావరణంలో పాఠాలు నేర్పే ప్రయత్నాలు మొదలవ్వాలి. అప్పుడే విద్యారంగం బాగు పడుతుంది. అలాగే ఆత్మహత్యల నిరోధం తగ్గుతుంది. వారిలో ఆత్మస్థయిర్యం పెంచేలా బోధనలు సాగాలి. ర్యాంకులు రాకుంటే జీవితం లేదన్న భావన నుంచి బయటపడేయాలి.

## అవినీతిలో మునిగిన బిఆర్ఎస్ నేతలు

### నీతులు పలికితే జనం నమ్మరు
### లిక్కర్ కవిత ఎవరికి నీతులు చెబుతారు
### మండిపడ్డ బిజెపి నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

హైదరాబాద్,మే27(సాక్ష్యం): బీఆర్ఎస్ పార్టీపై బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచిన బీఆర్ఎస్ ఇప్పుడు నీతి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. లిక్కర్ కేసులో జైలు నుంచి వచ్చి కవిత ఎవరికి నీతి పాఠాలు చెబుతోందని అంటూ ప్రశ్నించారు. కుంభకోణాలకు సంబంధించి కేసీఆర్, కేటీఆర్‌లకు నోటీసులు వచ్చాయని, ఇవి రాజకీయ నోటీసులు కాకుండా అవినీతి ఆరోపణలపై విచారణ నోటీసులేనని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నేతగా, ఎమ్మెల్యేగా విఫలమయ్యారు. కేటీఆర్ ఇప్పటికే అనేక విచారణలకు లోనవుతున్నారు. ఇదే సమయంలో హరీష్ రావు, కవిత వంటి నేతలు కూడా అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్నారు.

అందుకే ఈ నేతలు తక్షణం తమ పదవులకు రాజీనామా చేయాలని అన్నారు. ఈటల రాజేందర్‌కు వచ్చిన నోటీసులపై పార్టీ స్థాయిలో చర్చించి తదుపరి కార్యాచరణ చేపడతామని వెల్లడించారు. ఈటలపై విచారణ జరుగుతుంది. ఈ విచారణలో బీఆర్ఎస్ నేతల అవినీతి ఆరోపణలు బట్టబయలవుతాయని మేము ఆశిస్తున్నాం, అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు. కవిత లేఖ బయటకు వచ్చిందన్నదే కాదు.. డీల్ బయటపడినందుకే వాళ్లకు భయం అంటూ బీఆర్ఎస్ నేతలను మరోసారి విమర్శించారు. నీతి ఆయోగ్ 10వ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనడాన్ని స్వాగతిస్తున్నట్లు ప్రభాకర్ తెలిపారు. అయితే 9వ సమావేశానికి హాజరుకాలేదని గుర్తుచేస్తూ, అప్పుడు ముఖ్యమంత్రి ఎవరినిమిత్తం, ఎందుకోసం గైర్హాజరయ్యారనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. నీతి ఆయోగ్ సమావేశాల ఉద్దేశం రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న దానిపై కేంద్రం నమ్మకం పెట్టుకున్నదని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ఫెడరల్ స్ఫూర్తితో సమావేశంలో పాల్గొనడం సానుకూల పరిణామం. కానీ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పాటించడం లేదు. కనీసం ఇప్పుడు అయినా వాటిని అమలు చేయాలని అధికార యంత్రాంగానికి సీఎం ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.

# భూ భారతి రైతు చుట్టం

మొదటిపేజీ తరువాయి..

ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతిపై ఈ సమీక్షలో చర్చించారు.ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలని సిఎం అన్నారు. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలని పేర్కొన్నారు. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలని తెలిపారు. ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలని సూచించారు. 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలని ఆదేశించారు.ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందిస్తున్నానన్నారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు- చెల్లించాం.. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయి.. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేశారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్ గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి.. ఒక్క నిముషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టండి.. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.. జిల్లాలవారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియనించుకోండి.. భూభారతి పేద రైతులకు చుట్టం.. భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి.. భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయండి.. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలకం.. క్షేత్రస్థాయిలో బాగా జరగాలంటే అది కలెక్టర్ల చేతిలోనే ఉంది.. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ- వేయాలి.. మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలి.. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి.. ఇటు-క తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటు-కు రుణాలు అందించండి..29, 30 తేదీల్లో జిల్లాల.. ఇంచార్జ్ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలి.. జూన్ 1 నాటికి పూర్తి నివేదిక అందించాలి.. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని అన్నారు.



# ఉగ్రవాద ముల్లును పెరికిపడేస్తాం

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని ఆయన అన్నారు. 1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది.
ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోడీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక పరోక్ష యుద్ధంగా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ. ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా ప్రధాని మోదీ, దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళుతున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.



## కాళేశ్వరం కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరు?

మొదటిపేజీ తరువాయి..

పిలిచింది. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు, కాళేశ్వరంగా రూపాంతరం చెందడం మొదలు, ప్రాజెక్టు డిజైన్‌లు, అనుమతులు, నిధులకు సంబంధించిన కీలక సమాచారాన్ని రికార్డు చేసింది. ముఖ్య ప్రాజెక్టు వ్యయాన్ని లక్ష కోట్లకు పెంచడంపై ఆరా తీసింది. నిర్మాణం పూర్తి కాకుండానే బకాయిల చెల్లింపుపై కూడా కూపీలాగింది.ఈ సమాచారాన్ని క్రోడికరించిన పీసీ ఘోష్ కమిషన్.. గత ప్రభుత్వ హయాంలో కీలక నిర్ణయాలు తీసుకున్న పెద్దలను ప్రశ్నించాలని నిర్ణయించింది. ఆ క్రమంలోనే నోటీసులు జారీ అయ్యాయి. ఇక, మాజీ సీఎం కేసీఆర్, అప్పటి మంత్రులు హరీష్‌రావు, ఈటల విచారణకు సంబంధించి ఇప్పటికే కొశ్చనరీ సిద్ధమైందా? టెక్నికల్ అంశాలతో పాటు నిధుల వ్యవహారంపై కూడా కమిషన్ ప్రధానంగా ఫోకస్ చేసిందా?. నోటీసులపై బీఆర్ ఎస్, ముఖ్యంగా కేసీఆర్ స్ట్రాటెజీ ఎలా వుండబోతుందన్నది చర్చగా మారింది.

## భట్టితో త్రీమెన్ కమిటీ భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను డిప్యూటీ- సీఎంకు వారు వివరించారు. ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజాభవన్ లో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు త్రిమెన్ కమిటీ- అధికారులు వివరించారు. అయితే, ఈ నెల 29వ తేదీన సబ్ కమిటీ- సమావేశం నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఆ సమావేశంలో ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన అంశాలు, వాటి పరిష్కారానికి సంబంధించిన సమాచారాన్ని సబ్ కమిటీ- భేటీలో వివరించాలని అధికారుల కమిటీ-కి డిప్యూటీ- సీఎం సూచనలు చేశారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు అంబరాన్ని అంటాలని చెప్పుకొచ్చారు. రాష్ట్ర కీర్తి ప్రతిబింబించేలా విజయోత్సవాలు నిర్వహించాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

### సెప్టెంబర్ 15 వరకు ఐటీఆర్ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ,మే27(సాక్ష్యం):ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలుపై ఐటీ విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్ను రిటర్నుల దాఖలు తుది గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించినట్లు వెల్లడించింది. ఈ మేరకు ఐటీ- విభాగం కీలక ప్రకటన జారీ చేసింది. నిజానికి 2024-25 ఆదాయపు పన్ను దాఖలు చేసే తుది గడువు ఈ ఏడాది జులై 31తో ముగియనుంది. ఆ గడువును ఐటీ విభాగం తాజాగా సెప్టెంబర్ 15 వరకు పెంచింది. ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్ జారీ ఆలస్యం అయిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు- ఐటీ- విభాగం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి నోటిఫై చేసిన ఐటీ-ఆర్ ఫారాల్లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా సిస్టమ్‌ను సిద్ధం చేయడానికి కొంత సమయం పడుతుందని, ఈ క్రమంలో ఎలాంటి అవాంతరాలు ఎదురు కాకుండా రిటర్నులు ఫైల్ చేయడం కోసం జులై 31తో ముగియనున్న గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగిస్తున్నట్టు- ఆదాయపు పన్ను శాఖ వెల్లడించింది.

## ఘనంగా పద్మ పురస్కారాలు

మొదటిపేజీ తరువాయి..

రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ అవార్డును అందుకున్నారు రిటైర్డ్ సీజేఐ జస్టిస్ జగదీశ్ సింగ్ ఖేకర్. సినీనటి శోభన, కన్నడ నటుడు అనంత్ నాగ్ పద్మభూషణ్ అందుకోగా, %వీ=ూ% వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. దిగ్గజ ఫోక్ సింగర్ శారద సిన్హా మరణానంతరం పద్మ భూషణ్



అవార్డుకు ఎంపికయ్యారు. ఆమె కుమారుడు అన్షుమాన్ సిన్హా శారద తరఫున అందుకున్నారు. మరణానంతరం ఎంపికైన కుముదిని రజినికాంత్ తరఫున ఆమె మనవడు పద్మ విభూషణ్ అవార్డును అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వి.రాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. ప్రధానమంత్రి వద్ద ఎకనమిక్ అడ్వైజరీ కౌన్సిల్ చైర్మన్‌గా పని చేసిన బిబేక్ దేబ్రాయ్ పద్మ భూషణ్ అవార్డుకు ఎంపిక కాగా, ఆయన భార్య పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, కిషన్ రెడ్డి, ధర్మేంద్ర ప్రధాన్, ప్రహ్లాద్ జోషీ సహా పలువురు హాజరయ్యారు. అవార్డు గ్రహీతల కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సంతోషాన్ని పంచుకున్నారు.ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మొత్తం 139 మందికి పద్మ అవార్డులను ప్రకటించింది. ఇందులో ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించింది. 23 మంది మహిళలు, 10 మంది, విదేశీయులు, 13 మంది మరణానంతరం ఎంపికయ్యారు. వీరిలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి వంటి తెలుగు ప్రముఖులు సహా మొత్తం 71 మంది ఏప్రిల్ 28న పురస్కారాలు అందుకోగా, తాజాగా మరికొందరికి ప్రదానం చేశారు.

## జూన్ 2న కవిత కొత్త పార్టీ

మొదటిపేజీ తరువాయి..

రాబోతుందని, పార్టీ పెట్టి షర్మిల తరహాలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయనుందని అన్నారు. తుఫ్రాన్ లో రఘునందన్ రావు పర్యటించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ లో జరుగుతున్న పరిణామాలపై జోస్యం చెప్పారు. మాజీ సిఎం కెసిఆరే కవితతో పార్టీ పెట్టిస్తున్నారని అన్నారు. తండ్రి, కుమార్తె మధ్య మధ్యవర్తులెందుకని ప్రశ్నించారు. కవిత గెలిచినప్పుడు కెసిఆర్ దేవుడయ్యారని, ఇప్పుడు దెయ్యం ఎలా అయ్యారని విమర్శించారు. దెయ్యాల మధ్య పదేళ్ల రాజకీయం ఎందుకని రఘునందన్ ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనమైంది. ఈ లేఖపై ఇప్పటికే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ నేతలు తమదైన శైలిలో వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు. అలాంటి వేళ మెదక్ ఎంపీ , బీజేపీ నేత రఘునందన్ రావు మరోసారి స్పందించారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తండ్రి, కుమార్తెల మధ్య మధ్యవర్తులెందుకని ఆయన సూటిగా ప్రశ్నించారు. జూన్ 2వ తేదీన కవిత కొత్త పార్టీ రాబోతోందని ఆయన జోస్యం చెప్పారు. అనంతరం తెలంగాణలో కవిత పాదయాత్ర చేస్తారని ప్రకటించారు. కవిత గెలిచినప్పుడు కేసీఆర్ దేవుడయ్యారని.. మరి ఇప్పుడు దెయ్యం ఎలా అయ్యారంటూ ఎంపీ రఘునందన్ సందేహం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ వరంగల్‌లో నిర్వహించారు. ఈ సభకు పార్టీ నేతలతోపాటు- కార్యకర్తలంతా భారీగా తరలి వచ్చారు. అనంతరం ఈ సభలో తన తండ్రి కేసీఆర్ ప్రసంగంతోపాటు- కొన్ని అంశాలతో కూడిన లేఖను ఆయనకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాశారు. అయితే ఈ లేఖ ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ లేఖను లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు తమదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ తర్వాత కేసీఆర్‌తో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ వరుసగా సమావేశమవుతున్నారు. మరోవైపు.. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ రిజర్వాయర్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ఎదుట హాజరుకావాలంటూ కేసీఆర్‌తోపాటు- హరీష్ రావు, ఈటల రాజందర్‌లకు నోటీసులు జారీ అయ్యాయి. జూన్ 5వ తేదీన కమిషన్ ఎదుట హాజరు కావాలంటూ బీఆర్ఎస్ చీఫ్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసింది.

# తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతి

**మొదటిపేజీ తరువాయి..**


బుధ, గురువారాల్లో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో రాబోవు రెండు, మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం కూడా ఉన్నందున పాత భవనాలు, చెట్ల కింద ఉండకూడదని హెచ్చరిస్తున్నారు. పొలాలకు వెళ్లే రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు అన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. ఇక, హైదరాబాద్ నగరంలో సాయంత్రం 7.30 గంటలకి వాన ప్రారంభమైంది. ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మెహిదీపట్నం, టోలిచౌకి, ఫిలింనగర్, మణికొండ, గచ్చిబౌలి, మియాపూర్, లింగంపల్లి, పటాన్ చెరు, ఆర్సీపురం, బీరంగూడ, సికింద్రాబాద్, మలక్ పేట్, దిల్ సుఖ్ నగర్, ఆరాంఘర్, పంజాగుట్ట, చిలకలగూడ, కుత్బుల్లాపూర్, షాపూర్, సూరారం, దుండిగల్, కొండాపూర్, పాటీ−÷−నతో పాటు− పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. అయితే, వర్షం నీరు రోడ్డుపై చేరడంతో పలు చోట్ల భారీగా ట్రాఫిక్ అయింది. ఐటీ− సెక్టార్ ఏరియాలో ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. రాష్ట్రంలోని పలు జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, ఆదిలాబాద్, రాజన్నసిరిసిల్ల, మహబూబాబాద్, జగిత్యాల జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. రానున్న రెండురోజులు కూడా ఉ రుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడొచ్చిన ఐఎండీ తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల మండలాల్లో మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. కొన్ని చోట్లు− ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఉదయం నుంచి ఎండలో అల్లాడిపోయిన ప్రజలకు సాయంత్రానికి కొంత ఉ పశమనం కలిగింది. వరంగల్ జిల్లాల్లో కూడా వర్షం కురిసింది. వరంగల్ సిటీ−, హనుమకొండ తోపాటు− వరంగల్ రూరల్ చుట్టు− పక్కల ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. నర్సంపేట డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన సాధారణ వర్షం కురిసింది. తొలకరి వర్షాలతో రైతులు వ్యవసాయ పనులు చేపట్టారు. మరోవైపు ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ, నేరడిగొండ, గడియత్నూర్ బజార్, సిరికొండ మండల్లాలో భారీవర్షం కురిసింది. భారీవర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లి ప్రవహించాయి. రాజన్న సిరిసిల్లా జిల్లాలో కూడా వానలు పడ్డాయి. వేముల వాడలలో దాదాపు రెండు గంటలపాటు− వర్షం దంచికొట్టింది. పలు కాలనీలు జలమయమయ్యాయి. 16 వవార్డు నీటమునిగింది.. దీంతో భక్తులకు చెందిన కారు, ఆటో పూర్తిగా వరదలో చిక్కుకుంది. భారీ వర్షాలతో వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట నక్క వాగు భారీగా వరద నీరు చేరడంతో పొంగిపొర్లుతోంది. ఇక మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం, మహబూబాబాద్, కొత్తగూడ మండలాల్లో ఉరుములు , మెరుపులతో కూడిన వాన పడింది. జగిత్యాల జిల్లాలో కూడా మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. కొడిమ్యాల, కొండగట్టు− పరిసర ప్రాంతాల్లో ఉరుములు , మెరుపులతో భారీవర్షం అతలాకుతలం చేసింది. సుమారు రెండు గంటల పాటు− దంచికొట్టింది. దీంతో కొండగట్టు−లో భక్తులు ఇబ్బంది పడ్డారు. కొడిమ్యాల మండల కేంద్రం నుంచి సూరంపేటకు వెళ్లే దారిలో దమ్మాయిపేట స్టేజి వద్దగల పోతారం వాగు పొంగిపొర్లింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సూరంపేట − గంగారం తండాల మధ్య ఉండే పోతు చెరువు నుండి పెద్ద ఎత్తున నీటి ప్రవాహంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ప్రాంతంలో కట్ట మరమ్మత్తు పనులు పూర్తి కాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజల ఆందోళన వ్యక్తం చేశారు.



## ఉభయ తెలుగు రాష్ట్రాలకు
# కొత్త జడ్జిలు

**మొదటిపేజీ తరువాయి..**

తెలంగాణ హైకోర్టుకు పంపాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. తెలంగాణ హైకోర్టులో ఉన్న జస్టిస్ సుజల్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫారసు చేసింది.



# తెలంగాణ కాంగ్రెస్‌లో రహస్య భేటీల కలకలం

**కొంత మంది ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా భేటీ**
**మంత్రి పదవుల కోసం భారీగా డిమాండ్**
**ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్న సీనియర్లు**
**న్యాయం చేస్తామని మీనాక్షి నటరాజన్ బుజ్జగింపులు**

హైదరాబాద్,మే27(సాక్ష్యం): తెలంగాణ మంత్రివర్గాన్ని విస్తరించడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఏడాదిన్నరగా ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఐదు స్థానాలను భర్తీ చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. సామాజికవర్గాల వారీగా అవకాశం కల్పించే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో కొంత మంది ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా గ్రూపు భేటీలు నిర్వహిస్తున్నారు. రహస్య సమావేశాలు నిర్వహించి ఆ సమాచారాన్ని లీక్ చేస్తున్నారు. తాజాగా మాదిగ సామాజికవర్గానికి చెందిన నేతకు మంత్రి పదవి ఇవ్వాలని కొంత మంది నేతలు సమావేశమయ్యారు. వారిలో కొంత మంది తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. ఇప్పటికే మంత్రివర్గంలో మాదిగ సామాజికవర్గానికి చెందిన దామోదర్ రాజనర్సింహకు చోటు ఉంది. అయితే ఆయన ఉపకులానికి చెందిన వారని ఈ ఎమ్మెల్యేలు అంటున్నారు. అందుకే అసలైన మాదిగ వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలంటున్నారు. మరో వైపు మాల వర్గానికి చెందిన వివేక్ పేరు ప్రధానంగా మంత్రి పదవి రేసులో ఉంది. ఇతర వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు కూడా తమ ప్రయత్నాలు తాము చేస్తున్నారు. హైకమాండ్ పై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి పదవుల భర్తీ విషయంలో హైకమాండ్ తో చర్చించి వచ్చారు. చాలా కాలంగా పలువురు నేతలు తమకు మంత్రి పదవులు ఇవ్వాల్సిదేనని పట్టుబడుతున్నారు. రాజగోపాల్ రెడ్డి బెదిరింపు తరహా వ్యాఖ్యలు కూడాచేశారు. నల్లగొండ జిల్లా ఇప్పటికే ఇద్దరు మంత్రులు ఉన్నారు. వారిద్దరూ రెడ్డి వర్గానికి చెందిన వారే. రాజగోపాల్ రెడ్డి కూడా మంత్రి పదవి అడుగుతున్నారు. ఆయన సోదరుడు కూడా మంత్రిగా ఉన్నారు. ఇక పార్టీనే అంటి పెట్టుకుని ఉన్న ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రేమ్ సాగర్ రావు వంటి వారు కూడా ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అని ప్రశ్నిస్తున్నారు. ఈ సామాజికవర్గాల పరిస్థితులే కాదు.. చాలా వరకూ ప్రాంతాల సమీకరణాలు చూసుకోవాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాకు కలిపి ఒక్కరికైనా అవకాశం కల్పించాల్సి ఉంది. నిజామాబాద్ నుంచి.. గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఇప్పటికీ మంత్రి పదవులు లేవు. అలాగే కొన్ని సామాజికవర్గాలకూ ఇంకా అవకాశం లభించలేదు. వీరంతా వివిధ పద్దతుల్లో తమ తమ అవకాశాలు మెరుగుపర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆశావహులు పెరిగిపోవడంతో.. రేపు పదవుల ప్రకటన తర్వాత అసంతృప్తి పెరుగుతుంది. దీంతో పార్టీకి సమస్యలు వస్తాయి. అందుకే పార్టీ వ్యవహారాల ఇంచార్జ్.. మీనాక్షఇ నటరాజన్.. పదువులు ఆశిస్తూ సమావేశాలు అవుతున్న వారితో మాట్లాడుతున్నారు. వారి డిమాండ్లను పరిశీలిస్తామని హామీలు ఇస్తున్నారు.

# మోడీ హయాంలో దేశం ఆర్థికంగా బలోపేతం

**మొదటిపేజీ తరువాయి..**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడమనేది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానంగా చూడాలని లక్ష్మణ్ తెలిపారు. గతంలో అంజయ్యకు అవమానం జరిగిందని..ఇప్పుడు రేవంత్‌రెడ్డికి జరుగుతుందని లక్ష్మణ్ గుర్తుచేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపి లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలిస్తే చర్చలు ఉంటాయని స్పష్టం చేశారు. కొంతమంది ఆపరేషన్ సిందూర్‌ను, ఆర్మీని అవమానించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ రాసిందని తెలుస్తోందని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్ నోటీసులకు సమాధానం ఇస్తారని లక్ష్మణ్ చెప్పుకొచ్చారు. మల్లికార్జున ఖర్గే 11 ఏళ్ల మోదీ పాలనను పీడకలగా చెప్పడం సరికాదని అన్నారు. ఎమర్జెన్సీని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అది ఓ పీడకల అని విమర్శించారు. ఓబీసీ రిజర్వేషన్‌ను అడుగు అడుగునా అడ్డుకుంది ప్రతిపక్షనేత రాహుల్ గాంధీనే అని విమర్శించారు. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో చేయలేనిది మోదీ 11 ఏళ్లలో చేశారని అన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంలో దేశం అగ్రస్థానంలో ఉందని లక్ష్మణ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ రూ. 50లక్షల కోట్లలో.. కేవలం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు రూ. 11లక్షల కోట్లను మోదీ కేటాయించారని లక్ష్మణ్ స్పష్టం చేశారు. మోదీ హయాంలో దేశం వందశాతం అభివృద్ధి చెందితే కాంగ్రెస్ హయాంలో 50శాతం కూడా అభివృద్ధి చెందలేదని విమర్శించారు. మోదీ హయాంలో 7.4శాతం జీడీపీ వృద్ధి చెందిందని గుర్తుచేశారు. అతి త్వరలోనే మూడో ఆర్థిక దేశంగా భారతదేశం అవతరించపోతుందని ఉద్ఘాటించారు. ఇప్పటి−కై−నా మల్లికార్జునఖర్గే ఆలోచించి మాట్లాడాలని లక్ష్మణ్ హితవు పలికారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన పైనా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే విషం చిమ్మారని లక్ష్మణ్ ఆరోపించారు. మీడియా స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇచ్చారు.. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశారు మోడీ.. దేశంలో అభివృద్ధి తారాస్థాయికి చేరుకుంటుందని గుర్తు చేశారు. కానీ, ఎమర్జెన్సీ పెట్టింది కాంగ్రెస్ అని మండిపడ్డారు. అయితే, ప్రపంచంలో నాల్గవ ఆర్థిక శక్తిగా భారత్ చేరుకుంది.. బీజేపీ, మోడీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతుందన్నారు.

ఇక, పేదరికం అనుభవించిన వ్యక్తి మోడీ అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. మోడీనీ కులం పేరుతో రాహుల్ గాంధీ దూషించారు.. ఇక, రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని ఖర్గే భయంకరమైన కలలు కంటున్నాడని ఎద్దేవా చేశారు. దేశంలో యువత ఉద్యోగాలు చేసే వారుగా కాకుండా.. ఉద్యోగాలు ఇచ్చే వారీగా తయారు చేస్తున్నారు మోడీ అని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దేశ ప్రతిష్ట పెరుగుతుంటే.. మోడీనీ నాయకునిగా కీర్తిస్తుంటే గర్వకారణం కాదా అనేది ఖర్గే చెప్పాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. అయితే, ఆపరేషన్ సింధూర్ లాంటి దాడులతో పాకిస్తాన్ కు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడైనా చెశారా అని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో భారత ప్రజలు లేరు.. రేవంత్ రెడ్డి మూడు రోజులు ఢిల్లీలో పడిగాపులు పడ్డారు.. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదని విమర్శించారు. ఇది తెలంగాణ ప్రజలకు అవమానం.. గతంలో అంజయ్యకు కూడా అవమానం జరిగింది.. ఢిల్లీకి వెళ్ళి కలవడంలో తప్పులేదు.. కానీ, ఇలా పడిగాపులు పడడం తెలంగాణ ప్రజలకు అవమానం అని పేర్కొన్నారు. ఇక, బీజేపీ వెనుక రాజకీయాలు, వెన్నుపోటు రాజకీయాలు చేయదు.. ఏదైనా సరే ముందు నుంచే చేస్తుందని లక్ష్మణ్ చెప్పుకొచ్చారు.

# జూన్ 2నుంచి రాజీవ్ యువ వికాసం మంజూరు

**మొదటిపేజీ తరువాయి..**

జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు− తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపి−కై−న లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు− ప్రకటించారు.నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాది అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యవత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు.

# 20కోట్ల అప్పు తీర్చలేక అవస్థలు

**వ్యక్తి సహా ఏడుగురు కుటుంబ సభ్యుల ఆత్మహత్య**

న్యూఢిల్లీ,మే27(సాక్ష్యం): హర్యానాలోని పంచకులలో ఏడు మంది విషం తాగి కారులో బలవన్మరణానికి పాల్పడిన విషయం కలకలం రేపింది. ప్రవీణ్ మిట్టల్ అనే వ్యక్తికి చెందిన కుటుంబం ప్రాణాలు కోల్పోయింది. అయితే ఆ ఫ్యామిలీ సుమారు 20 కోట్ల అప్పు చేసినట్లు తెలుస్తోంది. ప్రవీణ్ మిట్టల్‌తో పాటు− ఆయన భార్య, తల్లిదండ్రులు, ముగ్గురు పిల్లలు కారులో సామూహిక ఆత్మహత్యకు పాల్పడ్డారు. సూసైడ్ నోట్ రాసి వదిలినట్లు− గుర్తించారు. అంత్యక్రియలను సందీప్ అగర్వాల్ నిర్వహించాలని కోరుతూ ఆ నోట్‌లో తెలిపారు. అయిదు రోజుల క్రితం ఆ వ్యక్తితో ప్రవీణ్ మిట్టల్ ఫోన్‌లో మాట్లాడినట్లు− తేల్చారు.వివరాల్లోకి వెళ్తే.. ప్రవీణ్ మిట్టల్ కొన్నేళ్ల క్రితం హిమాచల్ ప్రదేశ్‌లోని బద్దిలో చెత్త ఫ్యాక్టరీ పెట్టాడు. రుణం తీర్చని కారణంగా ఆ షాపును బ్యాంకు వాళ్లు కొన్నాళ్లకు సీజ్ చేశారు. తీవ్రమైన అప్పుల్లోకి వెళ్లిన మిట్టల్.. పంచకుల నుంచి డెహ్రాడూన్‌కు వెళ్లాడు. ఆరేళ్ల పాటు కుటుంబానికి దూరంగా ఉన్నాడు. ఇంటి నుంచి వెళ్లిపోయిన టైంలో మిట్టల్‌కు 20 కోట్ల అప్పు ఉన్నట్లు సందీప్ అగర్వాల్ చెప్పాడు. కొన్నాళ్లు పంజాబ్‌లోని ఖరార్‌కు మకాం మార్చాడు. ఆ తర్వాత హర్యానాలోని పింజోర్‌కు వెళ్లాడు. నెల క్రితమే అతను పంచకులకు మళ్లీ వచ్చినట్లు− తెలుస్తోంది. మిట్టల్ సొంత పట్టణం హిసార్‌లోని బర్వాలా. కొన్నాళ్ల నుంచి పంచకులలోని సాకేత్రి ప్రాంతంలో ట్యాక్సీ డ్రైవర్‌గా చేస్తున్నాడు. అతని వద్ద ఉన్న రెండు ఫ్లాట్లు−, వాహనాలను ఇటీవల బ్యాంక్ సీజ్ చేసింది. డెహ్రాడూన్‌లో ఉంటున్న మిట్టల్ ఫ్యామిలీ.. సోమవారం భగేశ్వర్ ధామ్ ఆధ్యాత్మిక కార్యక్రమానికి వెళ్లారు. ఆ ఈవెంట్‌కు హాజరై ఇంటికి వస్తున్న సమయంలో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

# వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే నోటీసులు

**కెటిఆర్‌కు నోటీసుల వెనక కాంగ్రెస్ కుట్రలు**
**మండిపడ్డ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి**

సూర్యాపేట,మే27(సాక్ష్యం): కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మాజీ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. దేశాల ఆహ్వానం మేరకు వెళ్తున్నాడని తట్టుకోలేక పోతున్నారు. వాటికీ హాజరుకాకుండా ఆపాలనే అక్కసుతోనే నోటీసులు ఇచ్చారు. నోటీసులతో చిల్లర డ్రామాలు చేస్తూ మరింత నవ్వుల పాలవుతున్నారు. చిల్లర రాజకీయాలతో బీఆర్ఎస్ కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయలేరు. 18 నెలలైనా ఇంకా బీఆర్ఎస్ మీద ఏడుపు తగ్గలేదు. కేసీఆర్ కాళేశ్వరం ఎందుకు కట్టిండో కాంగ్రెస్‌కు అవగాహన లేదు. మన నీళ్లను చంద్రబాబు తీసుకెళ్తుంటే సోయిలేదు. చిల్లర చేష్టలు మానుకొని ఇకనైనా అభివృద్ధిపై దృష్టి సారిస్తే మంచిదన్నారు. ప్రోటోకాల్ చూడాల్సిన బాధ్యత



అవినీతి విషయంలోనే అద్భుత ప్రగతి సాధిస్తున్నదని ధ్వజమెత్తారు. అన్ని శాఖల్లో కమిషన్లే వారి ఎజెండా అని మండిపడ్డారు. ఏ మంత్రి ఎంత సంపాదించాలి, సీఎం సీటుకు ఎట్లా పోటీపడాలన్న సోయి తప్ప మరొకటి లేదన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి దోచుకునే విషయంలో పోటీపడుతున్నారని చెప్పారు. సూర్యాటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్‌కు మరోసారి నోటీసులు, సిరిసిల్ల క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ మూకల దాడిని ఖండించారు. ప్రశ్నిస్తున్న వాళ్లకు నోటీ−సులు ఇప్పించి బయపెట్టాలని చూస్తున్నారు. నేషనల్ హెరాల్డ్ చార్జిషీట్‌లో రేవంత్ పేరును ఈడీ పేర్కొన్నప్పటికీ.. మోదీని కలవడానికి వెల్లాడంటేనే ఆయన బుద్ధి అర్థమవుతుంది. దీనినిబట్టి రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ దోస్తీ ఎట్లుందో తెలుస్తుంది. రేవంత్ చిల్లర చేష్టలతో రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తున్నాడు. అందాల పోటీలతో ప్రపంచం ముందు తెలంగాణ పరువు తీసిండు. కేటీఆర్‌కు నోటీ−సులిస్తే బయపడతామనుకుంటున్నారా?. ఆనాడు కేటీఆర్ స్వయంగా 8 గంటలు కూర్చుని చెప్పిన విషయం మీకు గుర్తుకులేదా అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కేటీఆర్ క్రేజ్ పెరుగుతుందని రేవంత్ ఏడుస్తున్నది. తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఇతర ఆఫీసర్ల పని. కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ చిల్లర మూకలకు ఏంపని. కేటీఆర్ క్రేజ్ ఖండాతరాలకు వ్యాపించింది. ఆ ఏడుపుతోనే తమ నాయకుడిపై చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పనికిమాలిన చర్యలతో మరింత అభాసుపాలవుతున్నది. రేవంత్ బాసులనే తరిమికొట్టి తెలంగాణ తెచ్చినోళ్ళం. ఆయన చిల్లర చేష్టలకు భయపడతామా. తస్మాత్ జాగ్రత్త.. ఒళ్ళు దగ్గర పెట్టుకుని పనిచేయండని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు ఏసీబీ నోటీసులు సిరిసిల్ల క్యాంప్ కార్యాలయంపై దాడి ఘటనపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి ఘాటుగా స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారని విమర్శించారు. అందాల పోటీల నిర్వహణలో విఫలమై ప్రపంచం ముందు తెలంగాణ పరువు పోగొట్టారని, కేటీఆర్ విజన్ ఖండతరాలు పాకుతుంటే ఓర్వలేకే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ చేష్టలతో త్వరలో ప్రజల్లో తిరుగుబాటు ఖాయమని, కాంగ్రెస్ పీడను ఎప్పుడు వదిలించుకోవాలని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని జగదీష్ రెడ్డి అన్నారు.

# సింగరేణి జాగృతి ఆవిర్భావం

**కోఆర్డినేటర్లను నియమించిన కవిత**

హైదరాబాద్,మే27(సాక్ష్యం): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భావించింది. మంగళవారం తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. టీ−బీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు. సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించినట్లు− పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైందన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదు. అలియాస్ నేమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని కవిత డిమాండ్ చేశారు.


**CHANGE OF NAME**

I, PULKIT KHATRY, W/o. Rahul Banerjee, R/o. KPHB 7th Phase, Hyderabad, have changed My Name to PULKIT KHATRY BANERJEE for all future purposes.


# సినిమా హాళ్లలో రేట్లు దారికి రావాల్సిందే

**పవన్ కళ్యాణ్య వ్యాఖ్యలను స్వాగతించిన దిల్‌రాజు**

హైదరాబాద్,మే27(సాక్ష్యం): సగటు సినిమా ప్రేక్షకులను థియేటర్లకు తీసుకురావడం అనే అంశం పై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలకు తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని దిల్ రాజు అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసిన ఆయన సినిమా హాళ్లలో తినుబండారాలు, పానీయాల ధరలను అందరికీ అందుబాటులోకి తేవాలన్న పవన్ అభిప్రాయం అభినందనీయం. దీనిని మనమందరం స్వాగతించి, కలిసికట్టుగా ముందుకు సాగుదాం అని అన్నారు. అలాగే, థియేటర్ల నుంచి ఓటీ−టీ− ఎ÷−లాట్ ఫామ్ కి సినిమాలు త్వరగా వెళ్తుండటంతో ప్రేక్షకులు ఓటీటీ వైపు మొగ్గు చూపుతున్నారు. కాబట్టి, ఒక సినిమా ఎంత కాలానికి ఓటీటీకి వెళ్ళాలి అనే అంశంపై మనమందరం కలిసికట్టుగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం మనందరికీ ఉందని ఆయన సినీ వర్గాల వారిని అన్నారు. ప్రేక్షకుడికి వెండితెరపై సినిమా చూసే అనుభూతిని అర్థవంతంగా తెలియజేయడం మనందరి బాధ్యత, ప్రభుత్వాన్ని వ్యక్తిగతంగా కాకుండా ఫిలిం ఛాంబర్ ద్వారా మాత్రమే సంప్రదించాలనే సూచన పరిశ్రమకు శాశ్వత దిశ ఇస్తుంది. అందుకే తెలుగు చిత్ర పరిశ్రమ ప్రభుత్వాలతో కలసి ముందుకు సాగాలి. ఈ దిశగా ముఖ్యమైన తొలి అడుగులు వేసిన గౌరవనీయులు పవన్ కళ్యాణ్ కి నా ప్రత్యేక కృతజ్ఞతలు అని ఆయన అన్నారు. థియేటర్లకు ప్రేక్షకులు రాకపోవడానికి మరో ముఖ్యమైన కారణం పైరసీ. మనమంతా కలిసికట్టుగా పైరసీపై పోరాడినప్పుడే, మన ప్రేక్షకులను తిరిగి థియేటర్లకు రప్పించగలగుతాము. అలాగే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించిన అన్ని అంశాలపై తెలంగాణ ప్రభుత్వంతో కూడా సంప్రదింపులు జరిపి, మన తెలుగు సినిమా అభివృద్ధికి నిర్మాతల మండలి కలిసికట్టు−గా తోడ్పడుతాం అంటూ దిల్ రాజు పేర్కొన్నారు.


Bank of India
Relationship beyond banking

**సుల్తాన్ బజార్ బ్రాంచ్**
చిరునామా: 4-3-161, గ్రౌండ్ ఫ్లోర్,
హనుమాన్ టెక్డీ, సుల్తాన్ బజార్, హైదరాబాద్ 500 001

**అనుబంధం-IV [నియమం-8(1) చూడండి]**
**స్వాధీన నోటీసు (స్థిరాస్తి కోసం)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్, 2002 కింద బ్యాంక్ ఆఫ్ ఇండియా, సుల్తాన్ బజార్ బ్రాంచ్, తెలంగాణ జోన్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో కలిపి సెక్షన్ 13(2) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ సంతకందారు రుణగ్రహీతలైన **శ్రీ నేనావత్ శ్రీను మరియు శ్రీమతి నేనావత్ సరిత** ఇద్దరి నివాసం H.No. 1-134, శ్రీ సాయి హోమ్స్, గుర్రంగూడ, తుర్కయాంజల్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ- 501510లో మరియు ప్లాట్ నంబర్ 103, సైట్ నంబర్ 137/A & 139/A, Vu, E, ఇంజాపూర్ గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్- 500070లో నివసిస్తున్న వారికి నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని **రూ.59,78,607.77** + లెక్కించబడిన వడ్డీ @ 9.80% వార్షికంగా 28.02.2025 నుండి, అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో సహా, గృహ రుణ ఖాతాలో నెలవారీగా ఉన్న మొత్తాలపై, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించాల్సిందిగా **03/03/2025** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీతలు పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున చట్టంలోని సెక్షన్ 13(4) రూల్ 8తో చదవుకోబడిన నిబంధనల కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **తేదీ 26 మే 2025న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు ప్రజలకు ఈ నోటీసు ఇందుమూలంగా ఇవ్వబడుతోంది.

ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు బ్యాంక్ ఆఫ్ ఇండియా **రూ. 59,78,607.77** + లెక్కించబడిన వడ్డీ @ 9.80% వార్షికంగా 28.02.2025 నుండి, గృహ రుణ ఖాతాలోని నెలవారీ చెల్లింపులపై అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో సహా.

సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరడం జరుగుతుంది.

**స్థిరాస్తి వివరణ**

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, ఇంజాపూర్ గ్రామంలో, తుర్కయంజల్ మునిసిపాలిటీ కింద, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా: వనస్థలిపురం శ్రీ నేనావత్ శ్రీను మరియు శ్రీమతి నేనావత్ సరిత పేరిట సర్వే నెం. 137/A & 139/A,Vu,Eలో ప్లాట్ నంబర్ 103లో నిర్మించిన ఇంట్లో ఉన్న నివాస భూమి & భవనం యొక్క EQM, 164 చదరపు గజాలు లేదా 137.10 చదరపు మీటర్లు మరియు ప్లింత్ ఏరియా 1890 చదరపు అడుగుల (945 చదరపు అడుగులు, గ్రౌండ్ ఫ్లోర్‌లో మరియు 945 చదరపు అడుగులు, మొదటి అంతస్తులో) కలిగి R.C.C రూఫ్‌తో ఉంది మరియు సరిహద్దులుగా: ఉత్తరం - ప్లాట్ నెం. 104; దక్షిణం - ప్లాట్ నెం. 102; తూర్పు-పొరుగువారి భూమి; పడమర - 30 ఫీట్ వైడ్ రోడ్డు.

తేదీ: 26/05/2025
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ ఇండియా

# విద్యుత్ సామాగ్రి వెంటనే పంపిణీ చేయాలి

**ట్రాన్స్కో ఆఫీస్ ముందు ధర్నా.. వినతిపత్రం అందజేత**

**మిర్యాలగూడ, మే 27 (సాక్ష్యం న్యూస్):** వ్యవసాయానికి అవసరమైన మోటర్లు ట్రాన్స్ఫార్మర్లు మంజూరైనప్పటికీ విద్యుత్ సామాగ్రి అందించకపోవడంతో రైతుల ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే విద్యుత్ సామాగ్రి పంపిణీ చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ట్రాన్స్కో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి



వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత సీజన్లో వ్యవసాయానికి మోటర్లు ట్రాన్స్ఫార్మర్లు అవసరం ఉందని రైతులు డీడీలు కట్టి ఎదురుచూస్తున్నారని గత యాసంగి సీజన్ పూర్తయి ఇప్పుడు వానకాలం సీజన్ మొదలైందని ఆయన ఇప్పటివరకు ట్రాన్స్ఫార్మర్లు మోటర్లు బిగించలేదని ఆరోపించారు. ముఖ్యంగా నల్గొండ స్టోర్లో విద్యుత్ సామాగ్రి పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. డీడీలు కట్టి, శాంక్షన్లై, వర్క ఆర్డర్ ఇచ్చినప్పటికీ మెటీరియల్ లేక విద్యుత్ పనులు ప్రారంభం కావడం లేదని ఇదేమిటిని అధికారుల ప్రశ్నిస్తే కాంట్రాక్టర్లకు అడగాలని సూచిస్తున్నారని, కాంట్రాక్టర్లుకు అడిగితే మెటీరియల్ ఇవ్వడం లేదని సమాధానం చెబుతున్నారని దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఓఆర్సి కింద దరఖాస్తు చేసుకున్న పోల్స్ ఇవ్వడం లేదని చెప్పారు తక్షణమే విద్యుత్ మెటీరియల్ అందించి రైతులకు కరెంట్ ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, నాయకులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రవి నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, గోవింద్ రెడ్డి గోవర్ధన సైదమ్మ కొన్ రెడ్డి వెంకట్ రెడ్డి, కందుకూరి రమేష్, పిల్లుట్ల సైదులు, నాగులు హుస్సేన్, చౌగాని వెంకన్న, నాగేశ్వరరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

**కోదాడమే 26 (సాక్ష్యం)**

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనంతగిరి మండలానికీ సీఎం రిలీఫ్ ఫండ్ 49, కళ్యాణ లక్ష్మి 5 చెక్కులు



మంజూరైనట్లుగా తెలిపారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కొలిచలం ప్రసన్నకు మంజూరైన చెక్కును మంగళవారం ఆయన మండల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఒక రూపాయి అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు... అవినీతి రహిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకాన్ని ప్ర వేశపెట్టి అమలు పరుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చి న హామీలను నెరవేరుస్తుందన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సారధ్యంలో అనంతగిరి మండలం ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. పూర్తిస్థాయిలో రహదారులు నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. కోట్ల రూపాయల నిధులతో మండలాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ చుందూరు వెంకటేశ్వర్లు,బుర్ర పుల్లారెడ్డి,బాబు నాయక్,దేగ కొండయ్య,గుర్రం వెంకటరెడ్డి,బుర్ర నరసింహారెడ్డి,రవి, ధరావత్ సైదులు,మట్టపల్లి రామకోటయ్య,కిరణ్ రెడ్డి,షేక్ దస్తగిరి,వీరన్న,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమించినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధం

**మాజీ వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్, కనగాల కొండయ్య**

**కోదాడ మే 26 (సాక్ష్యం)**

ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు వస్తున్న వార్తలు అ వాస్తవాలు అని మాజీ వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్, కనగాల కొండయ్య లు అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు



మాట్లాడారు. 1983లో 440/ఆ సర్వే నెంబర్ లో కనగాల నరసింహయ్య కు చెందిన నాలుగెకరాల 30 కుంటలు భూమినీ ఇందిరమ్మ కాలనీకి అధికారులు భూ సేకరణ చేశారు. దానిలో మూడు ఎకరాల ఆరు కుంటలు భూమిలో కాలనీవాసులు ఇండ్లు నిర్మించుకున్నారు. మిగిలిన ఎకరం 24 కుంటలు ధరణి, భూ భారతిలో కనగాల వెంకటేశ్వర్లు పేరుతో వస్తుంది. మా భూమినీ మేము బాగు చేసుకుంటున్న ఆపడం ఏంటినీ ప్రశ్నించారు. మాపై వస్తున్న వార్తలు ఆ వాస్తవం అని ఖండించారు. దీనినీ తప్పని నిరూపిస్తే దేనికైనా సిద్ధమని అన్నారు. అంతేకాకుండా భూమిని కూడా వదిలేస్తామని తెలిపారు. ఈ భూమిని కోర్టు సర్వే చేయాలని తీర్పించిందన్నారు. అలాగే నష్టపరిహారం కింద మరొక 10 కలుపుకోవడానికి అవకాశం ఇచ్చిందన్నారు.

# ప్రభుత్వ బడులు నిలబడాలి.. చదువుల్లో అంతరాలు పోవాలి

## మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

## మిర్యాలగూడ చేరిన ప్రచార జాత

**మిర్యాలగూడ, మే 27(సాక్ష్యం న్యూస్) :** ప్రభుత్వ బడులు నిలబడాలి... చదువుల్లో అంతరాలు పోవాలి... ప్రభుత్వ బడుల్లో




ఫ్రీ ప్రైమరీ స్కూల్స్ ప్రారంభించాలని కోరుతూ తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాత మంగళవారం మిర్యాలగూడ కు వరకు చేరుకుంది. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద జరిగిన సభలో మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ పౌరస్ స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో అంతరాలు లేని విద్య రావాలని, ఫ్రీ ప్రైమరీ స్కూల్స్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు .తరగతికి ఒక గది ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బడి ఈడు పిల్లల సంఖ్య ఆధారంగా గ్రామీణ ప్రాంతంలో పాఠశాలలన్నీ వి అర్గనైజ్ చేయాలన్నారు ఇతర ఆవాస్ నుండి బడికి రావాల్సిన విద్యార్థుల కొరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యకు పది శాతం కేటాయించాలని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ తరగతులు ఏర్పాటుకు కేంద్రం 5వేల కోట్లు ప్రత్యేక గ్రాంట్లు ఇవ్వాలన్నారు. క్రమంగా అంతరాలు లేని బడులను అభివృద్ధి చేసి ఉన్నోడు పల్లలైనా, లేనోడు పిల్లలైనా ఒకే బడిలో ఒకే తరగతి గదిలో చదువుకునే పరిస్థితిలు కల్పించారు. పౌర సమాజం మేల్కొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతకు సహకరించాలని కోరారు. ఈ జాతకు ఆయా ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో టీపీఎస్సీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆర్ ధనమూర్తి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాస్ చారి జిల్లా కార్యదర్శులు ఎం శ్రీనివాస్ రెడ్డి, ఏ. చిన్న వెంకన్న, జి. వేదశ్రీ, టాప్రా నాయకులు పి. రమణారెడ్డి, పి సత్యనారాయణ రావు, ఎల్. మాధవరెడ్డి, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు రామయ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ రాజీవ్ యువ వికాసం పథకం వచ్చేలా కృషి చేయాలి

**జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మంగళవారం రోజున జనగామ పట్టణ బీసీ సంక్షేమ సంఘం జనగామ పట్టణ అధ్యక్షులు జాయ మల్లేష్ కురుమ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం పథకంకి. ఇలాంటి షరతులు పెట్టకుండా పథకనీ అమలు చేయాలని బీసీ సంక్షేమ డెవలప్మెంట్ జిల్లా అధికారి బి.రవీందర్ కలసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా... జనగామ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దూడల సిద్దయ్య గౌడ్ మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉ పాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం కోసం అప్లికేషన్ చేసుకున్న వారందరికీ సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా పథకాన్ని అమలు చేయాలని బీసీ సంఘం తరపున విజ్ఞప్తి చేస్తున్నా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క గారు సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా పథకాన్ని అమలు చేయాలని చెప్పడం జరిగింది. కానీ రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న వారి అప్లికేషన్లు తీసుకొని అధికారులు బ్యాంకులోకి వెళ్లి సివిల్ స్కోర్ చెక్ చేస్తున్నట్టు బీసీ సంక్షేమ సంఘం దృష్టికి రావడం జరిగింది కావున సివిల్ స్కోర్ ప్రాధాన్యతతో సంబంధం




లేకుండా పథకాన్ని అమలు చేసే విధంగా చూడాలని కోరడం జరుగుతుంది. అలాగే నిజమైన అర్హులను గుర్తించి రాజీవ్ యువ వికాస పథకం వర్తింపచేయాలని పైరసీలకు తావు లేకుండా చూడాలని కోరడం జరిగింది. అర్హులైన వారి జాబితాను ముందుగానే ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం తర్వాత విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా రజక చైతన్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎదునూరి రవీందర్ మాజీ ఎంపీటీసీ సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, గుజ్జుల మధు, దేవర సత్యనారాయణ , వికలాంగుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు మేకల సమ్మయ్య, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సమగ్ర వ్యవసాయ ప్రణాళిక ప్రకటించాలి

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**నర్సంపేట మే27( సాక్ష్యం న్యూస్ ) :** ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న ప్రభుత్వం కనీస వ్యవసాయ ప్రణాళిక ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య)–



ఎంసిపిఐ(యు) ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసా రెడ్డి అధ్యక్షతన నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ తక్షణమే వ్యవసాయ ప్రణాళిక ప్రకటించి, యాసంగి సీజన్ రైతుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన బేషరతుగా కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతు రాజ్యం అని గొప్పగా చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని రైతాంగం ఆరుగాలం కష్టించి యాసంగిలో పండించిన వరి ధాన్యాన్ని సరైన పద్ధతుల్లో కొనుగోలు చేయకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న మిల్లర్లపై కొనుగోలు కేంద్రాలపై చర్యలు తీసుకోకుండా మీనమేషాలు లెక్క వేయడం సరికాదన్నారు. ఈ క్రమంలో అకాల వర్షాలతో రైతుల ధాన్యాలు తడిసి నష్టపోతున్నారని ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొంటారని సర్క్యులర్ జారీ చేసి చేతులు దులుపుకుంది తప్ప ఎక్కడ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన పరిస్థితి లేదన్నారు. మిల్లర్లు అధికారులు కొనుగోలు కేంద్రాల బాధ్యులు కుమ్మక్కై రైతులను నిండా ముంచుతూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభమై రుతుపవనాలు వస్తున్నాయని తెలిసినా ప్రభుత్వ యంత్రాంగం నేటికీ క్షేత్రస్థాయిలో భూసార పరీక్షలు భూ సమస్యలు పరిష్కారం చేయకుండా సమగ్ర వ్యవసాయ ప్రణాళిక ప్రకటించకుండా ఏమీ పట్టనట్లు సిగ్గుచేటు అన్నారు. రైతులకు సరిపడా విత్తనాలు ఎరువులు, రుణాలు పరికరాలు అందుబాటులో ఉంచి నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే కుంటి సాకులతో ఆపిన రైతుల రెండు లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేసి రైతుల ఎకౌంట్లో డబ్బులు వేయాలని అలాగే పెట్టుబడి సాయం కోసం ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా డబ్బులను తక్షణమే రైతులకు అందించే ఆదుకోవాలని కోరారు. కమ్యూనిస్టుల ఐక్యతకు ఓంకార్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్న ఎంసిపిఐ(యు) ప్రయత్నాలను అందరూ హర్షిస్తుంటే ఎంసిపిఐ పేరుతో ప్రథమ మహాసభలంటూ ప్రజలను కమ్యూనిస్టు శ్రేణులను గందరగోళపరిచే విధంగా కొంతమంది ద్రోహులు ప్రయత్నించడం సిగ్గుచేటు అన్నారు. ఓంకార్ ఆశయాల పైన కమ్యూనిస్టుల ఐక్యత పైన నీతిగా నిజాయితీగా ముందుకు సాగాలనే కనీస చిత్తశుద్ధి ఉన్న తక్షణమే ఎంసిపిఐ(యు) తో కలిసి రావాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు స్థానిక సమస్యలపై ఎక్కడికక్కడ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన చంద్రయ్య నర్ర ప్రతాప్ గడ్డం నాగార్జున మాస్ సావిత్రి మహమ్మద్ రాజా సాహెబ్ మాలి ప్రభాకర్ సంగం రాజన్న ఎగ్గని మల్లికార్జున్ పెరబోయిన ఐలోని తదితరులతోపాటు ఉమ్మడి జిల్లా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

ఛత్తీస్ఘడ్లో 18మంది లొంగుబాటు

**రాయపూర్,మే27(సాక్ష్యం):** దేశ వ్యాప్తంగా మావోల ఏరివేతకు కేంద్రం పూనుకుంది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో(్ర తిష్ట వేసిన మావోయిస్టుల ఏరివేతకు ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఇక ఇటీ–వల కాలంలో మావోలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. పెద్ద ఎత్తున మావోయిస్టులు హతమయ్యారు. కర్రెగుట్ట–లో పదుల కొద్దీ మావోలు చనిపోయారు. ఇటీవల అగ్ర నేత నంబాల కేశవరావు కూడా హతమయ్యాడు. ఇలాంటి తరుణంలో ఛత్తీస్గఢ్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుక్మా జిల్లాలో పోలీసుల ఎదుట 18 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 10 మందిపై గతంలో రూ.38 లక్షల రివార్డు ఉంది. సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ముందు మావోయిస్టులు లొంగిపోయారు. గత సోమవారం నారాయణపూర్లో 26 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ముగ్గురు తలలపై కలిపి రూ.4.5 లక్షల రివార్డు ఉంది. వీరిలో ఐదుగురు మహిళా మావోయిస్టులు ఉన్నారు. వీరి తలపై ఒక్కొక్కరికి రూ. లక్ష రివార్డు ఉంది. ఒకప్పుడు వివిధ ప్రాంతీయ కమిటీ–ల్లో చురుకుగా పనిచేసిన ఈ మహిళలు.. సంవత్సరాల తరబడి కష్టాలు మరియు మావోయిస్టు భావజాలంపై పెరుగుతున్న భ్రమలు కారణంగా హింసాత్మక జీవితాన్ని విడిచిపెట్టాలనే కోరికను వ్యక్తం చేశారు. అధికారులు వారి నిర్ణయాన్ని స్వాగతించారు.

# జై స్వరాజ్ పార్టీ ప్రకాశంజిల్లాకు నూతన అధ్యక్షుడిగా కంచర్ల నాగేశ్వరరావుగౌడ్ ఎంపిక

**జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావుగౌడ్ కు కృతజ్ఞతలు తెలిపిన కంచర్ల**

**బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ప్రధాన ప్రతిపక్షం లేకుండా పోయిందంటూ జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు " కాసాని శ్రీనివాసరావుగౌడ్ " పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భాగంగానే మంగళవారం నాడు జై స్వరాజ్ పార్టీ వ్యవస్థాపకులు " కాసాని శ్రీనివాసరావుగౌడ్ "పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎన్డీఏ కూటమి





సర్కార్ రాష్ట్రంలో అమలు చేస్తున్న రెడ్ బుక్ పాలన పై కొనసాగుతున్న నియంత పోకడాల పై సూటిగా ప్రశ్నించడానికి,ప్రజల పక్షాన వెన్నుదన్నుగా నిలవడానికి వస్తున్న " జై స్వరాజ్ పార్టీ " కు ప్రకాశంజిల్లాకు నూతన అధ్యక్షులుగా " కంచర్ల.నాగేశ్వరరావుగౌడ్ "ను ఎంపిక చేయడం జరిగిందన్నారు. గడిచిన15 ఏళ్లుగా సీనియర్ జర్నలిస్టుగా,సామాజిక కార్యకర్తగా కంచర్ల నాగేశ్వరరావు గౌడ్ సమాజంలోని అసమానతల పై అలుపెరుగని పోరాటం చేస్తుండటం పట్ల ఆయనను గుర్తించి,జై స్వరాజ్ పార్టీలో ప్రాథమిక సభ్యత్వంతో ప్రకాశంజిల్లాకు నూతన జిల్లాపార్టీ అధ్యక్షులుగా " కంచర్ల.నాగేశ్వరరావుగౌడ్ "ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకే మండల కమిటీలు

**– క్యాంప్ కార్యాలయంలో నెహ్రూ వర్ధంతి వేడుకలు**

**– పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు**

**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 27 మే:** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకే మండలాల కమిటీలను



ఏర్పాటు చేయడం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఫిషరిస్ చైర్మెన్, కమిటీ అబ్జర్వర్ మెట్టు సాయికుమార్, జాతీయ కార్యదర్శి ఊట్ల వరప్రసాద్ ల సమక్షంలో వివిధ మండలాలకు సంబంధించిన కమిటీ నాయకుల పేర్ల జాబితాను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, వివిధ మండలాల నాయకులు బొజ్జ పవన్, సుప్రబాత్ రావ్, బ్లాక్ కాంగ్రెస్ మెదక్ అధ్యక్షులు హపీజ్ మోల్సాబ్, రమేశ్ రెడ్డి, తాజా మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, తాజా మాజీ కౌన్సిలర్ లు దుర్గప్రసాద్, లింగం, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రబాకర్ రెడ్డి, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు గోవింద్, శంకర్, హావేలి ఘణపురం మండల అధ్యక్షులు లక్కరు శ్రీనివాస్, అశోక్ రెడ్డి, ఉమర్, మైసన్, మన్సూర్, బానీ, రాగి అశోక్, శివ రామక్రిష్ణ, అమరసేనా రెడ్డి, హరిత, స్వరూప, ఆరీప్, నాగరాజు లతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**నర్సంపేట మే 27 (సాక్ష్యం న్యూస్ ) :**
విత్తనాలను అధిక ధరలకు అమ్మితే ఫర్టిలైజర్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హెచ్చరించారు. మంగళవారం నర్సంపేట పట్టణంలోని పరమేశ్వర వితత్తన విక్రయ దుకాణం,





ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, రసీదు పుస్తకాలు, ధరల పట్టిక, తూకం యంత్రం, విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. గీసుగొండలో మండల కేంద్రంలోని రాశి సీడ్స్ కంపెనీ గోడౌన్ ను తనిఖీ చేసి గోడౌన్ స్టోరేజ్ పాయింట్ నుండి ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలకు పంపిణీ ప్రక్రియ ను స్టాక్, రసీదులు, బిల్లులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, సంబంధిత కంపెనీ పేరుతో రసీదు తప్పనిసరిగా రైతులకు అందించాలని ఆదేశించారు. కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. జిల్లావ్యాప్తంగా నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీసు, వ్యవసాయ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంలను నియమించి నిత్యం విత్తనాల దుకాణాలపై నిఘా పెట్టి తరచుగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ ధరలకు అమ్మితే షాపు లైసెన్స్ రద్దుచేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఏడీఏ దామోదర్, వ్యవసాయ అధికారి కృష్ణ తదితరులు ఉన్నారు.

## మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :
జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచన మేరకు... మంగళవారం రోజున జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జవహర్లాల్



నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాల పూలమాల ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ గారు దేశానికి చేసిన సేవలను గుర్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గంగం నర్సిరెడ్డి, జనగామ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీలత, మహమ్మద్ జోయల్,జనగామ మండల ప్రధాన కార్యదర్శి గాదె అనిల్,మైనార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్ , మహ్మద్ సలీం, వికలాంగుల సంఘం నాయకులు మేకల సమ్మయ్య,జనగామ పట్టణం జనగామ పట్టణంలోని వివిధ వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్,ఉప్పు ఉపేందర్, ఆరేళ్ల విజయకుమార్, కడారు ప్రవీణ్ కుమార్, మిద్దెపాక స్టాలిన్, గాదెపాక ప్రసాద్, మహమ్మద్ ఆజాం, మల్లోజు గిరిబాబు, మహమ్మద్ కమాలుద్దీన్, నోముల సోమయ్య, మంతపురి ప్రకాష్, జనగామ మండల నాయకులు బక్క శ్రీనివాస్, జనగాం పట్టణ నాయకులు మోర్తాల ప్రభాకర్, నోముల రాజు, బైరగోని రఘు, జిల్లెల్ల విక్రం, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆదేశాలతో బోర్వెల్ అందుబాటులోకి

మల్కాజిగిరి మే 27 (సాక్ష్యం న్యూస్)
మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ లోని యాదవ్ నగర్ ఎస్.బి.ఐ. బ్యాంకు సమీపంలో గల బోర్వెల్



పంప్ సెట్ (రిపేరు)మొరహించడంతో బోరులో నీరు రాకపోవడంతో స్థానిక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి ఫోను ద్వారా స్థానికులు తెలియజేయడంతో వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక బి. ఆర్. ఎస్. పార్టీ సీనియర్ నాయకులు జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్ పర్యవేక్షణలో బోర్వెల్ రిపేర్ చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. స్థానిక కాలనీవాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కళ్యాణ లక్ష్మి పథకాన్ని కేసిఆర్ మొదలు పెట్టారు

జనగామ జిల్లా బ్యూరో
సాక్ష్యం న్యూస్ మే 27:
గత పదేళ్లలో దారిదాపుగా 12లక్షల మందికి అందచేశాం.నిరంతరం పేదల కోసం కొట్లాడుతాను.అది నా భాద్యత మద్దూర్ లో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మద్దూర్ కళ్యాణ లక్ష్మి పథకాన్ని కేసిఆర్ మొదలు పెట్టారు..ఈ ప్రభుత్వం కొనసాగిస్తుంది..గత పదేళ్లలో దారిదాపుగా 12లక్షల మంది లబ్ధిదారులకు చెక్కులను అందచేశామని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మద్దూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దూర్ మండలం సంబందించిన 21మంది లబ్ధిదారుల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. పల్లా మాట్లాడుతూ.తెలంగాణ సాయుధ పోరాటం నుంచి ఈనాటి వరకు కష్టాలు లేకుండా ఉండేలా కొట్లాడిన ప్రాంతం మద్దూర్.మద్దూర్ లో సరైన రోడ్లు, సౌకర్యాలు లేకపోవడంతో సంబందింత మంత్రి సీతక్క ని రిక్వెస్ట్ చేసా..తమరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆనాడు కెసిఆర్ తమ నియోజకవర్గం ఎలా నిధులు ఇచ్చారో మాకు కూడా అలానే కచ్చితంగా నిధులు ఇవ్వాలని కోరాను.ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యే గా వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి నాకు తప్పకుండా నిధులు ఇవ్వాలి. అందులో మొట్టమొదటి సారిగా మద్దూర్ మండలంకు ఇవ్వాలని విజ్ఞప్తి చేసాను.ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేసేలా చర్యలు తీసు కోవాలి..కళ్యాణి లక్ష్మితో పాటు తులా బంగారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. కళ్యాణలక్ష్మి పథకం కెసిఆర్ మొదలు పెట్టారు..ఈ ప్రభుత్వం కొనసాగిస్తుంది.పెళ్లి చేయలేక చాలా కుటుంబాలు ఆర్థిక పరిస్థితిలతో ఇబ్బంది పడుతున్నారని ఆలోచనతో సీఎం కెసిఆర్ మన రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా మొదలు పెట్టారు. టిగల్ చెరువులు నింపేందుకు కార్యక్రమం చేపట్టాం.తరిగొప్పుల దగ్గర నుంచి గండి రామారం ద్వారా పైప్ లైన్ ద్వారా



కూటిగల్ వస్తుంది. ఈ సీజన్ లో నీరు వచ్చేటట్టు ప్రయత్నం చేస్తున్నాను. గండి రామారం నుంచి కట్కూర్ కు పోయే పైప్ లైన్ నుంచి తరిగోప్పుల మండలంలోని 15 గ్రామాలకు కాకుండా మద్దూర్ లో కూటిగల్ చెరువు నింపడానికి ఆనాడు కెసిఆర్ తీసుకోచ్చిన పనులను ఈ ప్రభుత్వం కొనసాగిస్తుంది.గ్రామాల్లో అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేలా చర్యలు చేపడుతున్నాం. గ్రామాల్లో ఏమి ఇబ్బంది ఉన్న ప్రభుత్వం హాస్పిటల్ కు వెళ్ళండి.. వీద్యం విషయంలో ప్రభుత్వ ప్రభుత్వ హాస్పిటల్ కాకుండా నీలిమ హాస్పిటల్ సేవలు కూడా ఉపయోగించుకోండి. రాష్ట్రంలోనే అత్యధికంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి చేసింది జనగామ నియోజకవర్గమే.నీలిమ హాస్పిటల్ ద్వారా డిసెంబర్2023 ఇప్పటి వరకు వేలాది మందికి వైద్యం అందిస్తున్నాం. పేద ప్రజల కోసం నిరంతరం కొట్లాడుతాను.. అనంతరం మద్దూర్ అభివృద్ధి కి, ఏమైనా వ్యక్తి గత పనులు కూడా చేసి పెడతానని భరోసా ఇచ్చారు.

## ధాన్యం దిగుమతిలో మిల్లర్ల జాప్యం

### జాతీయ రహదారిపై రైతుల రాస్తారోకో

ఖానాపురం, మే27 (సాక్ష్యం న్యూస్ ): అధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వ





అలసత్వంతో ధాన్యం దిగుమతిలో రోజుల తరబడి మిల్లర్లు జాప్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీఆర్ ఎస్ నాయకులు ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ,మాజీ మార్కెట్ ఛైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ లు విమర్శించారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలోని శ్రీనివాస బాయిల్డ్ రైస్ మిల్ వద్ద జాతీయ రహదారిపై మంగళవారం బీఆర్ ఎస్ అద్వర్యంలో రైతులు నిర్వహించిన రాస్తారోకోకు బీఆర్ ఎస్ మండల కమిటి సంఘీభావం తెలిపింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం దిగుమతులు విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా అలసత్వం వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రైతులు పండించిన ధాన్యం కటింగ్ పై ఉన్న శ్రద్ధ దిగుమతుల విషయంలో ప్రభుత్వానికి లేదా అని మండిపడ్డారు. ధాన్యం దిగుమతుల విషయంలో ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారన్నారు. రైతులు ఆరిగోస పడుతుంటే స్థానిక అధికార పార్టీ నాయకులు ఏం చేస్తున్నారని, కనీసం మండలంలో ఉన్న గోదాములు ఇప్పించలేని చేతకానితనంలో అధికార పార్టీ నాయకులు ఉన్నారని విమర్శించారు. తేమ,తాలు పేరుతో రైతుల ధాన్యాన్ని కట్టింగ్ పేరుతో మిల్లర్లతో అధికార పార్టీ నాయకులు కుమ్మకై సిండికేట్ గా మారి రైతులను నిలువుగా దోచుకుంటున్నారని ఆరోపించారు. మిల్లర్ల వద్ద రైతుల ధాన్యాన్ని కటింగ్ లేకుండా చూడాల్సిన బాధ్యత పూర్తిగా అధికారులేదని, దీనికి అధికారులే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. తక్షణమే సివిల్ సప్లై అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు వచ్చి ధాన్యం దిగుమతుల విషయంలో శ్రీనివాస మిల్లుకు ధాన్యం నిలువ చేసుకోవడానికి అదనపు గోదాం ఇప్పించాలని బీఆర్ ఎస్ నాయకులు ,రైతులు రహదారిపై భీష్మించి కూర్చోవడంతో వాహనాలు భారీ సంఖ్యలో నిలిచిపోయాయి. రెవిన్యూ అధికారులు డిటీ రేణుక, ఏఎస్ ఓ సుగుణ ,ఆర్ ఐ స్వామి, గోవర్ధన్ , ఎస్ ఐ రఘుపతి పోలీస్ బృందం అక్కడకు చేరుకుని రాస్తారోకో ను విరమింపజేశారు. ఉన్నాతాధికారులతో మాట్లాడి శ్రీనివాస బాయిల్డ్ రైస్ మిల్ కు మంగళవారిపేటలోని ప్రయివేటు గోదాం ను అలాట్మెంట్ జారీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు అండగా నిలబడి మద్దతు తెలిపి రైతుల ధాన్యం దిగుమతులకు గోదాం ఇప్పించుటకు కృషిచేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వల్లెపు సోమయ్య, గుగులోతు సుమన్ సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ , ఖానాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ ,తేజావత్ బాలు నాయక్ ,రైతులు బోదాసు యాకయ్య గౌడుగు నాగరాజు తేజావత్ ఈర్యానాయక్ ,ఆబోతు కుమారస్వామి, దున్నపోతుల ఎల్ల స్వామి, బోదాసు వెంకన్న, బానోత్ భీమా నాయక్ ,పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించడానికే ప్రభుత్వ రుణాలు

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**ఖానాపురం మే27 (సాక్ష్యం న్యూస్ ) :**
మహిళ పొదుపు సంఘాల సభ్యులు రుణాలను సద్వినియోగపర్చుకుని ఆర్థిక పరిపుష్టి సాదించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా ఖానాపురంలోని చైతన్య మండల సమాఖ్య 16వ మహజన సభ పోలోజు కవిత అధ్యక్షతన మంగళవారం ఖానాపురం రైతు వేదికలో జరిగింది. ముఖ్యఅతిథిగా హజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చైతన్య మండల సమైఖ్య సభ్యులకు రూ 10కోట్ల 20లక్షల బ్యాంకు లింకేజీ రుణాల చెక్ ను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధన్యతగా భావించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పావలా వడ్డీతో రుణాలు





అందించడం ప్రారంభించి మహిళల ఆర్థికాభివృద్ధికి నాంది పలికిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేన్నారు. మహిళలు స్వశక్తితో ఎదగడానికి ప్రభుత్వం పావల వడ్డీరుణాలను అందిస్తోందన్నారు. మహిళలు ఆర్థికా అభివృద్ధి సాదిస్తే ఆకుటుంబం ఆర్థికంగా బాగుంటుందన్నారు. మహిళలను ఆర్థికాభివృద్ధికి ప్రోత్సహించడానికి సంఘాలచే బస్సులు ,పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మహిళలు తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉ పయోగించుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ , వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి ,ఐపి ఎపీఎం వేణుగోపాల్ , డిపిఎం అనిత , ఎపీడి రేణుకాదేవి ,చైతన్య మండల సమైక్య అధ్యక్షులు పోలోజు కవిత ,కోశాధికారి పరిటాల కృష్ణకుమారి, కార్యదర్శి బండి జ్యోతి ,ఏపీఎం కందిక సుధాకర్ ,ఎంపీడీవో సునీల్ కుమార్ ,సిబ్బంది సీసీలు బొమ్మిడి కరుణ, ఎండి నూర్జీస బేగం, నల్ల నరసయ్య, అకౌంటెంట్ బొమ్మగాని సంధ్య రాణి, కంప్యూటర్ ఆపరేటర్ ఏరుకొండ శ్రీను వివో ఏలు కరుణ శ్రీదేవి శ్రీలత సునీత పద్మ , మహిళ పొదుపు సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే వారిపై కేసులు పరిపాటిగా మారింది

హైదరాబాద్,మే27(సాక్ష్యం): ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్భంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారని ఆయన హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జాతీయ అంశాల మీద అనేకసార్లు స్పందించారు.. ఆదానీ బొగ్గు విషయంలో గానీ, ఢిల్లీ నిరసనలో మరణించిన ఉత్తర భారత రైతుల కుటుంబాలను ఆదుకున్నది కేసీఆర్ మాత్రమే.. ఈ తరంతో పాటు–, భవిష్యత్ తరాలకు ఇప్పుడున్న పరిస్థితులకన్నా మెరుగైన జీవనం లభించే విధంగా పాలకుల చర్యలు ఉండాలి.. లేకుంటే చరిత్రలో వారికి స్థానం ఉ ండదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వ వైఫల్యాలు అన్ని మీడియా సంస్థల వార్తలతోనే తేలిపోయింది. అయినప్పటికి ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు. యాసంగి కోతలు పూర్తయి వానాకాలం వచ్చినప్పటికి నెలల తరబడి కొనుగోళ్ల పక్రియ కొనసాగుతుంది. ధాన్యం కొనుగోళ్లలో అడ్డగోలుగా కోతలు విధిస్తున్నా రైతుల అభ్యంతరాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. మిల్లర్లను ప్రశ్నిస్తే దిక్కున్న చోట చెప్పుకోమం టున్నారు.. సీఎం ఆదేశాలను కూడా పట్టించుకోవడం లేదు అంటే అసలు పాలన మీద పట్టుందా..? ప్రశ్నించిన వారిని దబాయిస్తున్నారు.. వారి మీద కేసులు పెట్టి వేధిస్తున్నారు. ప్రభుత్వ నిర్భంధం ఇలాగే కొనసాగితే ప్రజలు తిప్పికొడతారు అని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ పాలనలో రైతులను వ్యవసాయం విషయంలో, పంటల సాగు విషయంలో ఇక్కడి వాతావరణ పరిస్థితులు వివరించి పంటల మార్పిడిని ప్రోత్సహించాం. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ వంటి పంటల సాగును ప్రోత్సహించాం. 60 లక్షల ఎకరాలలో వరి సాగు నుండి 20 లక్షల వరకు ఇతర పంటల వైపు మల్లాలని చైతన్యం చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో 35, 40 వేలు ఎకరాలలో ఉన్న ఆయిల్ పామ్ సాగును 2 లక్షల ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగును పెంచాం. వంట నూనెల కోసం దిగుమతుల మీద ఆధారపడకుండా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తే లక్ష కోట్ల వరకు ఆదా అవుతుందని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాం. ఈ దేశ విశాల ప్రయోజనాల కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అన్న అంశాలను కేంద్రానికి వివరించాం.

## మరో పోరాటానికి కమ్యూనిస్టులు సన్నిద్ధం కావాలి..!

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,
మే 27 (సాక్ష్యం న్యూస్):
స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న నేటికీ కార్మిక, కర్షక, విద్యార్థి యువజన సమస్యల తోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమస్యలు పరిష్కారం కాలేదని వాటి పరిష్కారానికి మరో పోరాటానికి కమ్యూనిస్టులు సన్నిద్ధం కావాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ పిలుపునిచ్చారు. మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలో జరుగుతున్న రాజకీయ శిక్షణ తరగతులాల్లో భాగంగా







మంగళవారం జాతీయ ఉద్యమ చరిత్ర–"తెలంగాణ సాయుధ పోరాటం"అంశంపై మూడో రోజు క్లాసును బోధించడానికి టీ సాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా అలవాల వీరయ్య వ్యవహరించగా, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తో కలిసి సాగర్ మాట్లాడుతూ మనకంటే వెనకాల స్వాతంత్రం వచ్చిన చైనా ఇవాళ ప్రపంచ దేశాలకు సవాలు చేస్తు అభివృద్ధిలో దూసుకుపోతుంటే మనం అమెరికాను చూసి భయపడుతున్నామన్నారు. ఈ దేశంలో కులం మతం ప్రాంతం మధ్య తేడాలను చూపుతో దేశ సంపద పెట్టుబడిదారులకు ధరదాస్తం చేస్తున్న పాలకులు అమెరికాకు అడుగులకు మడుగులొత్తుతున్నారని ఆరోపించారు. స్వతంత్ర ఉద్యమం కా నుండి అనేక ప్రజాసంఘాల పేరుతో ప్రజలకు సేవ చేస్తూ కమ్యూనిస్టు పార్టీలు ముందున్నాయన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచానికే ఒక మైలురాయిలుగా మిగిలిందన్నారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ పోరాటం లో వేలాదిమంది కమ్యూనిస్టులు బలిదానమయ్యారని. లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచడం జరిగిందన్నారు. కానీ ఈరోజు ఆ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్ బిజెపి సంస్థలు ఆ పోరాటానికి మేమే నిజమైన వారసులమని చెప్పుకోవడం సిగ్గు సెట్ అన్నారు. ఆ పోరాటం జరిగినాడు ఆర్ఎస్ఎస్ బిజెపి పార్టీలు అడ్రస్ లేవని ఎద్దేవా చేశారు. ఈ దేశంలో ఆర్థిక సామాజిక రాజకీయ సమస్యలు పరిష్కారం అవ్వటానికి కమ్యూనిస్టు పోరాటాలే ఏకైక మార్గమని రానున్న కాలంలో కమ్యూనిస్టు కార్యకర్తలు ఈ పోరాటంలో ముందుండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునుగంటి రాజన్న, సుర్న పు సోమయ్య, కుంట ఉపేందర్, కందనూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, నాయకులు బాణాల రాజన్న, దుండి వీరన్న, జిన్న లచ్చయ్య, బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్, కొండ ఉ ప్పలయ్య, దొంతు మమత, తదితరులు ఉన్నారు.

## పేదలకు అండగా నిలిచింది తెలుగుదేశమే

### తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ టిడిపి

### భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదించిన లోకేశ్

కడప,మే27(సాక్ష్యం): పేదలకు కడుపు నిండా భోజనం పెట్టిన పార్టీ తెలుగుదేశం అని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. కడపలో నిర్వహించిన మహానాడులో ఆయన మాట్లాడారు. తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ తెదేపా అని అన్నారు. మనకు ప్రతిపక్షం కొత్తకాదు.. అధికారం కొత్త కాదు. భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నా. అవి 1. తెలుగుజాతి విశ్వఖ్యాతి, 2. యువగళం, 3. స్త్రీశక్తి, 4. పేదల సేవల్లో సోషల్ రీఇంజినీరింగ్, 5. అన్నదాతకు అండగా, 6. కార్యకర్తలే అధినేత. అన్ని రంగాల్లో మన తెలుగువారు ప్రపంచంలోనే ముందుండాలి. పని చేసేవారిని ప్రోత్సహిస్తాం.
ఎత్తిన పసుపు జెండా దించకుండా కార్యకర్తలు పార్టీకి కాపలా కాశారు. అందుకు ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నానని అన్నారు. . ఎన్టీఆర్.. పార్టీ పెట్టిన ముహూర్త బలం చాలా గట్టిది. తెలుగు వాళ్లు ఎక్కడ ఇబ్బంది పడినా స్పందించేది మన పార్టీనే. ప్రజలకు మరింత దగ్గరయ్యేందుకు ఎప్పటికప్పుడు నేతలు, కార్యకర్తలు కష్టపడాల్సిందే. ప్రణాళికలు సిద్ధం చేసి.. మహానాడులో చర్చించి నిర్ణయాలు తీసుకుందాం. తెలుగువారి ఆత్మగౌరవం పార్టీ సిద్ధాంతం అని లోకేశ్ తెలిపారు. పేదరికం లేని సమాజం టీడీపీ లక్ష్యం అని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో కూడా మార్పు రావాలని, మహానాడు వేదికగా మరో 40 సంవత్సరాలు పార్టీ నడపడానికి కావలసిన అంశాలపై చర్చించాలన్నారు. 58 మంది మొదటిసారిగా గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మంది కొత్త ఉపాధ్యాయులు రాబోతున్నారు. గత ప్రభుత్వంలో అసెంబ్లీ సాక్షిగా తల్లులను అవమానించారు. సొంత తల్లి చెల్లిని మెడపెట్టి గెంటేశారు. అర్థమైందా రాజా అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. టీడీపీకి ప్రతిపక్షం కొత్తకాదు.. అధికారం కొత్తకాదు' అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నా అని మంత్రి తెలిపారు.

## మహానాడు పేరు అంటేనే తెలుగుదేశం

### ఈ వేడుక విజయవంతం కావాలి

### ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్

అమరావతి,మే27(సాక్ష్యం): తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు ఒక చారిత్రక రాజకీయ వేడుక అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. మహానాడు... ఈ పదం విన్నా, చదివినా వెంటనే గుర్తుకు వచ్చేది 'తెలుగుదేశం' పార్టీనే అని.. అంతలా తెలుగువారి గుండెల్లో స్థిరపడి పోయిందని ప్రతి ఏటా జరిగే మహానాడు వేడుక అని ఉద్ఘాటించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. రాయలసీమ గడ్డపై... కడపలో అంగరంగ వైభవంగా జరిగే మహానాడు చారిత్రక రాజకీయ పండుగ అని వెల్లడించారు. ఈ శుభవేళ తన పక్షాన, జనసేన పార్టీ పక్షాన తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌లకి పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులుగా సేవలు అందిస్తున్న పల్లా శ్రీనివాస్, బక్కని నరసింహులకు శుభాభినందనలు తెలిపారు. ప్రజాసేవ, ప్రజా ప్రయోజనమే పరమావధిగా జరుగుతున్న ఈ మూడు రోజుల వేడుకలో చర్చించనున్న ఆరు అంశాలు ప్రశంసనీయంగా ఉన్నాయని కొనియాడారు. కార్యకర్తే అధినేత, యువగళం, స్త్రీ శక్తి, సామాజిక న్యాయం, పేదల ప్రగతి, అన్నదాతకు అండ వంటి అంశాలపై ఈ మహానాడులో చర్చించి అందుకు తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించడం అభినందనీయమని ప్రశంసించారు. పసుపు వర్ణంతో ముస్తాబైన మహానాడు ప్రాంగణం శోభాయమానంగా కనువిందు చేస్తోందని అన్నారు. ఈ వేడుక విజయవంతంగా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## వైసిపి హయాంలో పారిశ్రామిక వేత్తలకు అవమానం

### మహానాడు వేదికగా మంత్రి టిజి భరత్ విమర్శలు

కడప,మే27(సాక్ష్యం): గత వైసీపీ హయాంలో పారిశ్రామిక వేత్తలను ఘోరంగా అవమానించారని ఏపీ మంత్రి టీజీ భరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో టెక్స్‌టైల్స్ పాలసీ ఇచ్చి గైడ్ లైన్స్ ఎందకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గైడ్‌లైన్స్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చామని అన్నారు. కడపలో జరుగుతున్న మహానాడులో మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి టీజీ భరత్ మాట్లాడారు. గత ప్రభుత్వ విధానాలతో పారిశ్రామిక వేత్తలు ఎంత బాధపడ్డారో అందరికీ తెలుసునని చెప్పారు. ఏపీలో పెట్టు-బడులు పెట్టవద్దని ఫారెన్ కంపెనీలు ఏపీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాయని.. ఆ విధంగా గత వైసీపీ ప్రభుత్వ పాలన సాగిందని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వాతంత్యం÷-ర వచ్చిందని కొందరు పారిశ్రామిక వేత్తలు తనతో చెప్పారని పేర్కొన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ కంపెనీలకు చెందిన పారిశ్రామిక వేత్తలు వస్తే మనం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లి స్వాగతిస్తున్నామని మంత్రి టీ-జీ భరత్ వెల్లడించారు. ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డుని వైసీపీ హయాంలో 10 మందికే పరిమితం చేశారని... 2014-19 టీ-డీపీ హయాంలో 60 మందితో పనిచేశామని గుర్తుచేశారు. నేడు దాదాపు 50 మంది పనిచేస్తున్నారని తెలిపారు. మన ప్రభుత్వ విధానాలు ప్రమోట్ చేయడంలో ఈ బోర్డు పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఇప్పుడు కూడా ఒక బోర్డు జపాన్‌లో పర్యటిస్తోందని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కంపెనీలకు అన్ని పాలసీలు, గైడ్‌లైన్స్ తీసుకొచ్చామని ఉద్ఘాటించారు. సీఎం చంద్రబాబు ఎప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి చెబుతారని తెలిపారు మంత్రి టీ-జీ భరత్.

## అధికారిక కార్యక్రమంగా ఎన్టీఆర్ జయంతి

### ఉత్తర్వులు జారీచేసిన ఎపి ప్రభుత్వం

అమరావతి,మే27(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. అధికారికంగా ఎన్టీఆర్ జయంతి వేడుకులను జరపాలని ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. ఇక నుండి ప్రతీ సంవత్సరం మే 28 తేదీన ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకగా నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది ఏపీ ప్రభుత్వం... అన్ని ప్రభుత్వ శాఖల విభాగాధిపతులకు, అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ప్రతి సంవత్సరం మే 28వ తేదీన ఈ వేడుకలు నిర్వహించాలని చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఉత్తర్వులు ఇచ్చారు.. సచివాలయంలోని అన్ని విభాగాలు, అన్ని విభాగాధిపతులు, రాష్ట్రంలోని అన్ని కలెక్టర్లు, జిల్లా మేజిస్ట్రేట్లు్ల- అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని పేర్కొంది ప్రభుత్వం.. ఓవైపు కడప వేదికగా టీ-డీపీ మహానాడు జరుగుతోంది.. ఈ పసుపు పండగ వేదికగా ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించనున్నారు.. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు జరగనున్నాయి.. ఇక, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించే విషయం విదితమే..

## డిప్యూటి సిఎం ఆదేశాలతో కదలిక

కాకినాడ,మే27(సాక్ష్యం): డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది.సినిమాహాళ్లలో తనిఖీలు మొదలయ్యాయి. ముఖ్యంగా తినుబండారాల రేట్లపై అధికారులు ఆరా తీసారు. ఆర్డీవో, ఎమ్మార్వో, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కాకినాడ సినిమారోడ్డులో చాణక్య, చంద్రగుప్త థియేటర్లలో తనిఖీలు నిర్వహించారు. పెద్దపూడి, కాజులూరు, తాళ్లరేవు, కరప, కాకినాడ, కాకినాడ రూరల్ ఎమ్మార్వోలు తనిఖీల్లో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సినిమాహాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ (శూశ ఔశశా) స్పష్టం చేసిన విషయం తెలిసిందే. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్.. సినిమాలు హాళ్ల బంద్ ప్రకటన, ఈ క్రమంలో తమ శాఖ ద్వారా చేపట్టిన చర్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

# అక్రమార్కులను కఠినంగా శిక్షిస్తాం

- నేరస్థులు ఎక్కడున్నా వదిలి పెట్టం
- ఆసల్యమైనా శిక్ష నుంచి తప్పించుకోలేరు
- మహిళా సాధికారతకుప్రత్యేక కృషి
- నిజాయితీ రాజకీయాలే తెలుగుదేశం ఆస్తి
- ఏపార్టీలో అయినా టిడిపి వర్సిటీ విద్యార్థులే
- అవినీతికి పెద్దనోట్లే అడ్డంకి
- రూ.500 నోట్లను రద్దుచేయాలి
- డిజిటల్ లావాదేవీలకు మార్చాలి
- అప్పడే దేశంలో అవినీతి తగ్గుతుంది
- మహానాడు వేదికగా చంద్రబాబు
- కడపలో అట్టహాసంగా టిడిపి మహానాడు
- జెండా ఆవిష్కరించి ప్రారంభించిన చంద్రబాబు



కడప,మే27(సాక్ష్యం): అధికారం చేపట్టిన తొలి ఏడాదిలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కడపలో అట్టహాసంగా ప్రారంభమైంది. కడప అంతటా పసుపుమయమయ్యింది. మూడురోజుల పాటు జరిగే మహానాడుకు టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేశ్‌తో పాటు, మంత్రులు అచ్చెన్నాయుడు, కేశవ్, అనిత తదితర నేతలుమాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. చంద్రబాబు ఫొటో ప్రదర్శన, రక్తదాన శిబిరాల్ని ప్రారంభించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి , పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారని, తప్పు చేసిన వారిని ఉపేక్షించేది లేదని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఏపీలో నేరస్తులకు చోటు లేదని, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తామన్నారు. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం అని, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ అవినీతి, అక్రమాలపై రాజీలేని పోరాటం చేశాం అని.. అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చిందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. మూడు రోజుల పాటు మహానాడులో సీఎం చంద్రబాబు మాట్లాడారు.ఈ రాష్ట్ర దశ దిశా మార్చే కార్యక్రమాలు చేపడతాం. తండ్రి ఆస్తిలో బాలికలకు హక్కు దగ్గర నుంచి డ్వాక్రా సంఘాల సాధికారత వరకు మహిళలకు పెద్దపీట వేశాం. రాజకీయ పాఠశాలలో నేను కూడా నిత్య విద్యార్థినే. నేను ఒక సైనికుడిని, నిరంతరం పోరాటం చేస్తా. మీరు, నేను కలిస్తే ఆకాశమే హద్దుగా పనిచేయ గలుగుతాం. తెలుగుదేశం పార్టీ నీతి నిజాయితీతో రాజకీయాలు చేస్తుంది. ప్రతిపక్షంలో



అవినీతిపై పోరాటం చేశాం. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఏ పార్టీలో చూసినా టీడీపీ పార్టీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులే ఉన్నారు. కేంద్రంలో మన రాష్ట్ర పరపతి పెరిగింది. దేశంలోనే అన్ని పార్టీలు మనల్ని చూసి బీసీలను గుర్తించేలా వచ్చారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలలో టీడీపీ కీలక పాత్ర పోషించింది. కడపలో జరుగుతున్న ఈ మహానాడు ఒక చరిత్రను తిరగరాస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. జల హారతి ద్వారా ప్రతి ఎకరాకు నీరు ఇవ్వడం కోసమే నదులు అనుసంధానం చేపట్టాం. హైటెక్ సిటీతో హైదరాబాదులో ఆనాడు నేను ఐటీని ప్రారంభించాను. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీకి ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తాం. విజన్ ఆంధ్రతో 2047లో తీసుకొస్తాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీనే మన విధానం. 2047కు పేదరికం లేకుండా చేస్తాం. ఆర్థిక అసమానతలు తొలగించి అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలన్నదే నా ధ్యేయం. అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తాం. టీ-డపీ అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చింది. ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై మనం చేసిన ఉద్యమం దేశవ్యాప్తంగా సంచలనం. వైసీపీ ప్రభుత్వంలో స్కామ్ లెక్కలు లెక్క పెడుతున్నాం. అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారు. తప్పు చేసిన వారిని ఉపేక్షించేదే లేదు. ఏపీలో నేరస్తులకు చోటు లేదు, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తాం. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదు' అని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్నినిలబెడుతున్నాం. ప్రజల్లో అలజడి పోయింది, అశాంతి పోయింది. కూటమి ప్రభుత్వంతో మనశ్శాంతి వచ్చింది. 64 లక్షల మందికి పెన్షన్లు పెంచాం. దీపం పథకంతో కోటి మందికి లబ్ధి చేకూర్చాం. అర్చకులు, ఇమాములు, మౌజన్‌లకు గౌరవ వేతనాలు పెంచాం. పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంచి పెట్టు-డులు తెస్తున్నాం. 76 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. 4 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.

10 లక్షల కోట్లు- వారసత్వ అప్పు ఉంది. పాఠశాలలు ప్రారంభించే లోపు తల్లికి వందనం ఇస్తాం. రైతుకు న్యాయం చేయడానికి టీడీపీ సిద్ధంగా ఉంది. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం అని సీఎం చెప్పుకొచ్చారు. భారతదేశంలో మళ్లీ పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని ప్రధాని నరేంద్ర మోడీని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. పెద్ద నోట్ల రద్దుతో దేశంలో అవినీతి తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం చలామణిలో ఉన్న రూ.500 నోట్లను కూడా రద్దు చేసి.. ఆర్థిక లావాదేవీలను డిజిటల్‌లోకి పూర్తిగా మారిస్తేనే అవినీతిని రూపుమాప వచ్చన్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో వాట్సప్ గవర్నర్స్ తీసుకొచ్చాం అని, ఇది ఒక గేమ్ చేంజర్ అని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం అని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తికి ఈ రాష్ట్రంలో భద్రత కల్పిస్తాం అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కడపలో నిర్వహిస్తున్న టీడీపీ మహానాడు 2025లో సీఎం ప్రసంగించారు. అన్నదాతకు రూ.20,000 ఇస్తున్నాం. మూడు విడతలుగా రైతుల అకౌంట్లో నగదు జమ చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు శుభవార్త చెబుతూ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. ప్రతి వ్యక్తికి ఈ రాష్ట్రంలో భద్రత కల్పిస్తాం. ప్రభుత్వ పనితీరు పైన కూడా ఎప్పటికప్పుడు ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపడతాం. పనిచేయని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. దేశంలో పెద్ద నోట్లు రద్దు చేయండని, డిజిటల్ కరెన్సీ తేవాలని ప్రధాని నరేంద్ర మోడీని కోరా. అన్ని పెద్ద పెద్ద నోట్లు రద్దు చేయాలి, అప్పుడే ఈ దేశంలో పూర్తిగా అవినీతి నశిస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతి పూర్తి చేస్తాం. రాయలసీమ సమగ్ర అభివృద్ధి నా బాధ్యత. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో ఫ్యాక్షన్‌ను అంతం చేశాం. పోయిన ఐదు సంవత్సరాలలో ఇరిగేషన్ కోసం ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. హంద్రీనీవా కాలవ పనులు ఏడదిలో పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం. కడపలో కొప్పర్తి, కర్నూలులో ఓర్వకల్‌ను పారిశ్రామికవాడగా అభివృద్ధి చేస్తా. వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెడతా. దేశంలో ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్‌గా నిలిపేందుకు నిరంతరం పనిచేస్తాం' అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జెండా.. తెలుగు జాతికి అండ అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మహానాడు వేదికపై మంత్రి మాట్లాడుతూ.. తెలుగు ప్రజల కోసం, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం టీడీపీ కృషి చేస్తుందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకు తెలుగు దండు కదం తొక్కిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక మహానాడు ఈసారి కడపలో ఘనంగా జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నేత నారా లోకేష్ అని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎప్పుడూ అండగా ఉంటారన్నారు. వైసీపీ భూస్థాపితం అయిపోయిన పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. మద్యం, ఇసుక, మైనింగ్ కుంభకోణాలతో జగన్ అండ్ కో టీ-మ్ ప్రజా సంపద దోచుకుందని ఆరోపించారు. వస్తున్నా మీ కోసం అని నాడు చంద్రబాబు భరోసా ఇచ్చారని.. యువగళం పేరుతో తెలుగు ప్రజలకు నారా లోకేష్ అండగా నిలిచారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.అలుపెరగని శ్రామికుడు సీఎం చంద్రబాబు అని ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా నిలబడి పోరాడారని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంటే ఉన్నతస్థాయికి వెళ్లొచ్చని చెప్పారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. యువగళం ద్వారా పార్టీకి లోకేష్ కొత్త శక్తి ఇచ్చారన్నారు. చంద్రబాబు, లోకేష్‌ను చూసి క్రమశిక్షణ నేర్చుకోవాలని పల్లా శ్రీనివాస్ వెల్లడించారు. వైసీపీ పాలనలో పార్టీ అధ్యక్షుడి నుంచి కార్యకర్త వరకు అనేక ఇబ్బందులకు గురయ్యారని వివరించారు. వైసీపీ మాదిరిగా గాలికి పుట్టిన పార్టీ కాదని, తమది బడుగు, బలహీనవర్గాల నుంచి పుట్టిన పార్టీ టీడీపీ అని అన్నారు. ఈ పార్టీని ప్రజల నుంచి దూరం చేయాలన్నా ఎవరికీ సాధ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న టీడీపీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని, ప్రభుత్వం ఏర్పాటుతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని కనబరుస్తున్నారని తెలిపారు.అధికారం ఉన్నా.. లేకున్నా.. ప్రజల కోసమే టీడీపీ రాజకీయం చేస్తున్నదన్నారు.

## 99 రూపాయలకు ఎకరా ఇచ్చినట్లు రుజువు చేస్తావా

### చేస్తే వెంటనే రాజీనామా చేసి వెళ్లిపోతా

కడప,మే27(సాక్ష్యం): యూఆర్‌ఎస్‌ఏ కంపెనీకి ఎకరానికి 99 రూపాయలకు ఇచ్చామని నిరూపిస్తే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానంటూ మంత్రి లోకేశ్ ఛాలెంజ్ చేశారు. ఈ మేరకు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మంత్రి నారా లోకేష్ సవాల్ విసిరారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. టీసీఎస్‌కు 99 పైసలకు ఇచ్చామని.. టాప్ 100 ఐటీ కంపెనీల్లో ఎవరు వచ్చినా ఇలానే ఇస్తామని అన్నారు. జగన్ తీరు దొంగే దొంగ అన్నట్టు ఉందని వ్యాఖ్యలు చేశారు. జగన్ హయాంలో పరిశ్రమలను తరిమేశారని మండిపడ్డారు. లిక్కర్ కేసులో దర్యాప్తు పారదర్శకంగా సాగుతోందని మంత్రి అన్నారు. సీఎం పదవి పోయాక కూడా జగన్ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.రాబోయే ఐదు దశాబ్దాలు పార్టీ భవిష్యత్ బాగుండాలని.. అందుకనే సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టామని అన్నారు. లోకేష్ పార్టీలో ఒక భాగమే అని... ఆయనే పార్టీ కాదని అన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా చేస్తానని.. పార్టీ కార్యకర్తలు ఏ పదవి అడిగినా ఇస్తామని అన్నారు. సీనియర్లు, జూనియర్లు కలిసి పని చేయాలని.. అప్పుడే పార్టీ ముందుకు వెళుతుందని చెప్పుకొచ్చారు. కార్యకర్తల్లో కసి ఉందని... బాగా ఆక్టివ్‌గా ఉన్నారన్నారు. అధికారంలో ఉన్నామని.. అధికారంలోకి వచ్చాక అహం ఉండకూడదని అన్నారు. ఒక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేస్తామని.. మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఈ గ్రూప్ ఉంటుందని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి భేటీ అవుతారన్నారు. ఇందులో కార్యకర్తల సాధక బాధలు తెలుసుకుంటారని చెప్పారు. పార్టీలో ఎప్పుడు చర్చ అనేది ఉండాలని.. అప్పుడే పార్టీ వైబ్రెంట్‌గా ఉంటుందని అన్నారు. గడిచిన 11 నెలల్లో అన్ని ప్రాంతాలకు ప్రాజెక్టులు వచ్చాయన్నారు. రాయలసీమలో రెన్యువల్ పవర్‌ను తీసుకొచ్చామని తెలిపారు. సజ్జన్ జిందాల్ కడపలో స్టీల్ ఫ్యాక్టరీ పెట్టేందుకు ముందుకు వచ్చారని.. మరో 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తున్నారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. విశాఖలో 5లక్షల ఉద్యోగాలు కల్పిస్తే ఇక విశాఖ నగరాన్ని అందుకోలేమన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో చేస్తోందని వ్యాఖ్యానించారు. మద్యం కుంభకోణంలో జగన్ వైఖరి దొంగే.. దొంగ దొంగ అన్నట్టు-గా ఉందని ఎద్దేవా చేశారు.రాష్ట్రానికి ఇక పరిశ్రమలు వస్తాయే కానీ.. ఒక్కటి కూడా బయటకు పోదని స్పష్టం చేశారు. రాష్ట్రం



నుంచి పరిశ్రమలు పారిపోవటానికి ఏపీలో ఇప్పుడు వైకాపా ప్రభుత్వం లేదన్నారు. పార్టీ తనకు ఏ బాధ్యత అప్పగించినా నిర్వహిస్తానని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన అందరికీ పదవులు వస్తాయని, పదవులు రాలేదని నేతలు అలకబూనడం మానేయాలని హితవు పలికారు. తాను విద్యాశాఖ మంత్రి అయ్యాక ఏపీలో ఏ ఒక్క పాఠశాల కూడా మూసివేయలేదన్నారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని వైకాపా నేతలు కళ్లు తెరిచి చూడాలన్నారు.పార్టీ కార్యకర్తలు అందరికి ఒకేసారి న్యాయం చేయలేమని.. కానీ పార్టీ కోసం పని చేసిన చాలా మందికి పదవులు ఇచ్చామన్నారు. వన్ క్లాస్ వన్ టీచర్ పాఠశాలలు 9,800 పాఠశాలలు ఏర్పాటు- చేశామన్నారు. ఒక్క పాఠశాల కూడా మూయలేదన్నారు. ప్రధానితో రెండు గంటల సేపు కూర్చోవడం తన అదృష్టమని చెప్పుకొచ్చారు. 'నేను ప్రధానికి 20 ప్రశ్నలు వేశాను. ఆయన నాకు తండ్రిలా సమాధానం చెప్పారని అన్నారు. ప్రభుత్వానికి ఎంత సమయం కేటాయిస్తామో పార్టీకి కూడా అంత సమయం కేటాయిస్తామని వెల్లడించారు. ఈ సారి ప్రభుత్వం, పార్టీని రెండు బ్యాలెన్స్ చేస్తామని తెలిపారు. కుప్పంలో ఎనిమిది సార్లు చంద్రబాబు గెలిచారు కాబట్టి ఆయన మార్క్ డెవలప్‌మెంట్ కనిపిస్తుందన్నారు. ఇదిలావుంటే మహానాడు వేదికగా టీ-డీపీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కి కీలక బాధ్యతలు అప్పగిస్తారనే చర్చ సాగుతోంది.. మరోవైపు, లోకేష్‌ను డిప్యూటీ సీఎంను చేయాలనే అభిప్రాయం కూడా గతంలో గట్టిగానే వినిపించింది.. అయితే, ఇప్పుడు ముఖ్యమంత్రి పదవిపై మంత్రి నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.తదుపరి సీఎం మీరేగా అన్న మీడియా ప్రశ్నకు లోకేశ్ సమాధానమిస్తూ.. ముఖ్యమంత్రి పదవికి అంత తొందరేముందని ప్రశ్నించారు.. సీఎం చంద్రబాబు యంగ్ అండ్ డైనమిక్ నాయకులు.. ఆయన ఇంకా యువ నాయకుడే అని అభివర్ణించారు.. దేశానికి ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం చాలా అవసరం.. ప్రజలకు సేవ చేసేందుకు పదవితో సంబంధం లేదన్నారు. అధికారంలోకి వచ్చాం కాబట్టి అంతా బాగుందనే భావన సరికాదు.. క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్తేనే వాస్తవాలు తెలుస్తున్నాయన్నారు లోకేష్.. వీరయ్య చౌదరికి నివాళులర్పించేందుకు వెళ్తే పొగాకు రైతుల సమస్యలు తెలిశాయి. వెంటనే అధికారులను, మంత్రుల బృందాన్ని అప్రమత్తం చేశాం.. పార్టీకి నిరంతరం ఫీడ్‌బ్యాక్ అవసరం అనటానికి ఇదో ఉదాహరణగా పేర్కొన్నారు.. కింది స్థాయి అభిప్రాయాలపై నిరంతరం చర్చ జరగాలి.. పార్టీ బలంగా ఉండాలి.. సంస్థాగతంగా బాగుండాలని మీడియా చిట్‌చాట్‌లో పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం తెలుగుదేశం పార్టీ లక్ష్యం. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని కుటుంబాలకు సామాజిక సమన్యాయం చేయాలి. అందుకే ప్రతివారికి న్యాయం చేసేలా సోషల్ రీ ఇంజనీరింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు.. మనరాష్ట్రంలో బలమైన యువశక్తి ఉంది. వారికి సరైన అవకాశాలు ఇస్తే దూసుకుపోతారు. అన్నిరంగాల్లో వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే యువగళం లక్ష్యంగా పేర్కొన్నారు.

## డిజిటల్ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 500 సేవలు

### పారిశ్రామిక వేత్తలకు అవగాహన కల్పించాలి: కలెక్టర్

విజయవాడ,మే27(సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వం యాప్ ఆధారిత డిజిటల్ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు 500కు పైగా సేవలు అందిస్తోందని, ఇందులో అందుబాటులో ని పారిశ్రామిక సేవలపై పారిశ్రామికవేత్తలు, పారిశ్రామిక సంఘాలకు అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ- (డీఐఈపీసీ) సమావేశం వర్చువల్‌గా జరిగింది. ఈ సమావేశంలో పారిశ్రామిక విధానాల కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, పారిశ్రామిక అనుమతులు తదితరాలపై చర్చించారు. ఏప్రిల్ 1 నుంచి మే 26 వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పారిశ్రామిక అనుమతులకు సంబంధించి 824 దరఖాస్తులు స్వీకరించగా, ఇప్పటికే 762 దరఖాస్తులు ఆమోదం పొందాయని పరిశ్రమల శాఖ అధికారులు వివరించగా.. మిగిలిన దరఖాస్తులను కూడా నిర్దేశ గడువుకు ముందే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పారిశ్రామిక అభివృద్ధి విధానం,అందించే ప్రోత్సాహకాలపై స్క్రుటినీ కమిటీ- సమావేశాలు నిర్వహించగా 90 క్లెయిమ్‌లకు రూ. 4.13 కోట్లు మేర ప్రతిపాదనలు పంపగా.. వీటిపై తాజాగా చర్చించి డీఐఈపీసీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేగవంతమైన పారిశ్రామిక వృద్ధి లక్ష్యంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కొత్త పారిశ్రామిక అభివృద్ధి విధానం 4.0.. పారిశ్రామిక రంగం అపార అభివృద్ధికి చోదక శక్తిగా ఉందని, పరిశ్రమల ఏర్పాటు-కు అందుబాటు-లో ఉన్న వనరులపై ఔత్సాహికులకు అవగాహన కల్పించాలన్నారు. పారిశ్రామిక అనుమతులకు సంబంధించిన దరఖాస్తులను నిర్దేశ గడువు (ఎస్ఎల్ఏ)కు ముందే పరిష్కరించేందుకు కృషిచేయాలన్నారు. అదేవిధంగా ఏపీఐఐసీ నుంచి 13 రకాల సేవలను వాట్సాప్ గవర్నెన్స్‌తో అనుసంధానినంచడం జరిగిందని.. వీటిపై పారిశ్రామిక వర్గాలకు అవగాహన కల్పించాలన్నారు. పీఎంఈజీపీ ద్వారా ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటు-కు బ్యాంకుల నుంచి రుణ మంజూరు జరిగిన యూనిట్లు- త్వరితగతిన ప్రారంభమయ్యేలా చూడాలని, పీఎం విశ్వకర్మ దరఖాస్తులపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

## తొలిరోజు మహానాడు గ్రాండ్ సక్సెస్

### నేతలను అభినందించిన చంద్రబాబు

కడప,మే27(సాక్ష్యం): కడప జిల్లా వేదికగా తెలుగుదేశం మహానాడు పండుగ మూడురోజుల పాటు- ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని టీడీపీ శ్రేణులు మహానాడు వేడుకలో పాలుపంచుకున్నారు. కార్యకర్తలకు, నేతలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కడపలో టీడీపీ హై కమాండ్ భారీ ఏర్పాట్లు చేసింది. ఈక్రమంలో మంగళవారం నాడు నిర్వహించిన మహానాడు సూపర్ సక్సెస్ అయింది. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నేతలతో తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు భేటీ- అయ్యారు. తొలి రోజు మహానాడు జరిగిన తీరుపై సమీక్షించారు. మొదటి రోజు మహానాడు గ్రాండ్ సక్సెస్ అంటూ చంద్రబాబు కితాబిచ్చారు. కొందరు నేతలు అద్భుతంగా మాట్లాడారంటూ చంద్రబాబు అభినందనలు తెలిపారు. -టైమింగ్ పాటిస్తూనే చక్కగా మాట్లాడిన నేతలకు చంద్రబాబు అభినందనలు చెప్పారు. మహానాడు తొలి రోజున పక్కా -టైమింగ్ పాటించడంపై సమావేశంలో ప్రస్తావించారు. బుధవారం కూడా ఇదే తరహాలో సమయపాలన పాటిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు పేర్కొన్నారు.

## ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన నాగం వర్షిత్ రెడ్డి

– అండర్ పాస్‌లు ఏర్పాటు చేయాలి



**చిట్యాల మే 27(సాక్ష్యం న్యూస్)** చిట్యాల పట్టణంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు కొనసాగుతుండగా నల్లగొండ నుండి హైదరాబాద్ వెళ్తున్న నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి వెళుతుండగా కాసేపు ఆగి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ తో కలిసి వేగవంతంగా జరుగుతున్న పనుల ను చూసి అనంతరం అధికారులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ అండర్ పాస్ నిర్మాణం ఏర్పాటు చేయాలని తెలిపారు ఆయనకిచ్చిన హామీ ఏమైంది అధికారులు అడిగారు అండర్ పాస్ ఎలా ఏర్పాటు చేస్తారని ఇక్కడ చూస్తే శరవేగంగా ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయని మీరు పనులు కొనసాగిస్తూ మరి అండర్పాస్ బస్టాండ్ వద్ద ఎలా ఇస్తారు అని మాట్లాడడంతో అధికారులు ఆర్వో, పిడి మాట్లాడుతూ మేము కాంట్రాక్టర్లతో డిజైన్ మార్చే విషయం పై మాట్లాడడం జరుగుతున్నది రెండు మూడు రోజుల్లో డిజైన్ మార్చి పూర్తి వివరాలు మీకు తెలియజేస్తామని తప్పనిసరిగా రెండు అండర్ పాసులు ఇస్తామని అధికారులు తెలియజేయడం జరిగినది వివరాలు తెలుసుకున్న వారిలో చిట్యాల పట్టణా బిజెపి నాయకులు భానుక ఉదయ్, కందాటి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అండర్ పాసింగ్ సహకరించిన
## ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రికి కృతజ్ఞతలు: పోకల దేవదాస్



**చిట్యాల మే 27(సాక్ష్యం న్యూస్)బీ** చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై నిర్మిస్తున్న వంతెన ప్రజల ప్రయోజనార్థం కోసం అండర్ పాసింగ్ ఏర్పాటు చేయాలని ప్రజలు రాజకీయ నాయకులు వివిధ ప్రజా సంఘ నాయకులు ఎమ్మెల్యే వేముల వీరేశమును కోరగా వెనువెంటనే స్పందించి జిల్లా మంత్రి వెంకటరెడ్డి,భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగింది. జాతీయ రహదారిపై నిర్మాణం చేపడుతున్న వంతెన కు అండర్ పాసింగ్ ఏర్పాటుకు ఎన్ హెచ్ ఐ అధికారులకు 5% ఎక్సెస్ చేసే అవకాశం ఉంటుందని కాబట్టి త్వరలో అండర్ పాసింగ్ నిర్మాణం చేపడతామని తెలిపారు. ప్రజల అభ్యర్థన మేరకు అండర్ పాసింగ్ ఏర్పాటుకు సహకరించిన ఆర్ అండ్ బి సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి నల్గొండ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### అమావాస్య సందర్భంగా బగలాముఖి
## శక్తిపీఠం దేవాలయంలో హెరీమం ప్రత్యేక పూజలు

పబ్బ అంజయ్య రమాదేవి జ్ఞాపకార్థం!

– పబ్బ రమేష్ గుప్తా పబ్బమహేష్ గుప్తా ఆధ్వర్యంలో అన్నదానం







**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలో అత్యంత శక్తివంతమైన పీఠంలో ఒకటైన భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో అమావాస్య సందర్భంగా భగలాముఖి అమ్మవారి ఉపాసకులు శాస్త్రులవెంకటేశ్వర శర్మ బాగాలముఖి ట్రస్ట్ సభ్యుల సహకారంతో భగలాముఖిఅమ్మవారికి అభిషేకం హెరీమం, ప్రత్యేక పూజలు జరిగాయి. అమావాస్య కావడంతో ఉదయం నుండి భక్తులతో ప్రాంగణమంతా కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు పబ్బా అంజయ్య రమాదేవి జ్ఞాపకార్థం వారి కుమారులు పబ్బ రమేష్ గుప్తా సరూప రాణిపుణ్య దంపతులు మరియు మనుమడు పబ్బ మహేష్ గుప్త స్వాతి పుణ్య దంపతులు వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భగలాముఖిట్రస్ట్ సభ్యులు, మరియు స్థానిక మాజీసర్పంచ్ పత్రాలశ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు ముద్ద గల లక్ష్మి నరసయ్య, వంజరి కొండలు, ముదగల రాజు,, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తికి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి కృషికి ఫలితం

**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** పాలకుర్తి నియోజకవర్గానికి రూ. 200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలుతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు సాధించడంలో స్థానిక ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి కృషి ప్రధానంగా నిలిచింది..ఈ సందర్భంగా మంగళవారం రోజు మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి పాలకుర్తి విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి. పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందనున్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా మా నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉంది. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరులో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి రాష్ట్ర ప్రభుత్వానికి మా పాలకుర్తి నియోజకవర్గ ప్రజలతరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము, అని పేర్కొన్నారు. ఈ పాఠశాల ద్వారా గ్రామీణ విద్యార్థులు సైతం నాణ్యమైన విద్యను సులభంగా పొందగలగడం విశేషం. ఇది నియోజకవర్గ భవిష్యత్తు తరాల విద్యాభివృద్ధికి బలమైన పునాది కానుందని స్థానికులు అభిప్రాయపడ్డారు..ప్రాంత ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ ప్రాజెక్టుకు గట్టి స్వాగతం పలుకుతూ, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



Annexure

(G.O.Rt.No.96, School Education (Trg) Dept., dt:27.05.2025.)

| Sl. No | Name of the Constituency and District | Estimate Value Rs. in Crores |
|---|---|---|
| 1. | Alair, Yadadri Bhongiri district | 200.00 |
| 2. | Aswaraopeta (ST), Bhadradri Kothagudem District | 200.00 |
| 3. | Banswada, Nizamabad District | 200.00 |
| 4. | Bhandrachalam (ST), Bhadradri Kothagudem district | 200.00 |
| 5. | Bhongir, Yadrari Bhongiril district | 200.00 |
| 6. | Devarakonda (ST), Nalgonda district | 200.00 |
| 7. | Ibrahimpatnam, Rangareddy district | 200.00 |
| 8. | Khanapur (ST), Nirmal District | 200.00 |
| 9. | Mahabubabad (ST), Mahabubabad district | 200.00 |
| 10. | Mahabubnagar, Mahabubnagar district | 200.00 |
| 11. | Miryalaguda, Nalgonda District | 200.00 |
| 12. | Palakurthi, Jangaon District | 200.00 |
| 13. | Parigi, vikarabad District | 200.00 |
| 14. | Patancheru, Sangareddy district | 200.00 |
| 15. | Rajendranagar, Rangareddy District | 200.00 |
| 16. | Serilingampally, Rangareddy district | 200.00 |
| 17. | Vemulawada, Rajanna Sircilla District | 200.00 |
| 18. | Wardhanapet (SC), Warngal District | 200.00 |
| 19. | Warangal West, Hanumakonda District | 200.00 |
| 20. | Yellareddy, Kamareddy District | 200.00 |
| | | 4,000.00 |

Dr.YOGITA RANA
SECRETARY TO GOVERNMENT

GOVERNMENT OF TELANGANA
ABSTRACT

School Education Department – Administrative sanction for an amount of Rs.4,000.00 Crores (Rupees Four thousand Crores only) for construction of Young India Integrated Residential School (YIIRS) complex building in (20) Assembly constituencies - Orders – Issued.

SCHOOL EDUCATION (TRAINING) DEPARTMENT

G.O.Rt.No.96 Dated:27.05.2025.
Read the following:-

1. G.O.Rt.No.222, School Edn (Trg) Dept., dated: 21.11.2024.
2. G.O.Rt.No.4, School Edn (Trg) Dept., dated: 20.01.2025.
3. G.O.Rt.No.5, School Edn (Trg) Dept., dated: 20.01.2025.
4. G.O.Rt.No.6, School Edn (Trg) Dept., dated: 20.01.2025.
5. G.O.Rt.No.08, School Education(Trg) Dept.,dated: 24.01.2025.
6. G.O.Rt.No.09, School Education (Trg) Dept.dated: 24.01.2025.
7. G.O.Rt.No.56, School Edn (Trg) Dept., dated: 08.03.2025
8. The Managing Director, TGEWIDC, Hyderabad, Lr.No.3029/T4/CE/TGEWIDC/Young India/Hyd/2025, Dt:11.03.2025.

ORDER:

In the circumstances reported in the references 8th read above and after careful examination of the proposal of the Managing Director, Telangana Education & Welfare Infrastructure Development Corporation, Hyderabad, Government hereby accord administrative sanction for an amount of Rs.4,000.00 crores (Rupees Four thousand crores only) i.e. Rs.200.00 Crores (Rupees Two Hundred Crores only) each for construction of Young India Integrated Residential School (YIIRS) complex building in (20) Assembly Constituencies, as annexed to this G.O.

2. The Managing Director, Telangana Education & Welfare Infrastructure Development Corporation, Hyderabad shall take necessary action accordingly.

3. This order issues with the concurrence of Finance (EBS.IV) Dept., vide their U.O.No.30247875/36/A1/EBS.IV/SE/2025, dated:26.03.2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr.YOGITA RANA
SECRETARY TO GOVERNMENT

To
The Managing Director, TGEWIDC, Hyderabad.
Copy to:
The Secretary, Telangana Residential Educational Institutions Society, Nampally, Hyderabad.
The Director of Treasuries and Accounts, Hyderabad.
The Director Works and Accounts, Hyderabad(w.e)
The Accountant General, Telangana, Hyderabad.
The PS to Secy. to Hon'ble CM/Deputy C.M.
The PS to CS.
The PS to Secy (Edu.).
All members of Management Committee.
The Finance (EBS.IV) Department.
SF/SC.

// FORWARDED BY ORDER //

SECTION OFFICER

27 MAY 2025 OFFICE OF THE V.C & MANAGING DIRECTOR T.G.E.W.I.D.C. HYDERABAD

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే పద్మావతి



**కోదాడ మే 26 (సాక్ష్యం)** పేదప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సీఎం సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కోదాడ, అనంతగిరి మండలాల్లోని 157 మందికి మంజూరైన రూ.50.43 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. 24 మందికి మంజూరైన రూ.24.02 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. వరప్రసాద్ రెడ్డి, ఇర్లా సీతారాంరెడ్డి, సింగారెడ్డి హిమబిందు, నారపరెడ్డి, ముడియాల నాగిరెడ్డి, శెట్టి నాగప్రసాద్, కోటయ్య, జె రాము, రంజిత్, వజీర్, బి సత్యం, మౌలానా, ఖదీర్, అధికారులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులపై
## ఎమ్మెల్యే పద్మావతి సమీక్షలు



**కోదాడ మే 26 (సాక్ష్యం)** కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి మంగళవారం ఇందిరమ్మ ఇండ్లు %డ% సంక్షేమ పథకాలు అమలు పై ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్, హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పలు శాఖల అధికారులతో నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. తదుపరి కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని పరిశీలించారు. సంబంధిత ఉన్నతాధికారులు , మార్కెట్ కమిటీ పాలకవర్గం, ఇంజనీరింగ్ అధికారులతో మార్కెట్ కమిటీ లో కావలసిన వసతులు, నూతనంగా చేపట్టే నిర్మాణాలగురించి చర్చించారు.

### చిట్యాల మార్కెట్ కమిటీ
### ప్రమాణ స్వీకారానికి విచ్చేయుచున్న మంత్రులు

**చిట్యాల మే 27( సాక్ష్యం న్యూస్)బీ** నేడు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి, అలాగే నూతనంగా నిర్మించబడిన దుకాణ సముదాయాన్ని ప్రారంభించడానికి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సినిమా ఆటోగ్రఫీ రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం విచ్చేస్తున్నారని చిట్యాల వ్యవసాయక మార్కెట్ కమిటీ కార్యదర్శి జానయ్య ప్రకటనలో తెలిపారు.

### సీసీరోడ్డు పనులకు
## శంకుస్థాపన చేసిన కార్పొరేటర్



**అల్వాల్ సర్కిల్ మే 27 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని వెంకటాపురం లో 14 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు వెంకటాపురం 135 డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలనుసారం పూజా కార్యక్రమం నిర్వహించి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, ప్రకాష్ గౌడ్, విజయ్ శేఖర్, మోసిన్, మురళి గౌడ్, జమందర్, జేడీ నర్సింగ్, ఫరీద్, రాజేందర్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### కోస్గి బస్టాండ్‌లో ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు



**నారాయణపేట జిల్లా మే 27 (సాక్ష్యం న్యూస్)** నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు కోస్గి బస్టాండ్ లో దొంగతనాలు నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కోస్గి పోలీసు కానిస్టేబుల్ అంబయ్య గౌడ్ తెలిపారు. కోస్గి బస్టాండ్ లో ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, బస్టాండ్ లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని మరియు తమ విలువైన బంగారు వస్తువులను బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని మరియు అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## వరికి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి




**చిట్యాల మే 27( సాక్ష్యం న్యూస్)బీ** నల్గొండ జిల్లా, చిట్యాల మండలంలో సుంకేనపల్లి, ఆరెగూడెం, చిన్నకాపర్తి, శివనేనిగూడెం, ఉరుమడ్ల గ్రామాలలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులలో ఆయా గ్రామాల ఏఈఓ లతోపాటు మండల వ్యవసాయ అధికారి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సుంకెనపల్లి, ఆరెగూడెం గ్రామాలలో ఎంఎఓ రైతుల తో మాట్లాడుతూ వరి పంట సాగు చేస్తున్న రైతులు వర్షాభావ పరిస్థితులు, ఎండిపోయిన బోర్లచే దిగుబడులు రాక కష్టపడుతున్న తరుణంలో ప్రత్యామ్నాయ పంటల పై దృష్టి పెట్టాలని సూచించారు. రైతులు కంది జొన్న వేరుశనగ శనగ ఆముదము పొద్దుతిరుగుడు,తృణ ధాన్యాలు వంటి పంటలతో అధిక లాభాలు వస్తాయని,ఈ ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు వ్యవసాయ శాఖ అందుబాటులోకి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు(పీఎం కిసాన్) రైతు గుర్తింపు నెంబర్ ఉన్న రైతుకు మాత్రమే వస్తాయని పట్టాదారు పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు రైతు గుర్తింపు నెంబర్ ను పొందడానికి సంబంధిత ఏఈఓ సంప్రదించాలని సూచించారు. ఈ ంకార్యక్రమంలో ఏఈఓ లు వీణ కుమారి, కృష్ణకుమారి, వాసుదేవ్, మనీషా, శశాంక,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్ఆర్ యాప్‌ను ప్రభుత్వం విరమించుకోవాలి



**నారాయణఖేడ్ మే 27( సాక్ష్యం న్యూస్ )** కాంగ్రెస్ ప్రభుత్వం విలేజి సెక్రెటరీ వాళ్లకు తీసుకొచ్చిన డిఎస్ఆర్ యాప్ ను తొలగించాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో ఉ పతాహసిల్దార్ రాజు పటేల్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉ పాధ్యక్షులు కొతారి నర్సింలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో గ్రామ కార్యదర్శిలకు డిఎస్ఆర్ యాప్ తీసుకురావడం పేస్ రీడింగ్ తంబు గ్రామ పంచాయతీ కార్యాలయం కి వచ్చిన తర్వాతే ఇతర పనులు పెట్టుకోవాలని ఈ యాప్ తీసుకోవడం సరైనది కాదు అందులో భాగంగా ఇంటింటికి చెత్తకొలత తీసుకోవాలని చెప్పడం సరైనది కాదు ఇప్పటికే కారదర్శులు ఇతర పనుల వల్ల ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరగడం రేషన్ కార్డ్ ల కోసం ఎమ్మార్వో ఆఫీస్ తిరగడం ప్రభుత్వం ఇచ్చిన హౌసింగ్ వర్క్ ఉపాధి పని బ్యాంక్ పని శానిటేషన్ వాటర్ గ్రామపంచాయతీ వర్క్ నర్సరీ ఇంటి పన్నులు లాంటి అనేక పనులు ఇప్పటికే మీద వేసుకొని చేస్తున్న పరిస్థితి ఉంది ప్రభుత్వం కొత్తగా యాప్ తీసుకురావడంతో కార్యదర్శులపై పని భారం పెరుగుతుందని ప్రభుత్వం తీసుకొచ్చిన డి ఎస్ ఆర్ యాప్ ను వెంటనే విరమించుకోవాలని లేని ఎడల అన్ని ప్రజాసంఘాలను కూడగట్టుకొని వారికి మద్దతుగా ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాఘు స్వారాజ్ రమేష్ ఉన్నారు

### గతంలో కంటే ఈ సంవత్సరం అధిక మొత్తంలో
### 2. 75.392. మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు
## కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 27 మే** మంగళవారం మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు నిర్వహణపై ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 02 లక్షల 75 వేల 392 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 66,133 మంది రైతులకు 501 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. గత సంవత్సరం ఇదే సమయానికి రెండు లక్షల 48 వేల 374 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసి 57657 మంది రైతులకు 423.73 కోట్ల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది అన్నారు. గతంలో కంటే మెరుగ్గా జిల్లాలో కొనుగోలు ప్రక్రియ నిర్వహించినట్లు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అధైర్య పడవద్దని భరోసా కల్పించారు.క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి ధాన్యం కొనుగోలులో ఎటువంటి అసౌకర్యం కలవకుండా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఫర్టిలైజర్ షాప్లపై కలెక్టర్ అకస్మిక తనఖీ

– నాణ్యమైన విత్తనాలను సప్లై చేయడానికి చర్యలు చేపడతాం


– జిల్లాలో కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు – జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ మే 27 (సాక్ష్యం న్యూస్)** విత్తనాలు,ఎరువులు,క్రిమిసంహారక మందుల షాప్, ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,మంగళవారం ఆకస్మికంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఫెర్టిలైజర్ షాపును సందర్శించి తనిఖీ చేశారు. కాగా దుకాణంలో అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువులు, రైతులకు విక్రయిస్తున్న తీరును, రిజిస్టర్ నిర్వహణ దసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం. మోసపూరితంగా విత్తనాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో విత్తనాల సరఫరా, నాణ్యతపై నియంత్రణ కోసమై విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు, నిల్వల వివరాలు, నాణ్యత ప్రమాణాలు, ధరల పట్టికలు పరిశీలించారు. కచ్చితంగా ఈ పాస్ ద్వారానే విక్రయించాలని, ఎం ఆర్ పి ధరకే ఎరువులను విక్రయించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే, కల్తీ ఎరువులను సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు, ఎరువుల షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డిఏపి, తదితర పురుగుల మందులు ఫర్టిలైజర్స్ స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటైన్ చేయాలని, లేనిపక్షంలో సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అన్నారు, వ్యవసాయ అధికారుల నిబంధనలను తూచా తప్పకుండా దుకాణదారులు అమలు చేయాలని, మండల గ్రామస్థాయిలలో ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ లు నిరంతరం నిఘా, తనిఖీలు చేయడం జరుగుతుందని రైతులు ఎటువంటి సందేహాలకైనా స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ తదితరులు ఉ న్నారు.

# ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్‌లు కీలక పాత్ర పోషించాలి: సీఎం రేవంత్ రెడ్డి

- పేదలకు చుట్టంలా భూ భారతి చట్టం పని చేస్తుంది - ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలి
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి - మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా - జూన్ 3 నుండి జూన్ 20 వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి
- నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి - వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్ధం చేయాలి
- వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు - అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల పంట వివరాలు సమర్పించాలి







**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 27 మే** ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ తో కలిసి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ వీడియో కాన్ఫరెన్ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు.˘తంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికోట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు. వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళిక లలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని మండలలలో నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు. తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని , వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు.˘ప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హమాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు. భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, డి ఎం సివిల్ సప్లై సురేష్ రెడ్డి, అగ్రికల్చర్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

## రాజ్యాంగ చట్టాలను సమాజానికి అందజేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

– వనపర్తి జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి కలర్చన




**వనపర్తి ప్రతినిధి, మే 27 (సాక్ష్యం న్యూస్)** రాజ్యాంగ చట్టాలను సమాజానికి అందజేయడం లో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వనపర్తి జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.కలర్చన అన్నారు. రాబోయే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31 పురస్కరించుకొని వనపర్తి జిల్లా ఉర్దూ మీడియం పాఠశాలలో మంగళవారం వేసవి కాల బోధన అభ్యసన వృత్యంతర నైపుణ్య శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయుల కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.కలర్చన ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడారు. ఉపాధ్యాయులు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావం, ఈ సంస్థ నందు పొందే ప్రయోజనాలు తెలియపరుస్తూ బాల్య వివాహాలను అరికట్టాలని బాల్య వివాహాల నిరోధక చట్టం గూర్చి, లైంగిక వేధింపుల పోక్సోచట్టం2012, మోటార్ వాహనాల చట్టం, మానవ అక్రమ రవాణా చట్టం, మహిళలు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గాను పోష్ యాక్ట్ 2013, డ్రగ్స్, మత్తు పదార్థాలు, వీటన్నిటి పట్ల అవగాహన కల్గి సమాజంలో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే పాత్రలో ఉపాధ్యాయులు కీలకం అని తెలిపారు. మే 31 తేదీన పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ప్రతిజ్ఞను విధిగా పాటించడం, అదే విధంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కల్పిస్తున్న ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచిత న్యాయ సహాయం పొందాలని టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించాలని ఆమే కోరారు. ఈ కార్యక్రమం లో భాగంగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి.ఉత్తరయ్య, అసిస్టెంట్ శ్రీదేవి నిర్వాహకులు, ఉపాధ్యాయులు జి సుదర్శన్ రావు, పారా లీగల్ వాలంటరీ ప్రతాప్ రెడ్డి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మే 27 (సాక్ష్యం న్యూస్)** నారాయణపేట జిల్లా మద్దూరు మండలం భూభారతి పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మద్దూర్ తాసిల్దార్ కార్యాలయాని పర్యవేక్షించారు. భూభారతి ద్వారా వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులుకు ఆదేశించారు. దరఖాస్తులను పరిశీలించి సమస్యలను రైతులకు వివరించి రైతుల సమస్యలు తీర్చాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహేష్ గౌడ్, ఆర్డిఓ, ఆర్ఐలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రామాయంపేట మున్సిపాలిటీలో మున్సిపల్ అధికారులతో మెదక్ ఆర్డీవో రమాదేవి సమీక్ష



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 27 మే** మంగళవారం మెదక్, రామాయంపేట మున్సిపాలిటీలు ప్రగతి పదంలో నడిచే విధంగా మెదక్ ఆర్డిఓ, రమాదేవి ప్రత్యేక బాధ్యతలలో భాగంగా రామాయంపేట మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, చెత్త సేకరణ, సీజనల్ వ్యాధులు, ఫాగింగ్ సంబంధిత అంశాలపై సంబంధిత మున్సిపల్ సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ , మెదక్ రామాయంపేట మున్సిపాలిటీలు ప్రగతి పథంలో నడవాలనే ఉద్దేశంతో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని దానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలోయుద్ధ ప్రతిపాదికన చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చించామన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున శానిటేషన్ మరియు క్లోరినేషన్ పై , పారిశుధ్యం పై చర్యలు తీసుకుంటూ - సీజనల్ వ్యాధుల ప్రజలకు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సుదీర్ఘంగా వివరించడం జరిగిందన్నారు. నిరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్ వేయుట%శీ% మరియు ఫాగింగ్ చేయడం, తడి పొడి - చెత్త సేకరణ,నీరు నిలిచిన సామాను అనగా పాత టైర్లు కూలర్ పాత బూట్లు కుండలు తదితరుల వస్తువులలో నీరు నిల్వ ఉంటుంది కనుక వాటినితొలగించడం వంటివి చేయాలన్నారు, దోమల మందు పిచికారి బయోలార్వాను స్ప్రే చేయడం, మురికి కాలువలు వెంటనేచెత్తను తొలగించాలని. చెప్పారు. మీరు చేపట్టిన అన్ని అంశాలకు సంబంధించి ఒక రిజిస్టర్లు రోజు తేదీల వారిగా ఎక్కడ ఏం పని చేసినారు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ కమిషనర్ , దేవేందర్, తాసిల్దార్ రజని, సంబంధిత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

%శ27/05, 4:20 జూఎరి ఙూ=ూ: ఙఖ్వ: 27.05.2025 తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14 వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు %×=ఌజ% టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ %ఙూ+ూ% కిషోర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు. ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర - %ూజ్గదీ+44): %ఈ యాత్రలో (కాశీ)వారణాసి / అయోధ్య / నైమిశారణ్య / ప్రయాగరాజ్ / శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14 వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. . ఈ యాత్ర సికింద్రాబాద్ ,భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి ,విజయనగరం, పలాస,బరంపూర్, భువనేశ్వర్. మీదుగా. వెళ్తుంది. ప్యాకేజీ 2: (ఐదు జ్యోతిర్లింగ యాత్ర %- ాజ్గదీ+%43): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ %-% ఓంకారేశ్వర్) %-% త్రయంబకేశ్వర్ - భీమశంకర్ %-% ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముధ□డ్ మరియు పూర్ణ మీదుగా వెళ్తుంది. సౌకర్యాలు: రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030712, 9281495845, 9281030749,9281030750 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు www.irctc-tourism.com% వెబ్సైట్ ని సంప్రధించాలని తేలిపారు.



# ఐపీఎల్‌లోకి తిరిగి రానున్న సురేష్ రైనా?

టీమిండియా మాజీ బ్యాటర్ సురేష్ రైనా చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ముఖ్యమైన పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ ప్రారంభమైనప్పటి సురేష్ రైనా ఈ జట్టు తరపున ఆడాడు. ఇదిలా ఉండగా సురేష్ రైనా ఇప్పుడు రిటైర్ అయ్యాడు. కామెంట్రీ చేస్తూ బిజీగా ఉన్నాడు. ఆదివారం ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో తాను మళ్లీ ఐపీఎల్‌లోకి తిరిగి రావడం గురించి కీలక విషయం చెప్పాడు. అయితే ఈ విషయం తనకు తెలియదని చెన్నై కోచ్ అన్నారు.సీఎస్కేకు ఐపీఎల్-2025లో అంత గొప్పగా రాణించలేదు. ఈ జట్టు ఈ సీజన్‌లో కేవలం నాలుగు మ్యాచ్‌ల్లో మాత్రమే గెలిచి ప్లేఆఫ్‌కు చేరుకోలేకపోయింది. ఐపీఎల్ పాయింట్ల పట్టికలో చెన్నై చివరి స్థానంలో నిలవడం ఇదే తొలిసారి. ఇప్పుడు వచ్చే సీజన్‌లో విజయవంతమైన పునరాగమనం చేయాలని సీఎస్కే చూస్తోంది.చెన్నై, గుజరాత్ మ్యాచ్ సందర్భంగా సురేష్ రైనా వచ్చే సీజన్‌లో చెన్నైకి తిరిగి రావచ్చని సూచించాడు. రైనా వచ్చే సీజన్‌లో చెన్నై జట్టుకు బ్యాటింగ్ కోచ్ గా రానున్నట్లు పేర్కొన్నాడు. అయితే చెన్నై స్పిన్ బౌలింగ్ కోచ్ ఎస్.శ్రీరామ్‌ను దీని గురించి అడిగినప్పుడు.. తనకు దీని గురించి ఏమీ తెలియదని అన్నాడు. “నాకు తెలియదు. అతను అలా చెప్పి ఉంటే మనం అతడినే అడగాలి” అని గుజరాత్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీరామ్ అన్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా మాజీ లెజెండ్ మైక్ హస్సీ చెన్నై బ్యాటింగ్ కోచ్‌గా ఉన్నాడు. మైక్ హస్సీ కూడా చాలా కాలం చెన్నై జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఆటగాడిగా రిటైర్ అయిన తర్వాత కూడా మైక్ హస్సీ చెన్నైని వదిలి వెళ్లలేదు. బ్యాటింగ్ కోచ్‌గా తిరిగి వచ్చాడు. సురేష్ రైనా చెన్నైకి తిరిగి వస్తాడా లేదా అనేది వచ్చే సీజన్‌లోనే తెలుస్తుంది.అయితే వచ్చే సీజన్ వేలానికి ముందు చెన్నై చాలా మార్పులు చేయవచ్చు. ఈ సీజన్‌లో బాగా రాణించని, ఎటువంటి సామర్థ్యాన్ని చూపించని చాలా మంది ఆటగాళ్లను సీఎస్కే విడుదల చేయవచ్చు. అదే సమయంలో మెరుగైన భవిష్యత్తు కోసం ఆశలు పెట్టుకున్న కొంతమంది యువ ఆటగాళ్లను నిలుపుకునే ఛాన్స్ ఉంది. వీటిలో ఆయుష్ మాత్రే, ఉర్విల్ పటేల్, డెవాల్డ్ బ్రెవిస్ వంటి పేర్లు ఉంటాయి.



# సచిన్ రికార్డును బ్రేక్ చేసిన సూర్య

ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్య కుమార్ యాదవ్ తమ ఫ్రాంచైజీ తరపున ఒక అత్యద్భుత రికార్డును నమోదు చేశాడు. 18 ఏళ్ల లీగ్ చరిత్రలో ముంబై తరపున ఒక సీజన్ లో అత్యధిక పరుగులు సాధించిన ప్లేయర్ గా నిలిచాడు. దీంతో 15 ఏళ్ల కిందట మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ నెలకొల్పిన రికార్డును తను తిరగరాశాడు. 2010 సీజన్లో తను 5 ఫిఫ్టీలతో 618 పరుగులు సాధించాడు. గత 15 ఏళ్లుగా ఈ రికార్డును ఎవరూ బ్రేక్ చేయలేకపోయారు. కానీ ఈ సీజన్ లో అద్భుతమైన ఫామ్ లో ఉన్న సూర్య.. సునాయసంగా ఈ రికార్డును బద్దలు కొట్టాడు. సోమవారం పంజాబ్ కింగ్స్ తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్ లో అర్ధ సెంచరీ చేసిన సూర్య.. ఈ సీజన్ లో 14 మ్యాచ్ లు ఆడి 640 పరుగులు సాధించాడు. అతని స్ట్రైక్ రేట్ 168.54 కావడం విశేషం. అలాగే తన ఐపీఎల్ కెరీర్ లో ఇదే అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం. 2023లో ముంబై తరపున 605 పరుగులు సాధించి, సచిన్ రికార్డును త్రుటిలో కోల్పోయాడు. ముంబై ఇప్పటికే నాకౌట్ చేరడంతో సూర్య ముందట మరో రికార్డు ఊరిస్తూ ఉంది. ఐపీఎల్ చరిత్రలో 700 పరుగులు చేసిన మూడో భారత ప్లేయర్ గా నిలవాలని ఉవ్విళ్లూరుతున్నాడు. గతంలో విరాట్ కోహ్లీ రెండుసార్లు (2016, 2024), శుభమాన్ గిల్ (2022)లో మార్కును చేరుకున్నారు. ప్లే ఆఫ్ లో మరో 60 పరుగులు సాధిస్తే, ఈ మార్కును సూర్య చేరుకుంటాడు. ఇది జరగాలని ముంబై అభిమానులు కోరుకుంటున్నారు. ఇక గత సీజన్ లో అట్టడుగున నిలిచిన ముంబై.. ఈ సీజన్ లో అద్భుతంగా పుంజుకుని, ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్ లో సూర్య పొట్టి ఫార్మాట్ లో ప్రపంచ రికార్డును నమోదు చేశాడు. వరుసగా 14వ సారి 25o పరుగులు చేసి, టెంబా బవూమా నెలకొల్పిన రికార్డును బద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్ లో 57 పరుగుల ఇన్నింగ్స్ తో సూర్య కుమార్ యాదవ్ కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఆరంభంలో ఓపికగా ఆడిన సూర్య, తర్వాత సత్తా చాటి, అద్భుతమైన అర్ధ సెంచరీ సాధించాడు. ఈ క్రమంలో పొట్టి ఫార్మాట్లో ప్రపంచ రికార్డును బ్రేక్ చేశాడు. వరుసగా 14 సార్లు 25o స్కోర్లు చేసి పొట్టి ఫార్మాట్ లో తన వాడిని చూపించాడు. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 184 పరుగులు చేసింది. సూర్య టాప్ స్కోరర్ గా నిలిచాడు.

# టీమిండియా కెప్టెన్‌గా అయ్యరే సరైనోడు!

శ్రేయస్ అయ్యర్.. గత 6 ఐపీఎల్ సీజన్లలో నాలుగు సార్లు కెప్టెన్సీ చేస్తే అందులో మూడు సార్లు మూడు వేర్వేరు జట్లను టాప్-2లో నిలబెట్టాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మూడు జట్లను క్వాలిఫయర్-1కు చేర్చిన తొలి కెప్టెన్‌గా చరిత్రకెక్కాడు. పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తన టీమ్ మ్యాచ్ గెలవాలనే కోరిక కన్నా చరిత్ర సృష్టించాలనే బాధ్యత తీసుకున్నాడు. 11 ఏళ్లుగా ప్లే ఆఫ్స్ అంటే తెలియని పంజాబ్ కింగ్స్‌ను అగ్రస్థానంలో నిలబెట్టాడు. ఇది ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్).. ఇండియన్ ప్లేయర్లు షైన్ అయితేనే లీగ్‌లో అసలైన విజయం దక్కుతుందని అనుకున్నాడు. ప్రతీ జట్టులో ఒకరో ఇద్దరో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లు ఉంటారు. కానీ పంజాబ్



కింగ్స్.. ఆరుగురు అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లతో ఆడుతూ టాప్ పోజిషన్‌కు వచ్చింది. ఇంతమంది యంగ్‌స్టార్స్‌ను స్టార్స్‌గా మార్చిన శ్రేయస్ అయ్యర్, పంజాబ్ కింగ్స్ మేనేజ్‌మెంట్‌కు హ్యాట్సాఫ్. %జ%గతంలో రోహిత్ శర్మ ఐపీఎల్ సక్సెస్‌ను పరిగణలోకి తీసుకున్న బీసీసీఐ.. శ్రేయస్ అయ్యర్ విషయంలో ఎందుకు వివక్ష చూపుతుందని ప్రశ్నిస్తున్నారు. కెప్టెన్సీ దేవుడెరుగు.. సూపర్ ఫామ్‌లో ఉన్న శ్రేయస్ అయ్యర్‌కు భారత టెస్ట్ జట్టులో చోటు లేకపోవడం ఏంటో? తమకు అర్థం కావడం లేదని మండిపడుతున్నారు. శ్రేయస్ అయ్యర్ కంటే మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాళ్లు ఎవరని ప్రశ్నిస్తున్నారు. శ్రేయస్ అయ్యర్ గనుక పంజాబ్ కింగ్స్‌కు ఐపీఎల్ టైటిల్ అందిస్తే.. అతన్ని టీమిండియా తదుపరి కెప్టెన్ చేయాలనే డిమాండ్ మరింత గట్టిగా వినిపించనుంది.

# స్వైటెక్, కార్లోస్ అల్కరాస్ శుభారంభం

ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నీ 2025లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇగా స్వైటెక్, కార్లోస్ అల్కరాస్ శు



భారంభం చేశారు. వరుసగా నాలుగో టైటిల్‌పై కన్నేసిన స్వైటెక్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చింది. సోమవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో పోలెండ్ స్టార్ స్వైటెక్ 6-3, 6-3తో రెబెకా స్రాంకోవా(స్లొవేకియా)ను ఓడించింది.గంటా 24 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో స్వైటెక్.. 25 విన్నర్స్ కొట్టడంతో పాటు 17 అనవసర తప్పిదాలు చేసింది. ఒక ఏస్ మాత్రమే కొట్టిన స్వైటెక్‌కు ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురైంది.

రెండో సెట్‌లో ప్రత్యర్థి రెబెకా 3-1 ఆధిక్యంలోకి వెళ్ళింది. అయితే స్వైటెక్ వెంటనే పుంజుకొని వరుసగా 10 పాయింట్లు, ఆ తర్వాత ఐదు గేమ్‌లు గెలిచి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఫ్రెంచ్ ఓపెన్‌లో స్వైటెక్‌కు వరుసగా ఇది 22వ విజయం. తదుపరి రౌండ్ లో స్వైటెక్ 2021 యూఎస్ ఓపెన్ ఛాంపియన్ ఎమ్మా రాడుకానుతో తలపడుతుంది. ఇతర మహిళల సింగిల్స్ ఫలితాల్లో పౌలా బడోసా (స్పెయిన్) 6-7 (1/7), 6-1, 6-4 తేడాతో నవోమి ఒసాకా (జపాన్)ను ఓడించింది. ఎమ్మా రడుకాను (గ్రేట్ బ్రిటన్) 7-5, 4-6, 6-3 తేడాతో వాంగ్ జిన్యు (చైనా)పై, జెస్సికా బౌజాస్ మనీరో (స్పెయిన్) 6-0, 6-1 ఎమ్మా నావారో (అమెరికా)పై, బెర్నార్డా పెరా (అమెరికా) 6-4, 6-4 తేడాతో కరోలిన్ గార్సియాపై, కేటీ బౌల్టర్ (గ్రేట్ బ్రిటన్) 6-7 (4-7), 6-1, 6-1 తేడాతో కరోల్ మోనెట్ (ఫ్రాన్స్)పై విజయం సాధించారు. పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాస్ 6-3, 6-4, 6-2తో ఇటలీ ప్లేయర్ జెపెరిపై విజయం సాధించాడు. 1 గంట 56 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అల్కరాస్ పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. అల్కరాస్ ఈ మ్యాచ్ లో 31 విన్నర్స్, 3 ఏస్‌లు కొట్టి, 23 అనవసర లోపాలు మాత్రమే చేశాడు.

# రికీ పాంటింగ్ వల్లే ఈ విజయం

## పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్

పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ వల్లే తమ జట్టు క్వాలిఫయర్-1కు అర్హత సాధించిందని ఆ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. కెప్టెన్‌గా పాంటింగ్ తనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాడని, తెరవెనుక ఉండి తనను నడిపించాడని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ క్వాలిఫయర్-1కు అర్హత సాధించిన విషయం తెలిసిందే. సోమవారం జరిగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో పటిష్టమైన ముంబై ఇండియన్స్‌ను 7 వికెట్లతో చిత్తు చేసిన పంజాబ్ కింగ్స్.. పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. రికీ పాంటింగ్‌తో పాటు తమ ఆటగాళ్లపై ప్రశంసల జల్లు కురిపించాడు. ‘జట్టులోని ప్రతి ఒక్కరూ సరైన సమయంలో పుంజుకున్నారు. తొలి మ్యాచ్ నుంచే పరిస్థితులు ఎలా ఉన్నా గెలవాలనే కసితో ఆడాం. మేము కష్టాల్లో ఉన్నప్పుడు ఆటగాళ్లు ముందుకు వచ్చి బాధ్యత తీసుకున్నారు. సపోర్ట్ స్టాఫ్‌తో పాటు మేనేజ్‌మెంట్‌కు అభినందనలు. ఆటగాళ్లను రికీ పాంటింగ్ అద్భుతంగా చూసుకున్నాడు. ఆరంభంలోనే




విజయాలు దక్కడంతో ఆటగాళ్లపై నమ్మకం ఏర్పడింది. జట్టులోని ప్రతీ ఆటగాడితో మాట్లాడాను. కెప్టెన్‌గా ఆటగాళ్లతో మంచి సంబంధం ఉండాలి. డ్రెస్సింగ్ రూమ్‌లో మంచి వాతావరణం ఉంది. ఆరుగురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లతో మేం విజయాలు సాధించాం. ముఖ్యంగా ప్రియాన్ష్ ఆర్య అద్భుతమైన ఆరంభాలు అందించాడు.కుర్రాళ్లంతా ఫియర్‌లెస్‌గా ఉన్నారు. నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తారు. ఆ సన్నాహకాల ఫలితం ఇప్పుడు మైదానంలో కనబడుతోంది. ఇంగ్లిస్ మాత్రమే స్థిరమైన బ్యాటింగ్ పొజిషన్ లేదు. అతను కొత్త బంతిని ఆడటానికి ఇష్టపడుతాడు. అతను మరిన్ని కొత్త బాల్స్ ఆడాలని భావించే నా కంటే ముందు బ్యాటింగ్ పంపించాం. ఈ ప్రయోగం ఫలించింది. అతను విధ్వంసకరమైన ఆటగాడని, మంచి ఇంటెట్‌తో ఆడగలిగే బిగ్ మ్యాచ్ ప్లేయర్ అని మాకు తెలుసు. గత కొన్నేళ్లుగా రికీ పాంటింగ్‌తో నాకు స్నేహం ఉంది. అతను నాకు చాలా స్వేచ్ఛను ఇస్తాడు. బయటి నుంచి వ్యూహాలు అమలు చేయాలని నేను రికీకి చెబుతాను. అతను చెప్పిన చిట్కాలను మైదానంలో అమలు చేస్తాను.’అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 184 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 57) హాఫ్ సెంచరీతో రాణించాడు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, మార్కో జాన్సెన్, విజయ్‌కుమార్ వైశాఖ్ రెండేసి వికెట్లు తీయగా.. హర్‌ప్రీత్ బ్రార్ ఓ వికెట్ పడగొట్టాడు.

అనంతరం పంజాబ్ కింగ్స్ 18.3 ఓవర్లలో 3 వికెట్లకు 187 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. ప్రియాన్ష్ ఆర్య(35 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62), జోష్ ఇంగ్లిస్(42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 73) హాఫ్ సెంచరీలతో రాణించారు. మిచెల్ సాంట్నర్(2/41) రెండు వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా ఓ వికెట్ పడగొట్టాడు.



# శ్రేయస్ అయ్యర్ సరికొత్త చరిత్ర

ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అరుదైన ఆటగాడిగా నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలో మూడు జట్లను ప్లే ఆఫ్స్ క్వాలిఫయర్-1కు చేర్చిన ఏకైక కెప్టెన్‌గా అయ్యర్ రికార్డ్ క్రియేట్ చేశాడు. 5 సార్లు చాంపియన్స్ ముంబై ఇండియన్స్ పై సోమవారం రాత్రి జరిగిన కీలక మ్యాచ్ లో విజయంతో పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్ టాప్-2 పొజిషన్ ఫిక్స్ చేసుకుంది. దాంతో క్వాలిఫయర్-1కు శ్రేయస్ అయ్యర్ సేన అర్హత సాధించినట్లు అయింది. పంజాబ్ టీమ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సరికొత్త రికార్డు సృష్టించాడు. ఇదివరకే ఐపీఎల్ చరిత్రలో మూడు వేర్వేరు జట్లను ప్లేఆఫ్స్ చేర్చిన తొలి కెప్టెన్‌గా అయ్యర్ నిలిచాడు. తాజాగా ముంబైపై విజయంతో %ఖూ% చరిత్రలో 3 వేర్వేరు జట్లను క్వాలిఫయర్-1కు చేర్చిన ఏకైక కెప్టెన్ గా అయ్యర్ చరిత్ర లిఖించాడు. 2020లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును, 2024లో కేకేఆర్‌ను, ఐపీఎల్ 2025లో పంజాబ్ (%ాదీఖూ%) కెప్టెన్‌గా ఆ జట్లను ప్లే ఆఫ్స్ చేర్చడంతో పాటు క్వాలిఫయర్1కు అర్హత సాధించేలా చేసిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని పంజాబ్ కింగ్స్ జట్టు ఇదివరకే %ఖూ% 2025 ప్లేఆఫ్స్ చేరుకుంది. గత సంవత్సరం కోల్‌కతా నైట్ రైడర్స్ (%ఖఖ=%) ని చాంపియన్ గా నిలిపాడు అయ్యర్. అనూహ్యంగా ఆ జట్టు రిలీజ్ చేయ్యడంతో వేలంలో పంజాబ్ కింగ్స్ అతడ్ని తీసుకుంది. వారి నిర్ణయం సరైనదేనని అయ్యర్ ఇదివరకే నిరూపించాడు. పదేళ్ల తరువాత తొలిసారి పంజాబ్ జట్టును ప్లే ఆఫ్స్ చేర్చిన అయ్యర్.. 11 ఏళ్ల తరువాత తొలిసారి క్వాలిఫయర్ 1కు సైతం పంజాబ్ ను చేర్చాడు. దాంతో ఈసారి ఎలాగైన తమ తొలి టైటిల్ గెలవాలని పంజాబ్ భావిస్తోంది. జట్టు అత్యుత్తమ ప్రదర్శన, కెప్టెన్ అయ్యర్ నాయకత్వంపై పంజాబ్ కింగ్స్ యజమాని ప్రీతి జింటా చాలా సంతోషంగా ఉన్నారు. గతంలో మేం గెలిచే మ్యాచ్‌లను సైతం ఓడిపోయేవాళ్లం. ఇప్పుడు ఓడిపోతాం అనుకున్న మ్యాచ్‌లను సైతం నెగ్గుతున్నామని చెప్పారంటే పరిస్థితి ఎలా మారిందో అర్థం చేసుకోవచ్చు. జైపూర్ వేదికగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. సూర్య కుమార్ యాదవ్ మరో హాఫ్ సెంచరీ (39 బంతుల్లో 57 పరుగులు, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, మార్కో యన్సెన్, విజయ్ కుమార్ వైశాఖ్ కు 2 వికెట్లు చొప్పున తీశారు. అనంతరం ఛేజింగ్ లో పంజాబ్ అద్భుత ప్రదర్శన చసింది.



# ఐపీఎల్ ఫైనల్‌కు భారత త్రివిధ దళాలు

ఐపీఎల్ ముగింపు దశకు చేరుకుంది. జూన్ 3న అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ ఫైనల్‌ను కాస్త ప్రత్యేకంగా మార్చేందుకు బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ‘ఆపరేషన్ సిందూర్’ను విజయవంతం చేసిన భారత సాయుధ దళాలను ఫైనల్ మ్యాచ్‌కు ఆహ్వానించింది. ఈ సందర్భంగా వారిని సత్కరించాలని బోర్డు నిర్ణయించింది. ఈ విషయాన్ని మంగళవారం బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు.‘ఆపరేషన్ సిందూర్‌ను మన సాయుధ దళాలు విజయవంతం చేశాయి. ఆ సమయంలో భారత సాయుధ దళాలు ప్రదర్శించిన శౌర్య, పరాక్రమాలు అద్భుతం. దేశ రక్షణ కోసం వారి నిస్వార్థ సేవ దేశానికే స్ఫూర్తిదాయకం. అందుకే ఐపీఎల్ క్లోజింగ్ సెలబ్రేషన్స్ మన సాయుధ దళాలకు గౌరవార్థం అంకితం ఇవ్వాలని నిర్ణయించాం. ఈ కార్యక్రమానికి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠి, మిలిటరీ టాప్ ర్యాంక్ అధికారులు, పలువురు జవాన్లను ముగింపు వేడుకకు ఆహ్వానించాం. క్రికెట్ అంటే చాలా మందికి ఇష్టం. కానీ, దేశ సార్వభౌమత్వం, సమగ్రత, భద్రత కంటే ఏదీ ఎక్కువ కాదు’ అని సైకియా వెల్లడించారు. ఫైనల్ వేదిక అహ్మదాబాద్ స్టేడియంలో జరగనున్న ముగింపు వేడుకల్లో ప్రముఖ గాయకుల ప్రదర్శనలతో పాటు మిలిటరీ బ్యాండ్స్‌తో పరేడ్ కూడా ఉండే అవకాశం ఉండనున్నట్లు తెలుస్తోంది. ఆర్మీతోపాటు క్రికెట్ మాజీలు, బీసీసీఐ ప్రముఖులు కూడా ఈ ఫైనల్‌కు హాజరు అయ్యే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో భద్రత కూడా మరింత పటిష్ఠంగా ఉండనుంది.కాగా, ఇవాళ్టితో లీగ్ మ్యాచ్‌లు పూర్తి కానున్నాయి. ఇక మే 29న క్వాలిఫయర్ 1, మే 30న ఎలిమినేటర్, జూన్ 01న క్వాలిఫయర్ 2, జూన్ 03న ఫైనల్ జరగనున్నాయి. పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ ప్లేఆఫ్స్‌లో ఆడనున్నాయి.

# భైరవం'లాంటి మాస్ కమర్షియల్ సినిమా నేను ఇప్పటివరకూ చేయలేదు

## ఇది యూనివర్సల్ సబ్జెక్ట్. ఖచ్చితంగా ఆడియన్స్ కి న్యూ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది: హీరో నారా రోహిత్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం టీజర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్ కు అద్భుత స్పందనతో, పాజిటివ్ బజ్ తో ముందుకు దూసుకెళ్తుంది. విజయ్ కనక మేడల దర్శకత్వంలో, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతీలాల్ గడా సమర్పిస్తున్నారు. ఈ సినిమా మే 30న సమ్మర్ సీజన్‌లో బిగ్గెస్ట్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో హీరో నారా రోహిత్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ కథ మీ వద్దకు ఎలా వచ్చింది ?**

-నిర్మాత బెల్లంకొండ సురేష్ గారు ఈ కథ గురించి ఫోన్ చేసి చెప్పారు. ఆయన జడ్జిమెంట్ మీద నాకు నమ్మకం ఉంది. శశి కుమార్ క్యారెక్టర్ గురించి చెప్పారు. నేను సినిమా చూశాను. చాలా నచ్చింది. ఇది యూనివర్సల్ సబ్జెక్ట్. తమిళ్లో దీన్ని ఒక రస్టిక్ విలేజ్ డ్రామా లా చేశారు. దిన్ని తెలుగు నేటివిటీకి తగ్గట్టు చేంజెస్ చేయడం జరిగింది. గరుడన్ చూసిన తర్వాత కూడా ఈ సినిమా చూస్తే ఒక ఒరిజినల్ ఫిల్మ్ చూసిన ఫీలింగ్ కలుగుతుంది.

**మీ ముగ్గురు ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ చూస్తుంటే చాలా అద్భుతంగా కుదిరినట్టుగా అనిపిస్తుంది. దీనికోసం ఏదైనా హోంవర్క్ చేశారా ?**

-మాకు ఎప్పటినుంచో పరిచయం ఉంది. పర్సనల్ గా కూడా మేము చాలా క్లోజ్. మా మధ్య చాలా కంఫర్ట్ ఉంటుంది. డైరెక్టర్ విజయ్ కి చాలా క్లారిటీ ఉంది. ఏ క్యారెక్టర్ నుంచి ఎలాంటి పర్ఫార్మన్స్ కావాలో తనకి తెలుసు. మాకు కూడా చాలా ఫ్రీడమ్ ఇచ్చాడు. ఇందులో ప్రతి పాత్రకి ఇంపార్టెన్స్



ఉంటుంది. ప్రతి క్యారెక్టర్ కి ఎమోషనల్ డెప్త్ ఉంటుంది.

**ఇకపై మీ నుంచి బ్యాక్ టు బ్యాక్ సినిమాలు రాబోతున్నాయా?**

-చిన్న బ్రేక్ తీసుకోవాలనుకు న్నాను. అది కాస్త పెద్ద బ్రేక్ అయింది.(నవ్వుతూ) ఇకపై రెగ్యులర్ గా సినిమాలు వస్తాయి. సుందరకాండ ఆల్మోస్ట్ పూర్తయింది. జూలైలో రిలీజ్ ఉండొచ్చు. నెక్స్ట్ ఫిల్మ్ ఆగస్టులో స్టార్ట్ చేయబోతు న్నాను.

**మనోజ్, సాయి శ్రీనివాస్ తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

-మనోజ్ నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. ఈ సినిమాతో చాలా పర్సనల్ బాండ్ వచ్చింది. సాయి నాకు 2010 నుంచి తెలుసు. తను డాన్స్ ప్రాక్టీస్ చేస్తుండేవాడు. అప్పటినుంచి తను పరిచయం. నిజానికి సురేష్ గారితో ఒక సినిమా చేయాలి.కానీ అది కుదరలేదు. ఈ సినిమాతో మేమంతా మరింత దగ్గరయ్యాం.

**జయసుధ గారి క్యారెక్టర్ గురించి ?**

-ఇందులో జయసుధ గారు బామ్మ క్యారెక్టర్ చేశారు. జయసుధగారు లెజెండరీ. సార్ వచ్చారు తర్వాత వారితో వర్క్ చేయడం ఆనందాన్ని ఇచ్చింది.

**ఈ సినిమా మీకు ఎలాంటి ఎక్స్పీరియన్స్ ఇచ్చింది ?**

-నేను యాక్షన్ సినిమాలు చేశాను కానీ ఇంత కమర్షియల్ మాస్ ఫిలిం నేనెప్పుడూ చేయలేదు. ఇది నాకు ఒక కొత్త ఎక్స్పీరియన్స్. ఆడియన్స్ రెస్పాన్స్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను.

-ఈ సినిమాలో చాలా యాక్షన్ సీక్వెన్స్ ఉన్నాయి. యాక్షన్ సీక్వెన్స్ లు ఈ సినిమాకి మేజర్ హైలైట్. చాలా రోజుల తర్వాత ఇంత హెవీ యాక్షన్ చేయడం చాలా ఎంజాయ్ చేశాను. మేము ముగ్గురు కలిసి చేసిన ఇంటర్వెల్ సీక్వెన్స్ చాలా అద్భుతంగా వచ్చింది. ఆడియన్స్ కి చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఉంటుంది .

**తెలుగు కోసం ఎలాంటి మార్పులు చేశారు?**

-స్టోరీ లైన్ అదే ఉంటుంది. అయితే తెలుగులోకి వచ్చేసరికి ప్రతి సీన్ ని రీరైట్ చేసాం. మన నేటివిటీ తగ్గట్టు సినిమా ఉంటుంది. సినిమా మీరు చూస్తున్నప్పుడు ఒరిజినల్ కంటే మంచి ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.

**హీరోయిన్స్ క్యారెక్టర్స్ ఎలా ఉంటాయి?**

-ఈ సినిమాలో ప్రతి క్యారెక్టర్ కి ఇంపార్టెన్స్ ఉంటుంది. ఇంపార్టెన్స్ లేని క్యారెక్టర్ ఉండదు. ఒరిజినల్ గా ఇది వెట్రిమారన్ గారి కథ. ప్రతి పాత్రకి కథలో చాలా కీలక పాత్ర ఉంటుంది.

**శ్రీ చరణ్ మ్యూజిక్ గురించి?**

-శ్రీ చరణ్ బ్యాక్గ్రౌండ్ స్కోరు బాగా చేస్తాడనే పేరు ఉంది. ఈ సినిమాతో మంచి పాటలు కూడా ఇస్తాడని ప్రూవ్ చేసుకున్నాడు. ఈ సినిమాలో బ్యాగ్రౌండ్ స్కోరు మెయిన్ హైలెట్ గా ఉంటుంది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో తన సినిమాని ఎలివేట్ చేశాడు

**నిర్మాత రాధా మోహన్ గారి గురించి ?**

-రాధా మోహన్ గారి లాంటి నిర్మాతలు ఇండస్ట్రీకి చాలా ఇంపార్టెంట్. ముగ్గురు హీరోలతో ఒక సినిమా చేయడం అంత ఈజీ కాదు. ఎక్కడ రాజీ పడకుండా సినిమా తీశారు. ఆయనకి ఈ సినిమాతో పెద్ద సక్సెస్ రావాలని భారీగా డబ్బులు రావాలని కోరుకుంటున్నాను.

**డైరెక్టర్ విజయ్ గురించి?**

-విజయ్ చాలా క్లియర్ విజన్ తో ఉంటాడు. తనకి ఏం కావాలో ఫుల్ క్లారిటీ ఉంటుంది. అలాగే ఒక సీన్ తీస్తున్నప్పుడే ఎడిటింగ్ పాటర్న్ తన మైండ్లో ఉంటుంది. ఈ సినిమా తను చాలా పెద్ద కమర్షియల్ డైరెక్టర్ అని ప్రూవ్ చేసుకునేలా ఉంటుంది.

**మీరు నిర్మాతగా ఇంకా ఎక్కువ సినిమాలు చేసే అవకాశం ఉందా?**

-మా కజిన్స్ తో కలిసి సుందరకాండ చేస్తున్నాను. మంచి కథలు వస్తే తప్పకుండా సినిమాలు నిర్మిస్తాను.

**అప్పట్లో ఒకడుండేవాడు సినిమాకి సీక్వెల్ చేసే ఆలోచన ఉందా?**

-ఆ ఆలోచన ఉండేది దాని మీద వర్క్ కూడా జరిగింది కానీ అది మెటీరియలైజ్ అవ్వలేదు. భవిష్యత్తులో అది అవుతుందేమో చూడాలి.

**మీకు ఇష్టమైన జానర్?**

-నాకు హారర్ తప్ప అన్ని సినిమాలు ఇష్టం. డబ్బులు ఇచ్చి భయపడడం ఎందుకని.(నవ్వుతూ)

**మీ కెరీర్లో మీకు ఇష్టమైన సినిమాలు?**

-సోలో, రౌడీ ఫెలో, బాణం, జోఅచ్చుతానంద, అప్పట్లో ఒకడుండేవాడు.

**భైరవం చూశారా?**

-ఆడియన్స్ తో కలిసి చూడాలని మే 30 కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నాను.

# రాజేంద్ర ప్రసాద్, అర్చన, ఇళయరాజా, తోట తరణి వంటి హేమాహేమీలు కథ నచ్చే 'షష్టిపూర్తి' సినిమాకి పని చేశారు - హీరో, నిర్మాత రూపేశ్

ప్రస్తుతం ఉన్న తరుణంలో ఓ ఫ్యామిలీ ఎమోషన్స్, కుటుంబ కథా చిత్రాలు, విలువలను చాటి చెప్పే కథల్ని నిర్మించడం అంటే మామూలు విషయం కాదు. అలాంటి ఓ సందేశాత్మక చిత్రంగా 'షష్టిపూర్తి' సినిమాను రూపేశ్ నిర్మించారు. నిర్మాతగానే కాకుండా హీరోగానూ నటించారు. డా. రాజేంద్ర ప్రసాద్, నటి అర్చన, ఆకాంక్ష సింగ్ ప్రధాన పాత్రల్లో ఈ చిత్రాన్ని పవన్ ప్రభ తెరకెక్కించారు. మా ఆయి (MAA AAIE) ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రం మే 30న విడుదల కాబోతోంది. ఈ క్రమంలో హీరో, నిర్మాత రూపేశ్ మంగళవారం (మే 27) నాడు మీడియాతో ముచ్చటిస్తూ సినిమా గురించి ఎన్నో విషయాల్ని పంచుకున్నారు. ఆయన చెప్పిన విశేషాలివే..

★ 'షష్టిపూర్తి' కథ నాకు చాలా నచ్చింది. ప్రస్తుతం ఇలాంటి కథలే రావడం లేదు. హింసతో కూడిన చిత్రాలే వస్తున్నాయి. ఇలాంటి విలువలతో స్క్రిప్ట్ నా వద్దకు రావడంతో ఎంతో ఆనందించాను. ఇందులో అన్ని రకాల అంశాలుంటాయి. ఈ చిత్రాన్ని నిర్మించడం ఆనందంగానే ఉన్నా.. నటించడాన్ని ఎక్కువగా ఎంజాయ్ చేశాను.

★ 'షష్టిపూర్తి' పూర్తిగా కల్పిత చిత్రమే. కానీ ఇందులోని పాత్రల్ని చూస్తే ఆడియెన్స్ మాత్రం తమని తాము చూసుకున్నట్టుగా కనెక్ట్ అవుతారు. ప్రస్తుతం అసలు స్వచ్ఛమైన ప్రేమను కూడా చూపించడం లేదు. ఇందులో కుటుంబ అంశాలతో పాటుగా అన్ని రకాల ఎమోషన్స్‌ను చూపించాం.



★ 'షష్టిపూర్తి' కథను రాజేంద్ర ప్రసాద్ గారి కోసమే పవన్ ప్రభ రాసుకున్నారు. ఆయన కొడుకుగా నటించే వారిది కొత్త మొహం అయితే ఎలాంటి అంచనాలు లేకుండా సినిమాను చూస్తారు. అందుకే కొత్త ఫేస్ కోసం దర్శకుడు చూశారు. చివరకు నేను ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చాను.

★ ఇళయరాజా గారి మ్యూజిక్‌తో సినిమా స్థాయి పెరిగింది. ఆయన మాకు ఎంతో సహకరించారు. ప్రతీ పాటకు ఎన్నో ఆప్షన్స్ ఇచ్చారు. బయట ప్రచారం జరిగినట్టుగా అక్కడ ఏమీ జరగలేదు. కీరవాణి గారు అడిగిన వెంటనే పాటను రాసి ఇచ్చారు. చైతన్య ప్రసాద్ గారి వల్లే ఇదంతా సాధ్యమైంది. ఇందులోని పాటలు, ఆర్ఆర్ ఆడియెన్స్‌ను కదిలిస్తాయి.

★ 'షష్టిపూర్తి' కథ విన్న తరువాత ఇలాంటి పెద్ద టీం ఉండాల్సిందే అని ఫిక్స్ అయ్యాను. అందుకే పెద్ద పెద్ద టెక్నీషియన్ల కోసం ట్రై చేశాం. బడ్జెట్ అనుకున్న దాని కంటే ఎక్కువే అయింది. అయితే ఆ ఖర్చు పెట్టింది అంతా కూడా తెరపై కనిపిస్తుంది. అయితే ఎవ్వరూ కూడా ఇంత ఇవ్వాలని డిమాండ్ చేయలేదు.

★ 'షష్టిపూర్తి' కోసం చాలా వర్క్ షాప్స్ చేశాం. నాకు అయితే ఎమోషనల్ సీన్స్ చేయడం సులభం అనిపిస్తుంది. అది నా ఓవర్ కాన్ఫిడెన్స్ కాదు.

★ 'షష్టిపూర్తి' కథ వినే పెద్ద టెక్నీషియన్స్ ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చారు. కథలో బలం ఉందనే ఇళయరాజా గారు, తోట తరణి గారు ఒప్పుకున్నారు. దానికి తగ్గట్టే మంచి అవుట్ పుట్ వచ్చింది. నేను ముందుగా ఈ ప్రాజెక్ట్‌లోకి నిర్మాతగా ఎంట్రీ ఇచ్చాను. మా ఆయి ప్రొడక్షన్స్ అంటే.. మా అమ్మ ప్రొడక్షన్ అని అర్థం. అమ్మ జ్ఞాపకార్థంగానే అలా పెట్టుకున్నాను. అవుట్ పుట్ పట్ల చాలా సంతోషంగా ఉన్నాను.

★ రాజేంద్ర ప్రసాద్ గారైనా, అర్చన గారైనా, ఇళయరాజా గారైనా సరే ఏదైనా ఒక పని చేస్తే వంద శాతం ఫోకస్డ్‌గా ఉంటారు. అందుకే వాళ్లు ఆ స్థాయికి వెళ్లారు. ఏ పని చేసినా వంద శాతం ఫోకస్డ్‌గా చేయాలని వాళ్లని చూసి నేర్చుకున్నాను.

★ 'షష్టిపూర్తి' చిత్రంలో అందమైన ప్రేమ కథ కూడా ఉంటుంది. ఈ మధ్య కాలంలో అలాంటి ఓ సింపుల్, సెన్సిబుల్ లవ్ స్టోరీ రాలేదు. ఆకాంక్ష చక్కగా నటించారు. ఆమెతో కలిసి నటించడం ఆనందంగా ఉంది.
కమర్షియల్ కోసం ఎలాంటి అనవసరపు అంశాల్ని జోడించలేదు. కథకు తగ్గట్టుగా ఇళయరాజా గారు అద్భుతమైన సంగీతం, పాటలు అందించారు. యువన్ శంకర్ రాజా గారు పాడిన ఎరోటిక్ సాంగ్ అందరినీ ఆకట్టుకుంటుంది.

★ నాన్ థియేట్రికల్ ద్వారా మంచి బిజినెస్ జరిగింది. ఇక రెండు తెలుగు రాష్ట్రాల్లో మా చిత్రాన్ని భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నాం. ఇక్కడి స్పందనను చూసి ఓవర్సీస్‌లో కాస్త ఆలస్యంగా రిలీజ్ చేయాలని అనుకుంటున్నాం. మౌత్ టాక్‌తోనే ఈ మూవీ ముందుకు వెళ్లాలని నేను కోరుకుంటున్నాను.


# జాకీ చాన్ - అజయ్ దేవగణ్ మాస్ కలయిక! బాలీవుడ్‌లో కలిసి పనిచేస్తారా?

ప్రపంచవ్యాప్తంగా అభిమానులను ఉన్న 'కరాటే కిడ్' ఫ్రాంచైజ్ మరోసారి తెరపైకి రాబోతోంది. మే 30న విడుదలకానున్న 'కరాటే కిడ్: లెజెండ్స్' చిత్రం కోసం లెజెండరీ యాక్షన్ హీరో జాకీ చాన్ మరోసారి మిస్టర్ హాన్గా మళ్లీ కనిపించబోతున్నారు. ఆయన శిక్షణలో ఈసారి హీరోగా కనిపించేది బెన్ వాంగ్

ఈ సినిమాకు హిందీ డబ్ ఓ విశేషం. అజయ్ దేవగణ్ తన గొంతు ఇస్తుండగా, అతని కుమారుడు యుగ్ దేవగణ్ ఈ ప్రాజెక్ట్ ద్వారా తన వాయిస్ ఓవర్ డెబ్యూ చేస్తున్నాడు. ఒకే సినిమాలో తండ్రి–కొడుకు కలిసి పని చేయడం ఇదే తొలిసారి!

తాజాగా విడుదలకు ముందు జాకీ చాన్, బెన్ వాంగ్తో కలిసి అజయ్–యుగ్ మాట్లాడారు.

అజయ్ మాట్లాడుతూ , తన తండ్రి వీరు దేవగణ్ గురించీ, తనకు మిస్టర్ మియాగీలా



ప్రేరణ ఇచ్చిన గురువు అని గుర్తు చేసుకున్నారు. "ఆయన కోరికే నన్ను నటుడిని చేసింది," అన్నారు. దానికి జాకీ స్పందిస్తూ, "నాకు ఒక్క మిస్టర్ మియాగీ కాదు, ఎందరో గురువులున్నారు. అందరికీ నేన్ ఈ రోజు కృతజ్ఞుడిని," అన్నారు. యుగ్ తన తండ్రిని జీవితంలో లైట్‌గా అభివర్ణించాడు – "అయన లేనిదే నేన్ ఏమీ కాదు" అని తెలిపాడు.

యాక్షన్ ఎలాగా మారింది? అనే ప్రశ్నకు అజయ్ చెబుతూ – "మునుపటిలా కేబుల్స్ లేకుండా, గ్రాఫిక్స్ లేకుండా చేసే రోజుల్లో పని చాలా కష్టంగా ఉండేది. ఇప్పుడు టెక్నాలజీ వలన తేలికైంది. కానీ హార్డ్ వర్క్‌కి మాత్రం ఎప్పుడూ ప్రత్యామ్నాయం లేదు," అని స్పష్టంగా చెప్పారు.

జాకీ చాన్ మాత్రం ఇండియాలో కంగ్ ఫూ యోగా షూటింగ్, బాలీవుడ్ స్టైల్ డ్యాన్స్ గురించిన మధుర జ్ఞాపకాల్ని గుర్తు చేసుకున్నారు. "బాలీవుడ్ డ్యాన్స్ చూసినప్పుడల్లా ఆశ్చర్యపోతా. అంతటి టైమింగ్, గ్రేస్, రిథమ్ ఉంటాయ్. ఒకసారి మాత్రం నేను ఫుల్ డ్యాన్స్ సీక్వెన్స్ చేయాలి అనిపించింది," అని నవ్వుతూ చెప్పారు. యాక్షన్ – డ్యాన్స్ రెండూ ఒకే కిందికి వస్తాయన్నారు జాకీ: "ఇవి రెండూ రిథమ్, ఫ్లో, ఎక్స్ప్రెషనతో సాగుతాయి. అందుకే నేను డ్యాన్స్‌ని యాక్షన్‌గా చూస్తా."బాలీవుడ్ – జాకీ చాన్ కలయిక? ఈ చర్చలో ఒక ఆసక్తికర సిగ్నల్ కూడా వెలువడింది – జాకీ చాన్ ఒక బాలీవుడ్ మూవీకి పూర్తిస్థాయి పాత్ర చేయాలన్న సంకల్పాన్ని పంచుకున్నారు. బాలీవుడ్ అభిమానులకి ఇది పెద్ద గుడ్‌న్యూసే!

కరాటే కిడ్: లెజెండ్స్లో యాక్షన్, ఎమోషన్, ఫ్యామిలీ విలువలు అన్నీ ఉండబోతున్నాయి. దానికి తోడు జాకీ చాన్ – అజయ్ దేవగణ్ కలయిక... మరి ఇంకేం కావాలి? మే 30న థియేటర్లలో కలుద్దాం!

# డ్రామా, డిస్ఫంక్షన్, డ్యామేజ్ – రానా నాయుడు ప్రపంచంలో తన రాకతో అల్లకల్లోలాన్ని రేపిన సునీల్ గ్రోవర్

ఒకే వేదికపై బలవంతుడైన రానా నాయుడు, భయంకరమైన జిత్తులమారిలాఆలోచనలు చేసే సునీల్ గ్రోవర్ తలపడుతుంటే... అసలు సిసలైన దుమ్ము దులిపే దృశ్యం మన ముందు ప్రత్యక్షమవుతుంది. దీన్ని ఆవిష్కరిస్తూ ఓ వీడియోను ఎవరి ఊహకు అందని విధంగా నెట్‌ఫ్లిక్స్ సిద్ధం చేసి విడుదల చేసింది. ఈ వీడియోలో రానా దగ్గుబాటి, సునీల్ గ్రోవర్ ఇద్దరూ కనిపించారు.సీరియస్‌గా, కఠినంగా కనిపించే రానా నాయుడు ప్రపంచంలోకి తనదైన మార్క్ ఉన్మాదంతో ఉన్న సునీల్ ప్రవేశించాడు. ఇతను ఎప్పుడూ నిశ్శబ్దాన్ని కోరుకునే వ్యక్తి కాదు. దీంతో పరిస్థితి అంతా గందరగోళంగా మారిపోయింది. నిజానికి ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనటానికి సిద్ధంగా లేదు.


సునీల్ గ్రోవర్ మాడుతూ, "రానా దగ్గుబాటి మరియు నేను ఒకే ఫ్రేమ్‌లో? నేను కూడా ఊహించలేదు. 'రానా నాయుడు' అనేది పవర్ మూవ్స్, ఫ్యామిలీ డ్రామా, యాక్షన్‌లతో నిండిన తీవ్రమైన, గట్టి ప్రపంచం. అలాంటి లోకంలో నేను నా స్టైల్ అల్లకల్లోలంతో ప్రవేశించాను. నెట్‌ఫ్లిక్స్ ఈ ఐడియా చెప్పగానే, ఇది ఖచ్చితంగా మైండ్‌బ్లోయింగ్ అనిపించింది. మేము షూట్ చేసినది వైల్డ్, అన్‌ప్రెడిక్టబుల్, అంతెక్కువ ఫన్‌తో కూడినది. అది రెండు వేర్వేరు లోకాలు ఒకదానితో ఒకటి ఢీకొన్నట్లు అనిపించింది – కానీ ఏదో ఒక విధంగా అది 'క్లిక్' అయిపోయింది. 'రానా నాయుడు' సీజన్ 2 డ్రామా తీసుకొస్తుంది... అంతేకాదు కొంచెం మాయహెమ్ కూడా."

సునీల్ గ్రోవర్ మాట్లాడుతూ "నేను, రానా దగ్గుబాటి ఒకే ఫ్రేమ్? దీన్ని నేను అస్సలు ఊహించలేదు. 'రానా నాయుడు' పవర్‌ఫుల్ మలుపులు, ఫ్యామిలీ డ్రామా, యాక్షన్‌తో కూడిన తీవ్రమైన, కఠినమైన ప్రపంచం. అలాంటి లోకంలోకి నా ఎంట్రీ అనేది నా స్టైల్లోనే ఉంటుంది. నెట్ ఫ్లిక్స్ ఈ ఐడియా గురించి నాకు చెప్పగానే నాకు అద్భుతంగా అనిపించింది. వైల్డ్, ఎవరూ ఊహించని, ఫన్ కలగలిపిన కథాంశంతో తెరకెక్కించాం. రెండు వేర్వేరు లోకాలు ఢీ కొన్నట్లుగా నాకు అనిపించింది. రానా నాయుడు సీజన్2 కల్లోలంతో కూడా డ్రామాను మీ ముందుకు తీసుకు వస్తుంది. ఇందులో నేను చేసింది అతిథి పాత్ర కాదు. సాధారణంగా మీరు చూసే కలయికలా మాత్రం ఇది కనిపించదు. మిమ్మల్ని నవ్విస్తూనే అసలేం జరుగుతుందనే ఆసక్తిని కలిగిస్తూ మరింతగా చూడాలనిపించేలా ఉండే సందర్భం'' అన్నారు.

రానా దగ్గుబాటి మాట్లాడుతూ ''సునీల్ గ్రోవర్ కనిపించగానే మీరు ఊహించలేని పరిస్థితులను చూస్తామనే భావమనైతే కలుగుతుంది. రానా నాయుడులా చక్కటి యాక్షన్ సన్నివేశాల్లో నటిస్తాను. పంచ్‌లనే కాదు పంచ్ లైన్‌లను కూడా తప్పించుకుంటాను. ఇలాంటి ఓ వైల్డ్ ఎక్‌పీరియెన్స్‌ను మీకు అందించటానికి నెట్ ఫ్లిక్స్ సిద్ధమైంది. మీరు ఊహించని కల్లోలాన్ని చూడబోతున్నారనైతే నేను కచ్చితంగా చెప్పగలను. మేం సహనటులం కాకపోయినా కొన్ని నిమిషాల పాటు వింతగా ఉండే మా ప్రపంచాలు ఢీ కొంటాయి. అది చూడటానికి హాస్యంతో నిండి ఉంటుంది కూడా. కచ్చితంగా రానా నాయుడు సీజన్2 అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తుంది'' అన్నారు. కరణ్ అన్షుమన్ సృష్టించిన రానా నాయుడు సీజన్2ను లోకో మోటివ్ బ్యానర్‌పై సుందర్ అరోన్ నిర్మించారు. ముగ్గురు డైరెక్టర్ల త్రయం – కారణ్ అషుమన్, సుపర్ణ్ ఎస్. వర్మ, అభయ్ చోప్రా దీన్ని తెరెక్కికెక్కించారు. వెంకటేష్ దగ్గుబాటితో రానా దగ్గుబాటి మళ్లీ రంగప్రవేశం చేశారు. అర్జున్ రాంపాల్, సురవీన్ చావ్లా, కృతి ఖర్బందా, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, మరియు డినో మోరియా తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. చూస్తుంటే డ్రామా, డిస్ఫంక్షన్, డ్యామేజ్ ఈ సీజన్‌లో మరింత ఎక్కువగా కనిపించనున్నాయి.

★ జూన్13 నుంచి రానా నాయుడు సీజన్2ని నెట్ ఫ్లిక్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి





# కమల్ హాసన్, శింబు, మణిరత్నం 'థగ్ లైఫ్' నుంచి 'ఓ మార' సాంగ్ రిలీజ్

యూనివర్సల్ హీరో కమల్ హాసన్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'థగ్ లైఫ్' ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన లభిస్తుండగా, మొదటి రెండు పాటలు మ్యూజిక్ చార్ట్‌లలో అగ్రస్థానంలో ఉన్నాయి. ఈరోజు, మేకర్స్ థర్డ్ సింగిల్ 'ఓ మార' లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. ఎఆర్ రెహమాన్ కంపోజిషన్ మర్చిపోలేని రైడ్‌ను అందిస్తుంది. ట్యూన్ బీట్ ఆడియన్స్ ని కట్టిపడేస్తుంది. సినిమాలో గ్యాంగ్‌స్టర్‌గా శింబు బోల్డ్ క్యారెక్టర్ ని ప్రజెంట్ చేస్తోంది.ఆదిత్య ఆర్కే సాంగ్ ని పాడిన విధానం అదిరిపోయింది, రాకేందు మౌళి రాప్ సాంగ్ నెక్స్ట్ లెవల్ కి వెళ్ళింది. అనంత శ్రీరామ్ థగ్ లైఫ్ ప్రపంచం లాగానే ట్రెండీ, ఇంపాక్ట్ ఫుల్ లిరిక్స్ అందించారు. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జెయింట్ మూవీస్ నిర్మించిన థగ్ లైఫ్ జూన్ 5న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రం శ్రేష్ట్ మూవీస్ ఎన్ సుధాకర్ రెడ్డి ద్వారా తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్ గా విడుదల కానుంది.

# పకడ్బందీగా సినిమా హాళ్ల నిర్వహణ

### సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్‌కు పవన్ సూచన

రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని... ఆ దిశగా సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు..సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు, ఈ క్రమంలో తమ శాఖ ద్వారా చేపట్టిన చర్యలను, తాజా పరిణామాలను ఉప ముఖ్యమంత్రికి రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. ఈ సందర్భంగా తెలుగు చిత్ర రంగంలో సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు వెలువడటానికి గల నేపథ్యం, ఆ నలుగురు ప్రమేయం, తమకు సంబంధం లేదని ఇద్దరు నిర్మాతలు ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లాలోనే తొలుత బంద్ ప్రకటన వెలువడటం... తదితర అంశాలు చర్చకు వచ్చాయి. బంద్ అంశంపై చేపట్టిన విచారణ పురోగతిని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వివరించారు. బంద్ ప్రకటన వెనక జనసేన నాయకుడు ఉన్నారని ఒక నిర్మాత మీడియా ముందు ప్రకటించిన విషయంపైనా చర్చించారు. ఈ ప్రకటన వెనక ఒక సినీ నిర్మాత, సినిమా హాళ్లు కలిగిన ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉన్నాయని సినిమా వర్గాలు చెబుతున్న క్రమంలో ఈ కోణంలో కూడా విచారణ చేయించాలని పవన్ కళ్యాణ్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. సినిమా రంగంలో అవాంఛనీయమైన పరిస్థితులకు కారణమైన బంద్ అనే ప్రకటన వెనుక గల కారణాలు తెలుసుకోవాలన్నారు. ఇందుకు కారకుల్లో జనసేన తరఫువాళ్ళు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దన్నారు. నిర్మాతలను కావచ్చు, నట–లను కావచ్చు, దర్శకులను కావచ్చు... బెదిరింపు ధోరణిలో దారికి తెచ్చుకొని వ్యాపారాలు సాగించాలనుకొనే అనారోగ్యకర వాతావరణానికి తావు ఇవ్వకుండా సినిమా వ్యాపారం సాగించే ప్రోత్సాహకర పరిస్థితులను ప్రభుత్వం తీసుకువస్తుందని అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756